
యొక్క ఆలోచనా సరళి మీద దాని ప్రభావం పడుతుంది అని ఒక అనాలసిస్ యిచ్చాడు. ఒక డేటా ఇచ్చాడు. అంటే ది సన్ నాట్ ఓన్లీ ఇన్‌ఫ్లుయన్సెస్ ది ఫిజికల్ ప్లేన్. దట్ ఇన్‌ఫ్లుయన్సెస్ ది మెంటల్ ప్లేన్ ఆల్సో. మానసికమైన ఆలోచనలను కూడా ఇన్‌ఫ్లుయన్స్ చేస్తుంది.

## గాయత్రీ మంత్రం ఫలించటానికి నియమాలు

గాయత్రి మంత్రంలో మనం ఏం చెప్తున్నాం, తత్సవితుర్వరేణ్యం, ఆ శ్రేష్టమైన అనే పదము శ్రేష్టమైన ఆలోచనలకే చెప్తాం మనం. లెట్ థింక్ గ్రేట్, లెటజ్ థింక్ నోబుల్. వివేకానంద గురించి చెప్తు, వివేకానంద అప్పటికి వివేకానంద అవలేదు. ఇండియా మొత్తము మీద తిరుగుతున్నాడు. ఎన్ని సంవత్సరాలు తిరిగినా ఎవరూ పట్టించుకోలేదు. రాజస్తాన్ వెళ్ళాడు. రాజస్తాన్‌లో నీళ్ళు అవి చాలా తక్కువగా ఉంటాయి కనుక ఒక నూతి దగ్గర ఒక కూలీవాడు ఎవడో రొట్టె తీసుకుని తినబోతూ ఉంటే అతని దగ్గర కూర్చున్నాడు. కూలీవాడు ఏం చేస్తున్నాడు రొట్టెను ఇలా గాలిలో అటూ, ఇటూ త్రిప్పుతున్నాడు. ఆ తరువాత తింటునాట్ట. వివేకానంద కాసేపు చూసాడు. చూసింతరువాత ఏంటయ్యా ఇలా అంటున్నావు అన్నాట్ట. ఏం లేదు ఉప్పుందని అనుకుని తింటున్నాను అన్నాట్ట. అనుకోవటానికి ఉప్పుందని ఎందుకు అనుకోవాలి, అనుకునేదేదో శ్రేష్టంగా అనుకో, పంచ భక్ష్యపరమాన్నాలు అనుకొని తినొచ్చుగదా అంటారు వివేకానంద. తత్సవితుర్వరేణ్యం శ్రేష్టమైనటువంటి ఆలోచనలు, భర్గో దేవస్య ధీమహి అజ్ఞానాన్ని పోగొట్టేటటువంటి దివ్యమైన తేజస్సును నేను ధారణ చేస్తున్నాను ధియో యోనః ప్రచోదయాత్ అది మా బుద్ధులను సన్మార్గం వైపు ప్రేరేపిస్తోంది. ఈ మూడు లక్షణాలు మనలో డెవలప్ అయితే గాయత్రి మంత్రం రిజల్ట్ ఇస్తోంది అని చెప్పుకోవచ్చు. అవి ఏమిటీ? శ్రేష్టమైనటువంటి ఆలోచనలు. ఆలోచించే విధానంలో శ్రేష్టతరం ఉండాలి అని. ఎందుకు ఆలోచించే విధానంలో శ్రేష్ఠతరం ఉండాలి, ఎలా ఉండాలి? ఉండకపోతే ఏవిధమైనటువంటి పరిస్థితులు ఏర్పడతాయి అనే దానికి మన పురాణాల్లో రకరకాల కథలు చెప్తారు. అందులో ఇద్దరు స్నేహితుల కథ మీ అందరికీ బాగా తెలిసుంటుంది. టూకీగా చెప్తాను నేను. ఇద్దరు స్నేహితులు తపస్సు చేసుకోవడానికి వెళతారు. విష్ణుమూర్తి ప్రత్యక్షం అవుతాడు. ఒకడికి ముందు ప్రత్యక్షమవుతాడు. ...ఋగుతాడు, నా స్నేహితుడికి మీరు ఏమి ఇస్తారో దానికి రెట్టింపు నాకు ...టాడు. వాడి స్నేహితుడు దగ్గరకు వెళ్ళి, జాగ్రత్త నీవు ఏమి అడిగినా ...ు వాడికి ఇవ్వాల్సి వస్తుంది అంటాడు. రెండవవాడు చాలా సీరియస్‌గా





స్వర్ణయుగావతరణకి సమర్పణా పుష్పం - I

# సూర్యకిరణ విజ్ఞానాన్ని అందించే గాయత్రీ మంత్రము

(గాయత్రీవిద్య)

డా॥ **M.** శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

SSS-H
Phone: 2...474

స్మర్తుగామి పబ్లికేషన్స్
దేవమాత గౌతమి ట్రస్ట్
భీమవరం

ప్రచురణ :
స్వర్ణగామి పబ్లికేషన్స్
దేవమాత గౌతమి ట్రస్ట్
భీమవరం

ప్రతులకు :
పి. సీతారాముడు,
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్
డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్
నటరాజ్ థియేటర్ వద్ద
భీమవరం - 534 202
ఫోన్ నెం. 24660

వెల : రూ.16-00

కవరు పేజీ ముద్రణ :
భావన ఆఫ్‌సెట్ ప్రింటర్స్
విజయవాడ - 520 010

ముద్రణ :
కంఠీరవ ఆఫ్‌సెట్ ప్రింటర్స్
భీమవరం. ఫోన్ : 34093

# తొలిమాట

పరిజనులకు నమస్కారములు,

మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు 1995 డిశంబరు ఆఖరువారంలో హైదరాబాదులోను మరియు 1996 మార్చి నెలలో ఏలూరులో జరిగిన పిండాండ-బ్రహ్మాండ సమన్వయ విశిష్ట సాధనాశిబిరములో గాయత్రీ మంత్రము విశిష్టతపై యిచ్చిన ఉపన్యాసాలను స్వర్ణయుగము పత్రిక ద్వారా ఒక ప్రత్యేక పుస్తకంగా మీకు అందిస్తున్నాము.

ఈనాడు గాయత్రీ మంత్రాన్ని ఇంటింటికి వ్యాపింప చేయటానికి అనేక మంది మహాత్ములు, సంస్థలు చాలా విశేషమైన కృషి చేస్తున్నాయి. గాయత్రీ మంత్రానికి సంబంధించిన సాహిత్యము కూడ ఈనాడు అందరికి అందుబాటులో ఉండటమే కాకుండా అనేక మంది జిజ్ఞాసపరులు గాయత్రీ మంత్రం వైపు ఉత్సుకత కనపరుస్తున్నారు.

ఈ పుస్తకంలో మాష్టారు గాయత్రీ మంత్రంపై యిచ్చిన వైజ్ఞానిక విశ్లేషణలు మనకందరకు సూర్యకిరణ విజ్ఞానాన్ని అర్థము చేసుకునేందుకు తగిన కృషి చేయటానికి ప్రేరణ కలిగిస్తుందని భావిస్తున్నాము.

జై మహాకాల్ - జైజై మహాకాల్

విషయ సూచిక :


1. ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని అందించే గురువులు - గురుతత్వము ..... 1
2. గురుచేతనత్వాన్ని అందించే గాయత్రీ మంత్రము ....., 9
3. సృష్టియొక్క రహస్యాన్ని దర్శనం చేయించే గాయత్రీ మంత్రము ..... 13
4. గాయత్రీమంత్ర ప్రయోజనాలు - నిరూపణలు ..... 17
5. నేటి సామాజిక సమస్యలకు గాయత్రీ మంత్రము అందించే నివారణోపాయాలు ..... 38
6. అనుబంధము ..... 70



## కృతజ్ఞతలు

ఈ పుస్తకాన్ని అనుకున్న టైమ్‌కి యివ్వలేకపోయినప్పటికి, ఇప్పటికైనా అందించటానికి సహాయపడిన కుమారి యు.వి. రమణకుమారిగారికి, శ్రీకృష్ణ శ్యామ కమలనయన అనుగ్రహపీఠము (నంబూరు) పరిజనులకు మరియు స్వర్ణయుగము పిలుపునందుకుని తక్షణమే స్పందించిన యుగసైనికులకు కృతజ్ఞతలు.






# అధ్యాత్మిక విజ్ఞానాన్ని అందించే గురువులు- గురుతత్వము

(7-3-97 న ఏలూరులో జరిగిన పిండాండ - బ్రహ్మాండ సమన్వయ విశిష్ట సాధనా శిబిరంలో ఇచ్చిన ఉపన్యాసము)

## సృష్టి యొక్క అంతిమ లక్ష్యాన్ని ఎప్పుడో తెలుసుకొన్న భారతీయ ఋషి సాంప్రదాయము

సృష్టి యొక్క రహస్యాలను పరిశోధిస్తున్న నేటి వైజ్ఞానికులు తెలుసుకోలేనటువంటి ది అల్టిమేట్ గోల్ మన భారతీయ ఋషి సాంప్రదాయం ఎప్పుడో తెలుసుకొంది. మీరు చేస్తున్నటువంటి సాధనలు అవీ కూడ ఆ డైరెక్షన్ వైపే మిమ్మల్ని తీసుకు వెళ్ళడానికి చేస్తున్నటువంటి ప్రయత్నం.

## గురువులందరు చెప్పే ఆధ్యాత్మిక విజ్ఞానము ఒక్కటే

శరీరాలన్ని యే జాతిలో, యే మతంలో, యే ఊరిలో పుట్టినా ఒకేలాగా ఉన్నట్టు ఈ ఆధ్యాత్మిక విజ్ఞానము ఒక్కటే. ఎంత మంది గురువుల ద్వారా అది అందివ్వబడ్డా ఆ అందివ్వ బడినటువంటి సత్యములో తేడా లేదు/తేడా ఉంది అంటే అది సత్యము కానే కాదు. ఇది మనం చాలా స్పష్టం చేసుకోవాలి మన మనస్సుల్లో. షిరిడి సాయిబాబా చెప్పినా, రామకృష్ణ పరమహంస చెప్పినా, జీసెస్ క్రైస్ట్ చెప్పినా లేకపోతే మహమ్మద్ చెప్పినా, లాహిరీ మహాశయ చెప్పినా, సి.వి.వి. చెప్పినా బ్లావెట్స్కీ చెప్పినా సత్యం ఒక్కటే అవుతుంది. అది మారదు. భాష మారవచ్చు. కాని ఆ భాష ద్వారా మీకు అందివ్వ బడుతున్నటువంటి సత్యము ఒక్కటే. మనకు ఆరోగ్యాన్ని ఇచ్చేటటువంటి సత్యము తెలుసుకొన్నటువంటి వ్యక్తులను డాక్టర్లు అని పిలుస్తాం మనం. మన ఇల్లు ఎలా నిర్మించుకోవాలో చెప్పేటటువంటి వ్యక్తులను ఇంజనీర్స్ అంటాము. మన ఆర్థిక సమస్యలనుగాని, ఆర్థిక వ్యవస్థనుగాని మనము ఎలాగ తెలుసుకోవచ్చో. ఎలా చేసుకోవచ్చో చెప్పేవాళ్ళని ఎకానమిస్ట్స్ అంటాము. చాణుక్యుని టైమ్‌లో కావచ్చు ఇంకా అంతకంటే ప్రాచీన కాలంలో కావచ్చు , ఈ కాలంలో కావచ్చు, రేపు రాబోయే కాలంలో కావచ్చు. ఈ పేర్లు మారవు. అర్థశాస్త్రం గురించి చెప్పేవాళ్ళు చెప్పేది ఆ విషయమే. ఇంజనీరింగ్ గురించి చెప్పే ఇంజనీర్స్,

ఆ విషయాన్నే చెప్తారు మీకు. అలాగే భారతదేశంలో మాత్రమే ఆధ్యాత్మికతను అందజేసేటటువంటి విజ్ఞానాన్ని అందజేసాం. మిగతా దేశాల్లోకూడ ఆధ్యాత్మికత ఉంది, కాదనను. కాని దాన్ని ఒక క్రమమయిన పద్ధతిలో అందజేసేటటువంటి సైన్స్ అండ్ టెక్నాలజీ భారతదేశంలో మాత్రమే ఉంది. ఆ సైన్స్ అండ్ టెక్నాలజీ తెలిసినటువటి ప్రతి వ్యక్తి గురువే. ఇంజనీరింగ్ తెలిసినటువంటి ప్రతి వ్యక్తి ఎలాగయితే ఇంజనీరో, ఈ శరీరానికి, మనస్సుకు ఆరోగ్యాన్ని ఇవ్వగలిగే ప్రతి వ్యక్తి ఎలాగయితే డాక్టరో, అలాగే ఈ రహస్యాన్ని, యే రహస్యాన్ని? అధ్యాత్మిక రహస్యాన్ని మీకు అందజేయగలిగే ప్రతీ వ్యక్తీ గురువే. అంచేత ప్రతి గురువు దేని గురించే చెబుతాడు అంటే ఈ ఆధ్యాత్మిక రహస్యాన్ని గురించే చెబుతాడు. లేక పోతే అతనికి గురువు అన్న పదం ఇవ్వం మనం. అది గుర్తుంచుకోండి. అంచేత గురువులు,గురువు అనే పదాన్ని మనం ఉచ్చారణ చేసినా శరీరాలు వేరువేరు అయినా, భాషా సాంప్రదాయాలు వేరు వేరు అయినా వాళ్ళు అందజేసేటటువంటి విజ్ఞానము ఒక్కటే.

## యంత్ర సహాయం లేకుండా మానవ శరీరం ద్వారానే సృష్టి రహస్యాలను తెలుసుకోవచ్చు

ఆ గురువు అందజేసే విజ్ఞానము ఏమిటి? పిండాండ, బ్రహ్మాండ సమన్వయము. మన శరీరంలోనే, ఈ భౌతిక శరీరంలోనే సంపూర్ణ బ్రహ్మాండము నిక్షిప్తమై ఉంది కనకనే ఈ శరీరాన్ని ప్రయోగశాలగా ఉపయోగించుకొని బ్రహ్మాండములో ఉన్నటువంటి ప్రతి రహస్యాన్ని మీరు తెలుసుకో గలుగుతారు. అదే వాళ్ళు చెప్పేది. ప్రకృతిలో ఉన్నటువంటి రహస్యము తెలుసుకోవడానికి ఈనాడు భౌతిక శాస్త్రజ్ఞులు కనిపెట్టిన యంత్రాలు అవసరము లేదు. మన శరీరం ద్వారానే దేన్నైయినా తెలుసుకోవచ్చు మనం. శరీరం ద్వారా ఎలా తెలుసుకోగలం?

## సర్వజ్ఞత్వం, సర్వవ్యాపకత్వం, సర్వసమర్థత కలిగిన వ్యక్తే గురువు

ఏ విషయాన్ని అయినా.సరే తెలుకోగలగడం అంటే సర్వజ్ఞత్వం. అంతే కాదు ఎక్కడ ఉన్న దాని గురించి అయినా తెలుసుకోవచ్చు మీరు, సర్వవ్యాపకత్వం. అదే కాకుండా ఎక్కడ యే పదార్థము, యే విషయము ఎలా ఉన్నదో దాన్ని మనకిష్టమొచ్చిన రీతిలో మలచుకోవచ్చు మనం, సర్వసమర్థత. సర్వజ్ఞత్వం, సర్వవ్యాపకత్వం, సర్వసమర్థత. ఈ మూడు గుణాలు ఎక్కడ అయితే ఉంటాయో ఎవరిలో అయితే ఉంటాయో, ఆ వ్యకినే మనం గురువు అని పిలుస్తాం. ఒక వ్యక్తిలో ఈ మూడు



లక్షణాలు కలసి ఉండాలి. నిర్మాణ శాస్త్రం తెలుసున్న వాళ్ళని ఇంజనీర్స్ అని ఎలా పిలుస్తామో, ఆరోగ్య శాస్త్రం గురించి తెలుసున్నవాళ్ళని డాక్టరని ఎలా పిలుస్తామో, సర్వజ్ఞత్వం, ప్రపంచంలో యే మూల యే విషయమున్నా కూడా దాని గురించి పూర్తి అవగాహన. భూత, భవిష్యత్, వర్తమాన కాలాల్లో జరిగేటటువంటి విషయాల్ని పూర్తిగా తెలుసుకోగలిగేటటువంటి వ్యక్తులే గురువులు. కేవలం సర్వజ్ఞత్వం ఉన్న వాళ్ళే కాదు, సర్వ వ్యాపకత్వం కూడా ఉన్న వాళ్ళు. ఎక్కడ ఏ వస్తువు ఉన్నదో కాకుండా ఏళ్ళు కూడా అన్ని చోట్లా ఒకేసారి ఉండగలిగేటటువంటి స్థాయికి వెళ్ళేటటువంటి వ్యక్తులే గురువులు. అంతేకాదు. అవసరమొస్తే, ఆ పదాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అవసరమొస్తేనే, మీకు నచ్చలేదు గనక నేను నా ఇష్టం వచ్చినట్టు సృష్టిని మార్చేస్తాను అంటే కుదరదు. నేను ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాను గనక ఎన్ని హత్యలు చేసినా పర్వాలేదు. ఎంత మంది హంతకులకయిన పార్డన్ ఇవ్వచ్చు అని చెప్పి ఈ రోజు నుండి మీరు ఎన్ని హత్యలయినా చేయండి పర్వాలేదు, నేను ప్రెసిడెంట్‌గా ఉన్నాను గనక అంతా మాఫ్ అంటే కుదరదు కదా! అలాగే సర్వసమర్థత వచ్చేసింద గనక మీరు సృష్టియొక్క నియమాలు మార్చరు. సృష్టియొక్క నియమాలను మార్చడానికే మీకు సర్వసమర్థత కావాలి అంటే ఏ గురువు మీకు ఇవ్వడు. అది గుర్తుంచుకోండి మళ్ళీ. కాని అవసరము అయితే అండర్ వెరీ స్పెషల్ సర్కంస్టెన్సెస్ మార్చ గలరు వాళ్ళు. దాన్ని సర్వసమర్థత అంటాం. ఈ మూడింటికి సింబాలిక్‌గా మూడు పదాలు వాడుతూ ఉంటాం. సర్వజ్ఞత్వానికి బ్రహ్మ అని, సర్వవ్యాపకత్వానికి విష్ణువు అని, సర్వసమర్థతకి ఈశ్వరుడు, శివుడు అని. ఈ మూడు లక్షణాలు కలిసినటువంటి వ్యక్తే గురువు. కనక మనం ప్రతీ రోజు చేసేటటువంటి గురు ప్రార్థన భావనతో చేసుకోండి. గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః గురు స్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవేనమః అది అలాంటి సర్వజ్ఞత్వము ఉన్నటువంటి గురువు. సర్వవ్యాపకత్వము ఉన్నటువంటి గురువు. సర్వసమర్థత ఉన్నటువంటి గురువు.

## మనస్సు యొక్క బ్రాహ్మీ, వైష్ణవీ, శాంభవీ శక్తులు

ఈ మూడు లక్షణాలు మన మనస్సుల్లో కూడా ఉంటాయి. ఈ బిజినెస్ చేస్తే బాగుంటుందా. ఈ పుస్తకం చదువుతే బాగుంటుందా, ఇది చేస్తే బావుంటుందా, అది చేస్తే బావుంటుందా అనేటటువంటి ఆలోచనలు మన మనస్సులో వస్తూ ఉంటాయి.అది మన మనస్సు యొక్క బ్రాహ్మీశక్తి, సృజనాత్మకమయిన శక్తి. మన మనస్సులో ఏదయినా ఒక వస్తువు ఉంటే దాన్ని ఎలాగు రక్షించు కోవాలి దాన్ని,

ఎలాగు ప్రొది చేసుకోవాలి దాన్ని. ఎలా ఆర్గనైజ్ చెయ్యాలి అనేటటువంటి ఆలోచనలు వస్తూ ఉంటాయి. అది మన మనస్సు యొక్క వైష్ణవీశక్తి, విష్ణువు. అలాగే మన మనస్సులో మనకి అవసరము లేని మనకు ఇష్టంలేని వస్తువు నుంచి కాని పదార్థం నుంచి కాని మనం ఎలాగు దూరం అవ్వవచ్చు వాటిని ఎలాగు మనం నాశనం చేయవచ్చు అనేటటువంటి ఆలోచనలు కూడా వస్తూ ఉంటాయి. అది శాంభవీ శక్తి. మన మనస్సుల్లో కూడా బ్రహ్మ , విష్ణు, మహేశ్వరులు ఉన్నారు. ఈ మూడు కాకుండా ఈ మూడింటిని ఇంకో భాషలో కూడా మనం చెబుతూ ఉంటాం. సృష్టి - బ్రహ్మ, స్థితి - విష్ణువు, లయ - శివుడు. మన మనస్సు యొక్క మూడు స్థితులు. మీ ఆలోచన ఈ మూడింటిలో ఏదో ఒకటిగా వస్తూ ఉంటుంది. ఎప్పుడు ఏ ఆలోచన వచ్చినా అది ఏదో ఒక క్రొత్త విషయాన్ని ఎలాగు చేసుకోవాలి అని గాని, ఉన్న విషయాన్ని ఎలాగు దెవలప్ చేసుకోవాలి అని కాని, లేక పోతే మనకు అవసరము లేని విషయాన్ని ఎలాగు తప్పించుకోవాలి అనే ఆలోచన. ఈ మూడు రకాల ఆలోచనలు వస్తే బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్థితులు అంటాం. లేకపోతే సృష్టి, స్థితి, లయస్థితులు అంటాం.

## సాక్షిగా ఉన్న మనస్సు యొక్క మౌనస్థితిలో గురుచేతనత్వ అవతరణ

ఈ మూడు రకాల ఆలోచనలు చూస్తూ ఉన్నటువంటి స్థితి తురీయస్థితి. ఆ స్థితిలో ఉండటమే మౌనం. అంచేత మీరు మౌనంగా ఉండగలిగితే, మీ ఆలోచనలను మీరు కేవలము సాక్షిగా చూడగలిగితే ఏమౌతారు మీరు, బ్రహ్మ విష్ణు, మహేశ్వర స్థితిని దాటి, ఆ తురీయ, ఆ పరబ్రహ్మ స్థితికి వెళ్ళగలుగుతారు.

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుః సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురువేనమః

అదే పదంలో మౌనం ఎలా పాటించాలో చెప్పబడి ఉన్నది. ఆ మౌనంలోనే ఆ గురువు కనిపిస్తాడు. ఎటువంటి గురువు అతను, గురువు ఎప్పుడూ మౌనంగానే ఉంటాడు. వృద్ధా శిష్యాః గురువు యువకుడు.

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః నిరంతరము ఏ స్థితిలో ఉంటాడు, అతని ఆలోచనలు సృష్టించబడవు. అతనిలో ఆలోచనలు ప్రొది చేయబడవు. అతనిలోని ఆలోచనలు లయము కావు. ఈ ఆలోచన వద్దు అనడు. ఈ ఆలోచన బాగుంది, ఈ ఆలోచన కాసేపు ఆలోచిద్దాము అనడు. క్రొత్త క్రొత్త ఆలోచనలు ఏమైనా ఆలోచిద్దాము అని కూడా అనుకోడు. ఆ సాధనే చెయ్యమంటున్నాను మిమ్మల్ని మౌనంగా ఉండి. సో సింపుల్. ఆ గ్రేట్ స్థితికి



వెళ్ళటానికి మీరేమి కష్టపడక్కర్లేదు. ఆలోచనలు చూస్తూ ఉండండి అంతే. చూస్తు ఉంటారు. అది బ్రహ్మకు సంబంధించిన ఆలోచన కావచ్చు.విష్ణువుకు సంబంధించినటువంటి ఆలోచన కావచ్చు. శివుడుకు సంబంధించిన ఆలోచనలు కావచ్చు. అంటే ఆ పదాలు మీకు అర్థం కావడానికి త్రిప్పి త్రిప్పి చెప్తున్నాను. బ్రహ్మ అంటే సృష్టి.సర్వజ్ఞత్వము. గురువులో అది సర్వజ్ఞత్వంగా ఉంటుంది. మనలో ఒక క్రొత్త ఆలోచన. గురువులో సర్వ వ్యాపకంగా ఉంటుంది ఆ ఆలోచన. మనలో మనకు ఉన్నటువంటి వస్తువు ఎలాగు రక్షించుకోవాలి అనే ఆలోచన ఉంటుంది. వైష్ణవీ శక్తి. విష్ణువు యొక్క శక్తి. గురువులో సర్వసమర్థతగా ఎలాంటి పరిస్థితులనైనా అనుకూలంగా మార్చగలిగేటటువంటి శక్తిగా ఉన్నటువంటి శివుడి యొక్క శక్తి, మనలో శాంభవి శక్తి. మనకి నచ్చని పరిస్థితి నుంచి మనము ఎలాగ పారిపోగలము. ఏ ఫేస్ చేస్తే మనము ఎలాగ తప్పించుకోగలము అని ఉంటుంది. పిండాండ, బ్రహ్మాండ సమన్వయము. అంచేత ఈ సాధన చేయండి. గురుర్బ్రహ్మ, గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అంటే ఏ సాధన చేయాలో అర్థమయింది కదా! మనలో ఉత్పత్తి అయ్యేటటువంటి సృష్టికి సంబంధించినటువంటి ఆలోచనలకు ద్రష్టగా ఉండండి. మనలో ఉత్పన్నమయ్యేటటువంటి పోషణకు సంబంధించినటువంటి ఆలోచనలకు ద్రష్టగా ఉండండి. మనలో ఈ ఆలోచన బాగోలేదు, ఈ ఆలోచనను పీకి పారేద్దాం అనే ఆలోచన కూడా ద్రష్టగా ఉండండి. అప్పుడు మీరేమౌతారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్థితులను అధిగమించి ఆ క్షణంలో తురీయ స్థితిలో ఉంటారు. దాన్ని కంటిన్యూ చేసుకోండి.

## నిరంతర మౌన స్థితిలో అందరి జీవితాలలోను మిరకిల్స్ జరుగుతాయి

తురీయ స్థితిని కంటిన్యూ చేయడంవల్ల గురువులయొక్క జీవితంలో యే మిరకిల్స్ చెప్పబడి ఉన్నాయో అవి అన్నీ ఈ క్షణంనుంచే మీ జీవితంలో రావడం మొదలు పెడతాయి. అనారోగ్యంగా ఉంటే, అనారోగ్యం పోతుంది. గ్యారంటీగా పోతుంది. మీరు ఆ స్థితికి వేళ్తే గ్యారంటీ అది, వెళ్ళాలి కదా ఆ స్థితికి. ఆ స్థితికి వెళ్ళటానికి మీరు ప్రయత్నమేమి చేయక్కర్లే. అదీ తమాషా! మీకు చేయటం అయితే అలవాటు ఉందికాని, చూడ్డం అలవాటు అవలేదు మీకు. ఏం చేయమంటారు అయితే? ఏం చేయద్దు చూస్తూ ఉండండి అంతే. అదీ మీరు చెయ్యాల్సింది. మౌనం అని నేను నిరంతరం చెప్తున్నది అంతే. మీరు అనవసరం అనుకుంటున్నది పోవాలి. ఈ మూడు జరుగుతాయి. ఏ స్థితిలో ఉంటే తురీయ

స్థితిలో ఉంటే. అంత సింపుల్ ఆధ్యాత్మికత. దాన్ని మనం గందరగోళం చేసుకున్నాం. అంచేత అంతేనా అని సింప్లిసిటీని చూసి మోసపోకండి. చేస్తే తెలుస్తుంది అది అంత సింపుల్ కాదని, వీణ వాయిస్తున్న వాడు కాని, ఫ్లూట్ వాయిస్తున్నవాడుకాని చేసేదేముంది. వేళ్ళని తిప్పుతూ ఉంటాడు అంతే కదా! మీరు తిప్పి చూడండి ఏమవుతుందో అది. ఆ ప్రయత్నం చేయండి ఇక్కడ.

## ఒక స్థాయికి ఎదగడానికి ఆ స్థాయికి చేరుకున్న వ్యక్తి అనుగ్రహం అవసరం

ఆ ప్రయత్నం చేయటానికి మానవ ప్రయత్నం ఒక్కటే సరిపోదు. ఒకస్థాయికి మనం ఎదగాలి అంటే ఆ స్థాయికి చేరుకున్న వ్యక్తి యొక్క అనుగ్రహం మనకు కావాలి. మనంతట మనం ఓ నిర్మాణం చేసుకోవచ్చు. కాని ఇంజనీరింగ్ చదివినటువంటి వ్యక్తి సలహా మనకు లభిస్తే బాగుంటుంది. అలాగే మనంతట మనం రకరకాల ఆకుల్ని నమిలి ఏ ఆకు ఏ రోగానికి పనిజేస్తుందో తెలుసుకోవచ్చు. కష్టమేం కాదది. కొన్ని జన్మలు పడుతుంది. అదే అది తెలుసున్నటువంటి వ్యక్తుల్ని డైరెక్టుగా వెళ్ళి అడిగితే ఈ ఆకు దీనికి వేసుకో అని చెప్పేస్తాడు. అలాగే ఆ సృష్టి, స్థితి, లయాతీతమైనటువంటి పరబ్రహ్మ స్థితిని, గురుత్వ స్థితిని, అందరి గురువులు ఉండేటటువంటి ఆ తురీయస్థితిని, సమాధిస్థితిని చేరుకోవాలి అంటే ఆ స్థితికి వెళ్ళినటువంటి వ్యక్తి యొక్క సహకారం మనకు కావాలి. కాని సర్వజ్ఞుడు అయినటువంటివాడు, సర్వవ్యాపి అయినటువంటివాడు, సర్వసమర్థుడు అయినటువంటివాడు మనకు ఎందుకు సాయం చేయాలి. మనం వాడికి ఏ సాయం చేయగలం? మీరేమి ఇవ్వలేరు వాడికి. అంచేత మీరు అతన్ని ఫోర్స్ చేయలేరు. ఇది ఇయ్యి అని అతన్ని ఫోర్స్ చేయలేరు. ఏంటి చేయగలరు, అతని అనుగ్రహాన్ని మాత్రమే అర్థించగలరు మీరు.

## సర్వవ్యాపి అయిన గురువుని ఎక్కడని వెతుకుతారు

మరి ఒకానొకప్పుడయితే భారతదేశంలో ఆ స్థాయి వ్యక్తులు, ఋషులు అనబడేటటువంటి వ్యక్తులు ఆ తురీయస్థాయి వ్యక్తులు ప్రతిచోట మనకు లభించేవారు. మరి వీళ్ళు ఎక్కడ లభిస్తారు?. అసలు ఆ ప్రశ్న వేశారు అంటేనే ఇంత సేపు నేను వదిన ఘోష మీకు అర్థం కాలేదు అని అర్థం. గురువు ఎక్కడ లభిస్తాడు? ఎక్కడికి వెళ్ళాలి మీరు? పుట్టపర్తికా ?షిర్డీకా? దక్షిణేశ్వర్‌కా? సర్వవ్యాపి అయిన గురువుకోసం మీరు ఎక్కడకని వెళ్తారు. ఎక్కడికీ వెళ్ళక్కర్లా. సర్వవ్యాపి కనక అతను మీలోనూ ఉన్నాడు. అప్పుడే సర్వవ్యాపి అవుతాడు ఆయన. మరి



ఇంతమంది గురువుల పేర్లు మనం చెప్పుకుంటున్నాం కదా. మరి ఏ గురువుని పట్టుకోవాలి మీరు. సర్వవ్యాపి అయినటువంటి ఆ గురుత్వము ఒక్కటే ఉంటుంది. రెండు వేరువేరు శరీరాలలో ఆ గురుత్వము ఉంది అంటే అర్థం ఏమిటి? సర్వవ్యాపి వాడు ఆ శరీరంలో చేతన్యమూల వాడు. మన శరీరాలలో ఉన్నటువంటి గురుతత్వము గురువుల శరీరాలలో ఉండదా? అంచేత గురువుల మధ్య ఈ కంపేరిజన్స్. ఈ గురువు గొప్పవాడా. ఆ గురువు గొప్పవాడా అనేది మీకనవసరం. ఏ గురువు గొప్పవాడుకాదు. ఏ గురువు చిన్నవాడుకాదు. ఎమ్మెస్సీ చదివినటువంటి వ్యక్తి ఇంటర్మీడియట్‌కి చెప్తాడు. బియస్సీ కి చెప్తాడు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్స్‌కి చెప్తాడు. రీసెర్చ్‌ని గైడ్ చేస్తాడు. కాని వాడి విద్యార్హత ఎమ్మెస్సీయే. ఇంటర్మీడియట్ వాళ్ళకి చెప్తూ ఉన్నందువల్ల తన జ్ఞానాన్ని కొంచెం సంకుచితం చేసుకుంటాడు. మొత్తం ఎప్పిచెప్పడు. ఇంకా తక్కువ చెప్తారు. కాని వాళ్ళ యొక్క విద్యార్హతలో తేడాలేదు. అంచేత గురువుల మధ్య తేడా తీసుకురాకండి. తేడా తెచ్చారు అంటేనే గురుసత్తా, గురువు అంటే మీకు అర్థం కాలేదు అని. అంచేత ఏ గురువు దగ్గరకి వెళ్ళినా మీకు ఆ సర్వజ్ఞత్వం లభిస్తుంది. ఇంటర్మీడియట్‌కి చెప్తున్నటువంటి ఎమ్మెస్సీ పాసైనటువంటి గురువు దగ్గరికి ఎమ్మెస్సీ చదువుతున్నటువంటి స్టూడెంట్ వెళితే వాడు జూనియర్ లెక్చరర్ అయినా లెక్చరర్ అయినా ఎమ్మెస్సీ విషయాలు చెప్పగలడు. మీరు అడగటంలో ఉంటుంది అంతే. అంచేత ఈ గురువుని అడిగేదా ఆ గురువుని అడిగేదా అని అడగకండి. ఆ గురువు యొక్క సర్వవ్యాపకత్వాన్ని అర్థంచేసుకుని మీరు ఎక్కడ ఉన్నారో అక్కడే అడగటం మొదలెట్టేయండి. అక్కడే. ఎప్పుడూ నేనిచ్చేటటువంటి ఒకే ఉదాహరణ. ఎందుకంటే అది చాలా మంచి ఉదాహరణ గనక. హిరణ్యకశిపుడు లాంటి మహా పరాక్రమశాలి, విష్ణువుని పూజించకండి నన్నే పూజించండి అని శాసించగలిగేటటువంటి శక్తివంతుడు, మామూలు వ్యక్తికాదు. వాడు విష్ణువు ఎక్కడ అని వెదుకుతాడు. ఆ మూర్ఖత్వాన్ని కాస్త ఆలోచించండి. అందుకే రాక్షసుడు అంటాం. విష్ణువు ఎక్కడ అనే పదంలోనే పరమ మూర్ఖత్వం తెలుస్తోంది కదా మనకి. మనం చదువుకుంటాం కూడా విష్ణువు ఎక్కడా అని అడిగేడు అని. విష్ణువు ఎక్కడా అని అడిగేడు అంటేనే వాడికేం అర్థంకాలేదు అని. అందుకే ప్రహ్లాదుడు నవ్వుతాడు. సర్వవ్యాపకుడు అయినటువంటి విష్ణువుని ఎక్కడా అని వెదుకుతూ ఉంటే ఏం అనుకోవాలి మనం. సర్వ వ్యాపకుడిని వెదికేదేముంది. మీరు ఎక్కడ ఉంటే అక్కడే ఉంటాడు. అది మనం అర్థంచేసుకోవాలి ఆ కథలో.

## జిజ్ఞాసకు తగిన ప్రతిస్పందన గురువునుంచి ఖచ్చితంగా లభిస్తుంది

ఆ గురుసత్తాని, ఆ గురువుని మీరు ఎక్కడకి వెళ్ళి అడిగేటటువంటి ప్రయత్నం చేయవలసిన అవసరమే లేదు. మీ పాత్రతను పెంచుకోండి. పాత్రత అంటే ఏమిటి? మీ జిజ్ఞాస. తెలుసుకోవాలి, ఆ గురువుని నేను అందుకోవాలి అనే జిజ్ఞాస ఉంటేచాలు. ప్రకృతి సైంటిస్ట్‌లకి తన రహస్యాల్ని ఎలా విప్పి చెప్తోంది? జిజ్ఞాస ఉంది వాళ్ళకి. ఈ సంఘటన ఎందుకు జరుగుతోంది. ఈ విషయం ఎలా జరుగుతోంది అనే జిజ్ఞాస ఉంది వాళ్ళకి. జిజ్ఞాస ఉంది గనకే వాళ్ళు నిరంతరం ఈ ప్రకృతిని ప్రశ్నిస్తూ ఉన్నారు వాళ్ళు. ప్రశ్నిస్తూ ఉన్నారు గనుక ప్రకృతి తన రహస్యాలను విప్పి చెప్తోంది. అనుగ్రహిస్తోంది. అలాగే ఆ గురువుయొక్క సర్వజ్ఞత్వాన్ని, గురువుయొక్క సర్వ వ్యాపకత్వాన్ని, గురువుయొక్క సర్వసమర్థతను మీరు పొందాలి అంటే ఈ జిజ్ఞాస పెంచుకోండి. అందేత మీలో ఆ జిజ్ఞాస వచ్చిన మరుక్షణం ఆ జిజ్ఞాసకు గురువునుంచి ప్రతిస్పందన ఖచ్చితంగా వస్తుంది.

## మీరు స్తోత్రం చేయబోతున్నారని ముందే గురువుకి తెలుసు

మీ జిజ్ఞాస గురువుకి అర్థమవుతోందా, అర్థం అవటం లేదా అని కంగారు పడక్కరలేదు. నేను ఇక్కడ ఆయన్ని కాకా పడుతున్నాను కదా! ఇంత అద్భుతమైనటువంటి స్తోత్రం చదివాను. ఈ స్తోత్రం ఇంతవరకు ఎవరూ చదవలేదట, పరమ రహస్యమైనటువంటిది, పరమ శక్తివంతమైనటువంటిది, వజ్ర పంజరం అంటారట దీన్ని. దాన్ని నేను చదివాను, గురువుకి అర్థం అయ్యిందో లేదో? మీరు చదవకముందే గురువుకి తెలుసు, మీరు చదవబోతున్నారు అని. అది అర్థం చేసుకోండి. అందేత గురువుకి మీ ఆవేదన తెలియదు, మీ ఘోష తెలియదు అనేటటువంటి నోషన్ మీరు వదులుకోగలిగితే చాలు మీకు గురుతత్వం గురించి అర్థం అయినట్లే. గురువుకి ఇది చెప్పాలి అని మీరేమి ప్రయత్నించకండి. అడగండి. అడగడం ఓ.కే. అడక్కుండా రెస్పాన్సు ఎక్కడ నుంచి రాదుకూడా. అడుగు. అడుగుతేనేకదా ప్రకృతి తన రహస్యాలను సైంటిస్ట్‌లకి విప్పి చెప్తోంది. అడగండి గురువుని. కాని గురువుకి విన్పించలేదేమో. ఇంకాస్త గట్టిగా అరుద్దాం. ఇంకో నాలుగు లౌడ్ స్పీకర్లు పెడదాం. ఏమి అక్కర్లేదు. మౌనంగా గురువు దగ్గర మీ హృదయాన్ని విప్పేస్తే, మీలో ఉన్నటువంటి పొరలను మీలో ఉన్నటువంటి రకరకాలైనటువంటి కాంప్లెక్స్‌సని వాటిని విప్పేసుకోండి మీరు. ఇది చేయగలిగితే ఆ గురువే స్వయంగా మీరు ఎక్కడ ఉన్నారో అక్కడే మిమ్మల్ని తనంతటి వాడిగా చేస్తారు.



# గురు చేతనత్వాన్ని అందించే గాయత్రీ మంత్రము

(1-1-96న హైదరాబాద్‌లోని సీతాఫలమండిలో ఉన్న దత్తాత్రేయ మందిరంలో యివ్వబడిన ఉపన్యాసము.)

## బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వరూపుడైన గురువు

గురు చేతనత్వాన్ని ఉపయోగించుకోవటానికి మన శాస్త్రాలు రెండు ఫార్ములాలు యిచ్చాయి.

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః

అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః

ఈ రెండు మనం ఉపయోగించుకోవాలి. ఇది మనం నోటితో అంటున్నాం. నోటితో అనకుండా దీనిని ఎలా ఉపయోగించుకోవాలి అనేదానికి ఆ మంత్రంలోనే చెప్పారు. గురువు అంటే ఎవరు? సాక్షాత్తు ఆ బ్రహ్మయే. గురువు అంటే ఎవరు? సాక్షాత్తు ఆ విష్ణువే. గురువు అంటే ఎవరు? సాక్షాత్తూ ఆ ఈశ్వరుడే. గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ఈ గురు చేతనత్వాన్ని అంటే బ్రహ్మ స్వరూపుడైనటువంటి గురువు, విష్ణు స్వరూపుడైనటువంటి గురువు,శివ స్వరూపుడైనటువంటి గురువుని మనం ఉపయోగించుకోవాలి. ఉపయోగించుకోవటానికి ఏం కావాలి? శక్తి లేనిదే ఉపయోగించుకోలేము. వేలు, లక్షలు ఖర్చు పెట్టి కారు కొనుక్కుంటాం మనం. కాని ఓ ఇరవై రూపాయలు పెట్టి పెట్రోలు పోయించుకోకపోతే లక్షలు పెట్టి కొన్న కారు కూడా వేస్టే. అది నడవదది. గురువు యొక్క శక్తని మనం ఉపయోగించుకోవాలి అంటే గురుర్బ్రహ్మగురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః అని దణ్ణం పెట్టేస్తే సరిపోతుందా? లేకపోతే ఇంకా ఏమైనా చేయవలసి ఉన్నదా అనేదానికి మళ్ళా మన వేదాలు, మన శాస్త్రాలు ఏమి చేయాలో చెప్తూ ఉంటాయి.

## బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఉపయోగించుకొనే బ్రాహ్మీ, వైష్ణవీ, శాంభవీ శక్తులు

బ్రహ్మ యొక్క శక్తి పని చేయాలి అంటే బ్రాహ్మ శక్తి ఉండాలి. సరస్వతిదేవి

ప్రక్కన ఉండాలి. బ్రహ్మ ఒక్కడే సరిపోడు. బ్రహ్మతో పాటు సరస్వతిదేవి కూడా ఉండాలి. మరి విష్ణువుతో పాటు ఏం శక్తి ఉండాలి. వైష్ణవీశక్తి ఉండాలి. లక్ష్మీదేవి ఉండాలి. విష్ణువు ఒక్కడే సరిపోడు. వెనకాతల లక్ష్మి శక్తి లేకపోతే, వైష్ణవీశక్తి లేకపోతే విష్ణువు పనికిరాడు. శివుడు, శివ శక్త్యా యుక్తో . శివుడు శక్తి కలవకపోతే ఏమవుతుంది? శవమే అవుతుంది. శివుడు ఎందుకూ పనికిరాడు. అంచేత బ్రహ్మతో పాటు బ్రాహ్మీశక్తి ఉండాలి. విష్ణువుతో పాటు వైష్ణవీశక్తి ఉండాలి. శివుడితోపాటు శాంభవీశక్తి ఉండాలి.

## బ్రాహ్మీ, వైష్ణవీ, శాంభవీశక్తుల కలయికే గాయత్రీ

కాని గురువు అంటే ఎవరు అంటున్నాం మనం? బ్రహ్మ అంటంలేదు, విష్ణువు అంటంలేదు. శివుడు అని అంటంలేదు. ఈ మూడూ కలసిన వాడంటున్నాం మనం.

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః

అంచేత బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వరూపుడైన గురువు బ్రాహ్మీ, వైష్ణవీ, శాంభవీ, ఈ మూడు శక్తులూ కలిగియున్నటువంటి శక్తి ఏదైనా ఉండి వుంటే ఆ శక్తిని ఉపయోగించుకుంటూ ఉండి ఉండాలి. బ్రహ్మ బ్రాహ్మీశక్తిని ఉపయోగించుకుంటూ వుంటే, శివుడు శాంభవీశక్తిని ఉపయోగించుకుంటూ వుంటే.. విష్ణువు వైష్ణవీశక్తిని ఉపయోగించుకుంటు వుంటే, బ్రహ్మ, విష్ణు. మహేశ్వర స్వరూపుడైనటువంటి గురువు ఏ శక్తిని ఉపయోగించుకోవాలి? ఆమూడింటిని కలిపిన శక్తిని ఉపయోగించుకోవాలి. బ్రాహ్మీశక్తి అక్కడ ఉండాలి. వైష్ణవీశక్తి అక్కడ ఉండాలి, శాంభవీశక్తి కూడా అక్కడ ఉండాలి. ఈ శాంభవీ. వైష్ణవీ. బ్రాహ్మీ శక్తుల కలయికని మన వేదాలలో గాయత్రి అన్నారు. గాయత్రీ అనే మంత్రానికి వేరే అర్థం ఏమీ లేదు.

## గురుమంత్రమైన గాయత్రీమంత్రంతో గురు చేతనత్వాన్ని ఉపయోగించుకుంటాం

గురువు మాత్రమే ఇచ్చేటటువంటి మంత్రం కాబట్టి గాయత్రీమంత్రాన్ని గురు మంత్రము అన్నాం. గురువు ఇచ్చేటటువంటి మంత్రము. అంటే అర్థము ఏమిటి? బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వరూపమైనటువంటి ఏ అఖండమైనటువంటి శక్తి స్వరూపమున్నదో ఆ శక్తిస్వరూపము కూడా తనంతట తాను ఏమీ చేయలేదు.



బ్రహ్మ, బ్రాహ్మీశక్తి లేకుండా ఎలా చేయలేదో, విష్ణువు వైష్ణవీశక్తి లేకుండా ఎలా చేయలేదో, శివుడు శాంభవీశక్తి లేకుండా ఎలా పనిచేయలేదో గురువు కూడా ఈ మూడు శక్తుల సమన్వయమైనటువంటి గాయత్రీ మంత్రశక్తి లేకుండా పని చేయలేడు. అంచేత మన శాస్త్రాలలో గాయత్రీమంత్రాన్ని గురువు ఇచ్చేటటువంటి మంత్రము గురుమంత్రము అన్నారు. ఈ మూడు బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వరూపమే దత్తాత్రేయ స్వరూపము. అంచేత దత్తాత్రేయస్వరూపమును కాని. గురుస్వరూపమును కాని, సాయి స్వరూపమును కాని, ఆ గురుస్థాయి. ఆ గురు సత్తాని మనం అర్థంచేసుకోవాలి అంతే ఉ రెండుశ్లోకాలు మీరు చదివితే సరిపోదు. దాని వెనకాతల ఉన్నటువంటి తత్వాన్ని అవగాహన చేసుకోకుండా బొమ్మకి ఎన్నిసార్లు దణ్ణం పెడితే ఏమి లాభం ఉంటుంది? కానీ రూపం కూడా కావాలి. ఆ బొమ్మ లేకుండా చదువు ఎలా జరుగుతుంది. మీకు ఆ బొమ్మ ఏంటో తెలియాలి, బొమ్మ వెనకాతల ఉన్నటువంటి శక్తిని ఎలా ఉపయోగించుకోవాలో తెలియాలి, ఉపయోగించుకున్న తర్వాత ఏమి చేయాలి ? గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః గురు స్సాక్షాత్ పరబ్రహ్మ, ఈ త్రిమూర్తి స్వరూపమైనటువంటి గురుదేవా నీకు నమస్కారము. నీ శక్తిని నేను ఉపయోగించుకోవాలి. ఎలా ఉపయోగించుకుంటాను?. ఈ విధంగా గురుప్రార్థన చేసిన తర్వాత గురువు యొక్క శక్తి అయినటువంటి గాయత్రీ మంత్రాన్ని ఉచ్చారణ చేస్తాము. గాయత్రీ మంత్రంలో ఉన్నటువంటి ఆ 3 పాదాలు మూడు కోట్ల దేవతలకు ద్వారాల్ని తెరుస్తుంది. 3 రకాలైనటువంటి దేవతల యొక్క అనుకంప, అనుగ్రహాన్ని అందజేస్తుంది.

## గురువు - గాయత్రీ అవగాహనను మళ్ళీ అందించిన జగద్గురువు శ్రీకృష్ణుడు

గాయత్రీ మంత్రంలో ఉన్నటువంటి శక్తి, గురువు యొక్క శక్తిని మనం ఎలా ఉపయోగించుకోవాలి అనేది మళ్ళా ఇంకో గురువు చెప్పాడు. జగద్గురువు అని పిలుస్తూ ఉంటాం ఆయన్ని. కృష్ణం వందే జగద్గురుం. మిగతా అవతారాలన్నింటికీ కూడా అవతారాలు అనే పేరు తప్ప గురుస్థాయి లేదు. కృష్ణావతారం ఒక్క దానికే మన భారతీయ సాంప్రదాయంలో రెండు స్థానాలు ఇవ్వబడ్డాయి. ఒకటి అవతారం అనే స్థాయి, రెండవది గురుస్థాయి. మిగతా అన్ని అవతారాలు కూడా మత్స్యావతారం దగ్గరనుంచి మనం లెక్క పెట్టుకుంటూ వస్తే రామావతారం వరకూ కూడా వాళ్ళకి గురువులు ఉన్నారుకాని, అవతారాలని మాత్రం మనం

గురువులని పిలవలేదు. కృష్ణావతారంలో అటు అవతారము అని చెప్పాము, ఇటు గురువు అని కూడా చెప్పాము. ఎందుచేత? అవతారమూర్తిగా భగవంతుని యొక్క కార్యక్రమాన్ని నిర్వర్తిస్తూ గురువు ఏ విధమైనటువంటి కార్యక్రమాలు చేయాలో దాన్ని కూడా ఆయన నేర్పాడు. యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారతః ఎప్పుడెప్పుడు అయితే గురువుకి, గురువు యొక్క శక్తికి మధ్య ఉన్నటువంటి అవగాహన తగ్గిపోతూ ఉంటుందో అప్పుడప్పుడు మళ్ళా నేను తిరిగి ఈ అవగాహనను ప్రపంచానికి ఇస్తాను అని చెప్పాడాయన.

## సూర్య, చంద్ర, అగ్ని మార్గాల ద్వారా గురువు యొక్క శక్తి

గురువు యొక్క శక్తి బ్రాహ్మీశక్తి, వైష్ణవీశక్తి, శాంభవీశక్తి అంటే మనకు అంతగా అర్థమైనట్టులేదు. ఇంకో భాషలో చెబుదాం. సూర్యుడు, చంద్రుడు అగ్ని ఇవి గురువుయొక్క మూడు శక్తులు. సూర్యుని శక్తినైనా ఉపయోగించుకుంటాడు, చంద్రుని యొక్క శక్తినైనా ఉపయోగించుకుంటారు లేకపోతే అగ్ని యొక్క శక్తినైనా ఉపయోగించుకుంటాడు. వాటినే మనంవాడుక భాషలో గురువు యొక్క శక్తి బ్రాహ్మీశక్తి, వైష్ణవీశక్తి, శాంభవీశక్తి అనే మాట వాడకుండా ఇడ, పింగళ, సుషుమ్న అని అంటూఉంటాం మనం. ఇడ అంటే చంద్రుడియొక్క శక్తి, పింగళ అంటే సూర్యుడియొక్క శక్తి, సుషుమ్న అంటే అగ్నియొక్క శక్తి. గాయత్రిమంత్రం యొక్క మూడు పాదాలలో ఈ సూర్య, చంద్ర, అగ్నులను ఉపయోగించుకునే విధానం అందివ్వబడినది.



# సృష్టియొక్క రహస్యాన్ని దర్శనం చేయించే గాయత్రీ మంత్రము

( 7-3-97 న ఏలూరులో జరిగిన పిండాండ - బ్రహ్మాండ సమన్వయ విశిష్ట సాధనా శిబిరంలో ఇవ్వబడిన ఉపన్యాసము)

## గాయత్రీమంత్రాన్ని మించిన సత్యము లేదు

ఆధునిక విజ్ఞానము సత్యాన్వేషణలో ఉంది. సత్యం ఏమిటి, ఈ సృష్టి యొక్క రహస్యం ఏమిటి అని రకరకాల కోణాల నుంచి విజ్ఞానవేత్తలు వాళ్ళ వాళ్ళ పరిశోధనలు చేస్తున్నారు. కాని వాళ్ళకు ఇంకా అంతుపట్టలేదు దె ఆర్ గోయింగ్ టువర్డ్స్ ట్రూత్. సత్యం వైపు వెళుతున్నారు తప్ప వాళ్ళకు సత్యదర్శనం కాలేదు. వేదాలు సత్యదర్శనం పొందినటువంటి వ్యక్తులు చూసినటువంటి విషయాలు. శాశ్వత, సనాతన, నిత్య నూతనమైనటువంటి సత్యాలు. అది మీరు జాగ్రత్తగా అర్థంచేసుకోండి. వేదం అంటే ఏమిటో అర్థంచేసుకోండి ముందు. అది ఏదో ఒక విశిష్టమైన పద్ధతిలో ఉచ్చారణా క్రమములో ఉచ్చరించేటటువంటి విషయములు మాత్రమే గాక అసలు దాని యొక్క గొప్పతనము ఏమిటంటే, ఆ వేదాలలో ఇచ్చినటువంటి ప్రతి శబ్దము, ప్రతి ఋక్కు, ప్రతీ మంత్రము కూడా ఒక శాశ్వత మైనటువంటి, సనాతనమైనటువంటి, నిత్య నూతనమైనటువంటి, సత్యాన్ని ప్రతిపాదన చేస్తుంది. ఇంక ఆ సత్యాన్ని మీరు అధిగమించలేరు. సత్యాన్నాస్తి పరోధర్మః. భూర్ భువః స్వః మహః జనః తపః సత్యం, సత్యలోకంలో ఋషులు దర్శించినటువంటి సత్యాలు ఈ మంత్రాలన్నీ కూడా. ఆ సత్యాలన్నింటిలో కూడా గాయత్రీమంత్రాన్ని మించిన సత్యం లేదు. అందుకే దీనికి మూడువిశేషమైనటువంటి లక్షణాలు ఉన్నాయని చెప్పుకుంటాం. వేదమాత, దేవమాత, విశ్వమాత. వేదమాత అంటే జ్ఞానానికి తల్లి. దేవమాత అంటే వెలుతురు. దివ్యత్వానికి తల్లి. విశ్వమాత అంటే ఈ సమస్త చరాచర జగత్తుకి కూడా తల్లి. ఈ సత్యాన్ని ఈ 24 అక్షరాల్లో ఋషులు దర్శించి చెప్పారు.

## ఆదిభౌతిక, ఆదిదైవిక ఆధ్యాత్మిక జగత్తుల్లో పరాకాష్ఠ స్థితిని అందించే గాయత్రీ మంత్రము

అందుచేత మీరు గాయత్రీమంత్రము చేస్తూ ఏదో పెదవులు కదుపుతూ ఏదో

చేస్తున్నాము అని అనుకోకండి. సృష్టి యొక్క ది అల్టిమేట్ రియాలిటి. దేని కోసమైతే ఈ ప్రపంచములోని శాస్త్రజ్ఞులు అందరూ కూడా ఈనాడు వెళుతున్నారో ఆ సత్యాన్ని మీకు దర్శనము చేయిస్తుంది. ఆ సత్య దర్శనాన్ని చేయించగలిగేటటువంటి శక్తి ఉన్నటువంటి మంత్రము ఈ గాయత్రీ మంత్రము. అంచేత ఈ మంత్రము యొక్క విలువ తెలుసుకొని జపము చేయండి. ఏదో చేస్తున్నారు అనుకోకండి. ది అల్టిమేట్ రియాలిటి, భౌతిక జగత్తులో అయినా, దేవతల జగత్తులో అయినా, జ్ఞానం యొక్క జగత్తులో అయినా పరాకాష్ట ఇది. దాన్ని మించినటువంటి స్థితిని మీరు అందుకోలేరు. మంత్ర జపం వల్ల అది మీరు దర్శించగలగాలి. ఉత్తినే చేస్తే లాభము ఏమిటి? అది గుర్తించుకొని ఆ గౌరవముతో ఆ అద్భుతమైన మంత్రాన్ని మీరు జపం చేయండి. ఆ ఆనందాన్ని, ఆ అద్భుతాన్ని, ఆ అవకాశాన్ని మీరు గుర్తించండి. చాలా సార్లు అవకాశం చేయి జారిపోయాక తెలుస్తుంది మనకి. అంచేత ఈ భావం మనసులో ఉంచుకొని గాయత్రీ మంత్రజపం చేయండి.

## గాయత్రీమంత్ర జప విధానము

### ఆలోచనలను గమనిస్తూ ఉండండి

గాయత్రీ మంత్రానికి సంబంధించిన విశిష్టమైన విషయాలను మనసులో ఉంచుకొని యిప్పుడు చెప్పబోతున్న విషయాలను అర్థంచేసుకొని ఆ తరువాత మంత్రజపం మొదలుపెట్టండి. మొదట మౌనం. కేవలము మౌనమే. ఈ మౌనాన్ని మనము మర్చిపోయాం. అంచేత మనం ఆ మౌనాన్ని సాధన చేసే ప్రయత్నంలో మొదటి అంశము మనము గమనించవలసింది ఏమిటి అంటే శ్వాస. ఎప్పుడు ఏపని చేస్తున్నా కూడా శ్వాసని గమనిస్తూ ఉండండి. మిమ్మల్ని మీరు గమనించుకొంటూ ఉండండి. వీలైతే సాక్షిగా ఉండండి. సాక్షిగా ఉండటం అంటే అర్థము ఏమిటి? ఏ పనీకూడా మీరు చేయకూడదు. ఏ ఆలోచన వచ్చినా ఆ ఆలోచనను చూస్తూ ఉండండి. మీకు దాహం వేసింది. మంచినీళ్ళు తాగకండి. దాహం వేసింది అని చూస్తూ ఉండండి. ఇక మీరు భరించలేని స్థితికి దాహం వస్తే అప్పుడు మంచినీళ్ళు త్రాగండి. లేకపోతే దానిని గమనిస్తూ ఉండండి. జపం చేయడం మొదలుపెట్టిన తరువాత కదిలి వెళ్ళాలి అనిపించింది. అప్పుడు వెళ్ళకండి. కదిలి వెళ్లాలి అనిపించింది అని గమనించుకోండి. అదీ సాక్షిగా ఉండటం అంటే. ఆలోచనలను రానీయండి. కాని ఆ ఆలోచనలకు కార్యరూపం యివ్వకండి. చాలా అవసరమైతే తప్ప, భరించరాని అవసరం వస్తేనే ఆలోచనలకు కార్యరూపం



యిస్తారు మీరు. అది మీరు ముందు అలవాటు చేసుకోండి. కళ్ళు మూసుకొని ఉంటాం. రకరకాల ఆలోచనలు వస్తూ ఉంటాయి. ఏ ఆలోచనలకు కార్యరూపం యివ్వరు. చేయరు. ఆలోచనలను క్రియాన్వితం చేయరు. వుయ్ విల్ జస్ట్ అబ్జర్వ్. ఏ ఆలోచన వచ్చినా మంచి ఆలోచనలు తెచ్చుకోవాలి అని ప్రయత్నం చేయకండి. మంత్ర జపం చేయాలి అని ప్రయత్నం చేయకండి. మంచి ఆలోచన, చెడు ఆలోచన అని కూడా ప్రయత్నం చేయకండి. చూస్తూ ఉండండి అంతే. నిరంతర జాగరూక స్థితి. మౌనం అనేటటువంటి స్థితి. అబ్సల్యూట్ సైలెన్స్ అనేటటువంటి స్థితి. ఈ స్థితిని సాధించండి.

### మంత్రజపం వల్ల ఆ సత్యాన్ని మీరు దర్శించగలగాలి

నేను గాయత్రీ మంత్రం యొక్క విశిష్టత చెప్తాను మీకు. అంత అద్భుతమైనటువంటి మంత్రాన్ని సత్యము వరకూ డైరెక్ట్‌గా తీసుకు వెళ్ళగలిగేటటువంటి మంత్రాన్ని. ఆ సత్యాన్ని చూసిన వాళ్ళు మళ్లా తిరిగి క్రిందటి స్థాయికి వెళ్ళరు. అందుకే ఈ మంత్రాన్ని సిద్ధి చేసుకున్న వ్యక్తులందరిని ద్విజులు అంటాం. అంటే ఇంకో జన్మ ఎత్తిన వాళ్లు అని. మంత్రజపం చేస్తే కాదు ఇంకో జన్మ వచ్చేది. ఆ మంత్ర జపం వల్ల మీరు ఆ సత్యాన్ని దర్శించగలగాలి. ఏ సత్యాన్ని దర్శనం చేసి ఋషులు గాయత్రీ మంత్రాన్ని ఉచ్చారణ చేసారో ఆ సత్యాన్ని మీరు దర్శించగలగాలి. గాయత్రీ మంత్రము ఋషులు నిర్మించినటువంటి మంత్రము కాదు. ఎవరు సత్యాన్ని చూసినా కూడా వాళ్ళకు తెలియకుండా ఆ గాయత్రీమంత్రాన్నే ఉచ్చారణ చేస్తారు. అంచేత ఆ అద్భుతమైన మంత్రాన్ని జపం చేద్దాం మనం.

### గాయత్రీ మంత్రజపంతో బయట ఉన్న సూర్యుడికి మనలో ఉన్న సూర్యుడికి మధ్య సమన్వయము

గాయత్రీ మంత్రం యొక్క విశిష్టతను యింకాస్త తెలుసుకోండి. గాయత్రీ మంత్రమే మనము ఎందుకు చెయ్యాలి? గాయత్రీ ఛందస్సులో అనేక మంత్రాలు ఉన్నప్పటికీ కూడా మనము గాయత్రీ మంత్రాన్నే ఎందుకు చేస్తాము అంటే ఈ గాయత్రీ మంత్రము, మనము ఉచ్చారణ చేసేటటువంటి గాయత్రీ మంత్రము వెనకాతల ఈ సంపూర్ణ దృగ్గోచరమైనటువంటి చరాచర జగత్తుని కంట్రోలు చేసేటటువంటి సూర్యుని యొక్క శక్తిని దర్శనం చేస్తాము. సూర్యుడితో మనకు డైరెక్ట్‌గా సంబంధం ఏర్పడుతుంది. ఈసారి మంత్ర జపం చేస్తూ ఉన్నప్పుడు మీరు

ఈ విషయాన్ని మనస్సులోకి తెచ్చుకోండి. ఈ గాయత్రీమంత్రోచ్చారణలో ఏం జరుగుతుంది అంటే మీ హృదయంలో ఉన్నటువంటి సూర్యుడుకు, బయట ఉన్నటువంటి సూర్యుడుకు మధ్య సమన్వయం జరుగుతుంది. పిండాండ బ్రహ్మాండ సమన్వయం అంటే అదే.

## పెదవులు కదుపుతూ ప్రక్కవాళ్ళకి విన్పించకుండా స్పష్టంగా మంత్రోచ్చారణ చేయాలి

మీ హృదయంలో అమితమైనటువంటి చల్లని తేజస్సు, వేడి తేజస్సు కాదు. చల్లగా ఉండేటటువంటి తేజస్సుతో ఆ సూర్య భగవానుడు యొక్క రిఫ్లెక్షన్ మీ హృదయంలో ఏర్పడుతున్న భావన చేసుకోండి. హృదయము అంటే 'హార్ట్' వద్ద కాదు వెన్నుపూస దగ్గర. హార్ట్ దగ్గరగా ఉన్నటువంటి వెన్నుపూస మీద వీపు వెనకాతల వెన్నుపూస మీద రౌండ్‌గా ఆ సూర్య బింబాన్ని దర్శనం చేయండి. ఆ స్థానాన్నే అనాహత చక్రం అంటాం మనం. అనాహత చక్రంతో, అనాహత చక్రం ఉన్న స్థానంలో బాహ్యంగా ఉన్నటువంటి సూర్యుడితో మీకు లింక్ ఏర్పడుతోంది. దాన్ని చూసుకుంటూ, అనాహత చక్రాన్ని మాత్రమే చూసుకుంటూ మంత్ర జపం స్టార్ట్ చేయండి. అనాహత చక్రాన్ని చూసుకుంటూ మంత్ర జపాన్ని స్టార్ట్ చేయండి. మంత్ర జపం చేస్తున్నప్పుడు పెదవుల్ని కదుపుతూ మంత్రోచ్చారణ ప్రక్క వాళ్ళకి వినిపించకుండా స్పష్టంగా చేయండి.

**గాయత్రీ మంత్రము**

**ఓం భూర్భువః స్వః**
**తత్సవితుర్వరేణ్యం**
**భర్గో దేవస్య ధీమహి**
**ధియో యోనః ప్రచోదయాత్**



# గాయత్రీమంత్ర ప్రయోజనాలు-నిరూపణలు

(30-12-1995 న హైదరాబాదులోని శంకర మఠంలో ఇచ్చిన ఉపన్యాసము)

## భారతీయ ఋషి పరంపరకు ఆధారము-శ్వాస, గాయత్రీ మంత్రము, యజ్ఞము

భారతీయ ఋషి పరంపర మొత్తము గూడ మూడింటి మీద ఆధారపడి ఉన్నది. ఆ మూడు ఏమిటి అంటే మొదటిది శ్వాస, రెండవది గాయత్రీ మంత్రము, మూడవది యజ్ఞము. ఈ మూడు మనం స్పష్టంగా అవగాహన చేసుకోగలిగితే ఋషి పరంపరను మళ్ళా తిరిగి తన స్థానానికి చేర్చడమే కాకుండా మన జీవితాలలోను, ప్రపంచములోను మనం శాంతిని స్థాపించగలము.

## 24 అక్షరాల వాక్య సమూహమే గాయత్రీ మంత్రము కాదు

గాయత్రీ మంత్రము అనే పదము ఋషులు ఉపయోగించినప్పుడు సాధారణంగా గాయత్రీ ఛందస్సుకు ఉపయోగించారు. కాని మనము ఒక విశిష్టమైనటువంటి పదాలు కలిగినటువంటి వాక్య సమూహాన్ని మాత్రమే గాయత్రీ అనుకుంటున్నాము. గాయత్రీ ఛందస్సును ప్రక్కనపెట్టేశాము. ఆ తేడాను మనం కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. ఏమిటి ఆ తేడా అంటే పంకజము అని అంటూ ఉంటాము మనము. చాలా మంది పంకజము అని పేరు కూడా పెట్టుకుంటూ ఉంటారు. పంకజము అంటే పద్మము అని అర్థం చెప్తూ ఉంటాం మనం. కాని పంకజము అంటే పద్మము కాదు. పద్మము అని అర్థం కూడా అందులో ఉంది. కాని పంకజము అనే పదానికి అసలు అర్థం ఏమిటి అంటే పంకములో పుట్టినది, మట్టిలో పుట్టినది అని అర్థం. అంచేత మట్టిలో పుట్టినది అనేటటువంటి విశాలమైనటువంటి అర్థాన్ని తీసుకొచ్చి కేవలము పద్మము అనేటటువంటి పదానికి మనం ఉపయోగిస్తున్నాం. అదే విధంగా ప్రకృతిలో ఉండేటటువంటి గాయత్రీ ఛందస్సును మనం వదిలేసి కేవలము ఒక వాక్య నిర్మాణానికి, ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ అనేటటువంటి ఈ వాక్య సమూహానికి మనము గాయత్రీ మంత్రము అనే అర్థాన్ని ఇచ్చుకుంటున్నాం మనం. ఇది కూడా గాయత్రీ మంత్రమే, కాని ఇది మాత్రమే గాయత్రీ మంత్రముకాదు అన్న తేడాను మనం జాగ్రత్తగా గమనించుకోవాలి.

## వేదమాత, దేవమాత, విశ్వమాత

గాయత్రీ మంత్రానికి మూడు అద్భుతమైనటువంటి విశేషణాలు ఇవ్వబడ్డాయి. ఆ మూడు అద్భుతమైనటువంటి విశేషణాలను మనం అర్థంచేసుకోవాలి అంటే గాయత్రీ ఛందస్సును అర్థం చేసుకోవాలి, గాయత్రీ మంత్రంలో ఉన్నటువంటి శబ్దాలను కాదు. ముందు ఆ గాయత్రీ మంత్రానికిచ్చినటువంటి ఆ విశేషణాలను గురించి చెప్తాను నేను. వేదమాత, దేవమాత, విశ్వమాత, ఇవి గాయత్రీ మంత్రానికి మన ఋషులు ఇచ్చినటువంటి విశేషణాలు.

వేదమాత :- వేదాలయొక్క ఉద్భవస్థానం, వేదమాత.

దేవమాత :- దేవతలందరు ఎక్కడనుంచి ఉత్పత్తి అయ్యారో ఆ స్థానము దేవమాత.

విశ్వమాత :- ఈ సర్వము ప్రపంచము అంతా ఏ శక్తి అయితే ఆవరించి యున్నదో ఆ శక్తి, విశ్వమాత.

## గాయత్రీ ఛందస్సును నేనే అన్న శ్రీకృష్ణుడు

శ్రీకృష్ణుడు భగవద్గీతలో ఈ గాయత్రీ ఛందస్సు నేనే అన్నాడు. ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ అనేటటువంటి కేవలము ఓ ఇరవై నాలుగు అక్షరాలకి లిమిట్ అయిపోయినటువంటి శక్తి శ్రీకృష్ణుడి యొక్క శక్తి కాదు. వేదాలు ఎక్కడ నుంచి అయితే ఉద్భవించాయో, దేవతాశక్తులన్నీ ఎక్కడనుండి ఉద్భవించాయో, అంతేకాక ఈ సంపూర్ణ విశ్వము ఎక్కడ నుంచి అయితే ఉద్భవించియున్నదో ఆ గాయత్రీ ఛందస్సును నేను అన్నాడు. ఆ గాయత్రీ ఛందస్సును అర్థం చేసుకోడానికి ముందు ఈ గాయత్రీ ఛందస్సు ఎక్కడ నుంచి ఉద్భవించినదో ఆ శబ్దము గురించి మనం కొంచెం ఆలోచిద్దాం.

## ఓంకారము యొక్క వివేచనే గాయత్రీ మంత్రము

సృష్టేకాదు, గాయత్రీ మంత్రమేకాదు అసలు ఈ సంపూర్ణ వ్యక్త, అవ్యక్త జగత్ అంతాకూడా ఒకే శబ్దం నుంచి ఉద్భవించింది అని శాస్త్రాలు చెబుతున్నాయి. ఓం ఈ ఓం అనేటటువంటి శబ్దంనుంచి ఈ సంపూర్ణ సృష్టి అంతా కూడా ఆవిర్భవించి అని చెప్పుకుంటూ ఉంటాం. ఈ ఓంకారము యొక్క వివేచనే గాయత్రీ మంత్రము



## డిశెంబరు 7, 1995లో హిందూ పేపర్లో వచ్చిన ఓంకారముపై జరిగిన ప్రయోగ ఫలితాలు

ఎ) ఎయిడ్స్ వ్యాధి నివారణకు ఓంకారము

డిశెంబరు 7వ తారీఖున హిందూలో ఒక ఆర్టికల్ పడింది "వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్" బోస్టన్ అమెరికాలో ఒక మెడికల్ ప్రొఫెసర్ ఈ స్టేట్‌మెంట్ ఇచ్చారు. డిశెంబరు 7వ తారీఖున హిందూలో పడింది. స్టేట్ మెంట్ మీరు చూసుకోవచ్చు. చాలా విస్తృతంగా పడింది అది. ఆ ప్రొఫెసర్ ఏమని స్టేట్‌మెంట్ ఇచ్చాడు ఎయిడ్స్ వ్యాధినివారణకొరకు ఓమ్మ్మ్మ్మ్ అని వ్రాసాడు. ఓ వ్రాశాడు తరువాత 7 మ కారాలు వ్రాశాడు. అక్కడ పేపర్లో. బోస్టన్ యూనివర్సిటీలో మెడికల్ కాలేజి ప్రొఫెసర్ ఒక మెడికల్ సెమినార్‌లో ఈ విషయాలు ఓపెన్‌గా బహిర్గతం చేశాడు. అది హిందూ పేపర్లో వేశాడు. ఎయిడ్స్ వ్యాధి నివారణకు ఓం అనేటటువంటి శబ్దప్రవాహము చాలా సత్ఫలితాలను ఇచ్చుచున్నది.

బి) పిల్లలు పుట్టడానికి ఓంకారము

ఎయిడ్స్ వ్యాధినివారణతో ఆగలేదు. ఆయన ఇంకా ఏం చెప్పాడు. ఇంఫెర్టిలిటి పిల్లలు పుట్టకపోతే ఇంక ఆ దంపతులకు పిల్లలు పుట్టరు అని డాక్టర్లు నిర్ధారణ చేసినటువంటి వంద మంది దంపతులు ఉంటే ఓం అనేటటువంటి శబ్దాన్ని ఉచ్చారణ చేసిన తరువాత వారిలో 40 శాతం మందికి 6 నెలల లోపుల సత్ఫలితాలు కనిపించాయి. ఈ ప్రయోగ ఫలితాన్ని కూడా ఆయన వివరించారు.

సి) హాస్పిటల్ ఖర్చు తగ్గిస్తున్న ఓంకారము

ఇంకొక ప్రయోగ ఫలితాలను కూడా ఆయన తెలియచేశాడు. మేము అనేక మెడికల్ ఇన్స్టిట్యూట్స్ రన్ చేస్తున్నాము. ఎల్లోపతి వైద్య విధానంలో మందులకి ఎంత ఖర్చు అవుతుందో అందరికీ తెలిసిన విషయమే. మనకు ఇక్కడ ఎంత ఖర్చవుతుందో దానికి 20, 30 రెట్లు విదేశాలలో ఎక్కువ ఖర్చు అవుతుందట. అక్కడే ఖరీదు అది. అంచేత మా స్నేహితులు అమెరికానుంచి వచ్చినపుడు ఇక్కడనుంచి యాంటి బయాటిక్స్ ఓ మూడు వందలు, ఐదువందల ప్యాకెట్లు కొనుక్కెళ్లారు వాళ్ళు. అక్కడి కాస్ట్ ఇక్కడి కంటే పది పదిహేను రెట్లు ఎక్కువ. ఈ మెడికల్ బిల్స్ గురించి ఆయన ఏమని చెప్పారు, ఈ ఓం అనేటటువంటి శబ్దాన్ని మా హాస్పటల్స్‌లో ఉచ్చారణ చేయించినప్పుడు మెడికల్ బిల్స్ 36 శాతం తగ్గింది

అని. కేవలము ఓం అనేడటువంటి శబ్దము వలన పై ప్రయోజనాలు సిద్ధిస్తున్నాయి. మన ఋషులు చెప్పింది మనం వినకపోయినా ఆధునిక శాస్త్రజ్ఞులు వైద్య విద్యలో పారంగతులు అయినటువంటి వాళ్ళు తమ ప్రయోగ ఫలితాల్ని అందిస్తున్నారు. రీసెంట్‌గా బోస్టన్‌లో జరిగిన ఈ సెమినార్‌లోని ఈ విషయాలను డిసెంబర్‌లోని హిందూ పేపర్లో వేశారు.

## గాయత్రీ మంత్రమే పరశువేది, కల్పవృక్షము, కామధేనువు

ఓంకారము యొక్క వివేచనన్ని మనం అర్థం చేసుకుని ఈ వేదమాత, దేవమాత, విశ్వమాత అనే పదాలను కనక మనం అర్థం చేసుకుంటే ఆ గాయత్రీ మంత్రమే మనకి మూడు రకాలుగా ఉపయోగపడుతుంది అని ఋషులు చెప్తూఉంటారు. పరశువేది అని ఒకటి, కల్పవృక్షము అని ఇంకొకటి, కామధేనువు అని ఇంకొకటి. ఈ మూడు పదాలు మనం చాలా తరచుగా వాడుతూ ఉంటాం. పరశువేది అంటే ఇనుమును కనక దానితో ముట్టిస్తే పరశువేదిలో ముట్టిస్తే ఇనుము బంగారంగా మారిపోతుంది అని. కల్పవృక్షము. ఆ చెట్టుకింద కూర్చుని మీరు ఏదైనా ఆలోచనలు ఆలోచిస్తే ఆ కోరికలు సఫలమవుతాయి, తక్షణమే అవి ఫలితాల్ని ఇస్తాయి కామధేనువు. ఈ కామధేనువు యొక్క పాలును త్రాగిన వాడికి అన్ని కోరికలు సిద్ధిస్తాయి. ఈ పదాలు మనకు చాలా వాడుకలో ఉన్నాయి. కాని ఋషులు చెప్పిన మాటలు ఏమిటంటే దేన్నవుతే మనం పరశువేది అంటున్నామో. దేన్ని అవుతే మనం కల్పవృక్షం అంటున్నామో దేన్ని అవుతే మనం కామధేనువు అంటున్నామో అది ఈ గాయత్రీ మంత్రమే. ఈ గాయత్రీమంత్రానికి అంత విస్తృతమైనటువంటి ఫలితాలు, లాభాలు చెప్పబడ్డాయి. మన వేద సంస్కృతిలో చెప్పబడ్డాయి. ఎందుకు చెప్పబడ్డాయి అవి ? ఆ చెప్పటానికి వెనకాతల ఆధునిక విజ్ఞాన పరంగా మనకి ఈనాడు తెలుసున్నటువంటి శాస్త్ర విజ్ఞానపరంగా ఏమైనా నిరూపణను, ఏమైనా ప్రూఫ్ సాక్ష్యాలు మనం సంపాదించగలమా అంటే అనేక సాక్ష్యాలు సంపాదించబడుతున్నాయి ఈ కాలంలో. ఒకటి కాదు రెండు కాదు అనేక గ్రంథాల్లో వ్రాయబడ్డాయి మనం ఈ గాయత్రీ మంత్రం యొక్క సత్ఫలితాలను గురించి.

## పండిత గోపీనాథ్ కవిరాజ్

గాయత్రీ మంత్రము యొక్క సత్ఫలితాలను గురించి ఆ గ్రంధాలు వ్రాసే ముందు మన భారత దేశంలోనే జరిగినటువంటి కొన్నిసంఘటనలను చెబుతాను నేను. చిన్నప్పుడు నేను కాశీలో ఉంటున్నప్పుడు మా తాతగారితో పాటు ఒక వ్యక్తి



దగ్గరకు వెళ్తూఉండేవాడిని. అప్పుడు నాకు ఎనిమిదేళ్ళో, తొమ్మిదేళ్ళో. ఒక పెద్ద హాలు. చాలా పెద్దహాలు. ఆ హాలునిండా బాగా ఎత్తుగా పుస్తకాలు దుమ్ముకొట్టుకుపోయి ఉండేవి. అక్కడెక్కడో ఆ పుస్తకాల మధ్యన ఇంతపెద్ద తలకాయ ఉండేది. నిజంగా చాలా పెద్దతలకాయే. వాచిపోయినట్టు ఉండేది. పెద్ద పెద్ద గుడ్లు ఉండేవి. భయపడ్డాను మొదటి సారి ఆవ్యక్తిని చూసినప్పుడు. పుస్తకాలలో ఆ తల మాత్రమే కనిపించేది. మీలో చాలా మంది ఆ వ్యక్తి పేరు వినుంటారు. భారతదేశంలో తాంత్రిక జగత్తులో మళ్ళీ అటువంటి మేధావి పుట్టలేదు అని చెప్తూ ఉంటారు. గోపీనాథ్ కవిరాజ్. పండిత గోపినాథ్ కవిరాజ్ అని ఆయన పేరు. అక్కడికి వెళ్ళినప్పుడు తాతగారు ఆయన మాట్లాడుకుంటూ ఉంటే చిన్నకుర్రవాడిని కదా నేను బయట పచార్లు చేస్తూ ఉండేవాడిని.

## "ఎ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా " పుస్తకంలో గాయత్రీ మంత్రపు అద్భుతాల వర్ణన

పాల్ బ్రంటన్ అనేటటువంటి ఒక విదేశీ జర్నలిస్ట్ భారతదేశంలో తను పొందిన ఆధ్యాత్మిక అనుభూతులను వివరిస్తూ ఆయన వ్రాసినటువంటి "ఎ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా" అనేటటువంటి పుస్తకంలో ఈ స్వామి విశుద్ధానంద గురించి వర్ణించాడు. అప్పుడు నాకు అప్పుడప్పుడు మా తాతగారు, స్వామి విశుద్ధానంద సరస్వతి మాట్లాడుకున్న విషయాలకి అతను వ్రాసినటువంటి విషయాలకి మధ్య సామరస్యం కుదిరింది. సామరస్యం కుదరడమే కాకుండా గాయత్రీ మంత్రంతో చేయగలిగేటటువంటి అద్భుతాలు నిజంగా ఎలా జరిగాయో అనేది అందులో వర్ణింపబడి ఉన్నది. పాల్ బ్రంటన్ అనే ఈ జర్నలిష్టు భారతదేశానికి రావడానికి గల కారణం ఏమిటంటే భారతదేశంలో యోగులు ఉన్నారు, వాళ్ళు చాలా అద్భుతాలు చేయగలరు అనే విషయంలో ఎంత నిజం వుంది అనేది తెలుసుకోవటానికి వాళ్ళ అడ్మినిస్ట్రేషన్ పంపించింది. అతను భారతదేశానికి వచ్చి రీసెర్చి మొదలు పెట్టాడు. చాలామంది యోగుల్ని కలుసుకుంటూ, కలుసుకుంటూ కాశీకి వచ్చాడతను. కాశీకి వచ్చిన తరువాత ఆ రోజుల్లో కాశీలోనే ఉంటున్న పండిత గోపినాద్ కవిరాజ్ యొక్క గురువుగారు స్వామి విశుద్ధానంద సరస్వతిని కలుసుకున్నాడు. స్వామి విశుద్ధానంద సరస్వతిని కలుసుకుని భారతీయ ఆధ్యాత్మిక జగత్తులో చాలా గొప్ప విషయాలను గురించి విన్నాను, వింటున్నాను. వాటిలో ఎంత సత్యముందో నాకు తెలుసు కోవాలని ఉంది. అందులో ఏవైనా మీరు కొన్ని చేసి చూపించగలరా అని అంటే, దానికేముందయ్యా నేను తప్పనిసరిగా చూపిస్తాను అన్నాట్ట ఆయన. కాశీకి

మీలో ఎవరైనా వెళ్ళుంటే మీరు చూసి ఉంటారు, చాలా సన్నటి గల్లీలు. రోడ్లుండవు. రాళ్ళు పరచి ఉంటాయి. ఎదురుగుండా ఒక ఆవు వస్తూ ఉంటే మీరు వెళ్ళటానికి స్థలం ఉండదు. మీరు ప్రక్కనున్న ఇంట్లోకి దూరాలి. అంత సన్నటి గల్లీలు ఉంటాయి. ఆ సన్నటి రోడ్లలో విశ్వనాథ్ గుడికి దగ్గరగావున్న ఒక ఇంటికి ఈ స్వామి విశుద్ధానంద సరస్వతి వస్తూఉండేవారు. పైన ఒక చిన్న హాలు ఉండేది. శిష్యులు హాలుని తుడుస్తూ ఉండేవారు. సాధారణంగా భారతీయ సాంప్రదాయంలో, ముఖ్యంగా కాశీలో ఏమిటి అంటే, ప్రతీ దూళి కణము గూడా చాలా పవిత్రంగా చూస్తారు. అందుచేత గది ఊడ్చిన తరువాత వచ్చినటువంటి ధూళిని బయట పారబోయరు. సాయంత్రం పూట తీసుకెళ్ళి గంగలో కలిపేస్తూ ఉంటారు. చాలామందికి కాశీలో ఈ అలవాటు ఉంది. అక్కడున్న ధూళి కూడా చాలా పవిత్రమైనది. అందుచేత బయట పారబోయమని చెప్పి ఒక మూల పెట్టి సాయంత్రం అలా గంగవద్దకు వెళ్ళినప్పుడు గంగలో కలిపేస్తారు.

## స్వామి విశుద్ధానంద సరస్వతి సూర్యకిరణాలతో పాల్ బ్రంటన్‌కి చూపించిన అద్భుతాలు

### ఏ) మట్టిని నీలము (రత్నము)గా మార్చుట

పాల్ బ్రంటన్ విశుద్ధానంద సరస్వతిని అడిగినప్పుడు గదిలో ఊడ్చిపెట్టిన దుమ్ము ఒక మూల ఉంది. ఆ మట్టి తీసుకురా అన్నాడు. ఆ మట్టి తీసుకొచ్చారు. ఈ విశేషాలు మీకు ఇందాక నేను చెప్పిన పుస్తకంలో కనిపిస్తాయి. "ఎ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా" పాల్ బ్రంటన్ వ్రాసినది. కుడిచేత్తో ఆ మట్టిని పట్టుకుని ఎడమ చేతితో ఒక మేగ్నిఫైయింగ్ గ్లాస్, భూతద్దం, సూర్యకిరణాలను ఏకత్రితం చేయడానికి వాడే ఆ లెన్స్‌ని పట్టుకుని ఆ మట్టిమీద పెట్టాడు. మెల్లిగా ఆ మట్టి నీలంగా మారింది. నీలము అనేటటువంటి రత్నముగా మారింది. ఏమయ్యా చాలా అన్నారు. ఆ మట్టిని రత్నముగా, నీలముగా ఎందుకు మార్చాడు అంటే, ఈ పాల్ బ్రంటన్ అనేటటువంటి వ్యక్తి రత్నాలలో, ఆ నీలము అనేటటువంటి రత్నము యొక్క స్పెషలిస్ట్, విశేషకుడు. ఈ విషయం ఆయనకు ఎలా తెలిసిందో మరి ? ఆ మట్టి మీద సూర్య కిరణాలు ప్రసరింపజేసి ఒక పెద్ద రత్నంగా మార్చాడు.

### బి) చనిపోయిన పావురాన్ని బ్రతికించటం

ఇంకా ఏమి చేయగలరండి ఈ సూర్య కిరణాలతో అన్నాడు. ఒక పావురాన్ని తీసుకురా అన్నారు విశుద్ధానంద సరస్వతి. పావురాన్ని తీసుకువచ్చాడు. ఆ



పావురం మెడ విరగొట్టి క్రింద పడేశాడు. ఆ పావురాన్ని చంపేసి క్రింద పడేశాడు. పడేసి ఒకసారి చూసుకోదాన్ని అన్నాడు విశుద్ధానంద సరస్వతి. చచ్చిపోయింది అన్నాడు. గ్యారంటీయా. మళ్ళా నేను ఏదో చేశానంటావేమో అన్నాడు. తేరుపార్ ఖచ్చితంగా ఈ పావురం చచ్చిపోయింది అన్నాడు పాల్ బ్రంటన్. మళ్ళా భూతద్దం. మళ్ళా ఆ పావురం మెడమీద పెట్టాడు. పావురం బ్రతికింది.

### సి) ఇంగ్లాండులో మాత్రమే పూసే పుష్పాలయొక్క సువాసన జేబురుమాలపై తీసుకురావటం

ఇంకా ఏం చేయగలరు సార్ అన్నాడు. ఇంకా ఏం చేయమంటావయ్యా, మట్టిని మాణిక్యంగా మార్చాను. రత్నాలుగ మార్చాను. చనిపోయినటువంటి జంతువును బ్రతికించాను. ఇంకా ఏంకావాలి నీకు అని అన్నారట. లేదండి ఇంకా ఏమైనా ఉంటే చూపించండి అన్నారట. అయితే నీ జేబురుమాలు తియ్యి అన్నాడు విశుద్ధానంద సరస్వతి. జేబురుమాలు తీసాడు. తీసిన తరువాత ఏమి చేయమంటావు అని అడిగాడు. అంటే భారతదేశంలో లేనటువంటి, ఇంగ్లాండులో మాత్రమే పూసేటటువంటి ఒక పుష్పము యొక్క పేరు చెప్పి ఆ పుష్పము యొక్క సువాసన, అర్జురువు దీనిమీద తీసుకురాగలరా అన్నాడు. ఇంతేనా అన్నాడు. మళ్ళీ భూతద్దం. మళ్ళీ సూర్యకిరణాలు. ఆ సువాసన వచ్చింది. ఆ విధంగా ఆ జేబురుమాలు నాలుగు కార్నర్స్‌లో నాలుగు రకాలైనటువంటి భారతదేశంలో లభించనటువంటి పుష్పాలయొక్క సువాసన విశుద్ధానంద సరస్వతి తీసుకొచ్చి నాకు చూపించాడు. అవి పదేళ్లు అయిన తరువాత కూడా ఇప్పటికి ఆ సువాసనలు అలాగే ఉన్నాయి. చెక్కు చెదరలేదు అని "ఎ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా" అనే పుస్తకంలో పాల్ బ్రంటన్ వ్రాశాడు.

## సూర్యకిరణాలతో ధునీవాలాబాబా చేసిన అద్భుతాలు

సూర్య కిరణాలు, ఏ సూర్య కిరణాల గురించి అయితే మనం ఇప్పుడు మాట్లాడుకుంటున్నామో, ఏ సూర్యకిరణాలగురించి ఈ గాయత్రీమంత్రం చెప్పబోతుందో అది ఏ విధంగా పనికొస్తుందో చేయగలిగేవంటి వ్యక్తులు అప్పుడేకాదు తరువాత కూడా ఉన్నారు. ఇప్పుడు నేను చెప్పబోయేటటువంటి వ్యక్తి పేరు మీలో చాలామంది వినుండొచ్చు. నర్మదానది ఒడ్డున 1840 ఆ ప్రాంతాలలో ఆయన తిరుగుతూ ఉండేవారు. నర్మదానది ఒడ్డున ఇసుకలో మామూలుగా తిరుగుతూ ఉండేవాడు. బట్టలు ఎక్కువగా ఉండేవికాదు. మహా ఉంటే ఒక గోచీ ఉండేదేమో! అంతే. లేకపోతే అదీ ఉండేది కాదు. ఒక అవధూత లాంటి వ్యక్తి ఆయన.

### ఎ) ఇసుకను బంగారు కణికలుగా మార్చటం

ఆయన నర్మదానది ఒడ్డున తిరుగుతూ ఉంటే ఎవరైనావచ్చి మా అమ్మాయికి పెళ్ళిచేయలేకుంతా ఉన్నాను. మాకు డబ్బులకు చాలా ఇబ్బందిగా ఉంది అంటే ఇసుక తీసేవాట్ట. ఇసుక తీసి ఇలా చేతిలో పోస్తే అవి బంగారు కణికలుగా మారిపోయేవి. పెళ్ళిళ్ళు జరిగేవి.

### బి) శరీరాన్ని సమాధి చేసిన తరువాత మళ్ళీ అదే శరీరంతో బయట తిరగటం

కొన్ని సంవత్సరాలు అలా జరిగింది ఆయన శరీరం వదిలేశాడు. అక్కడున్నటువంటి బ్రిటీష్ సైనికులు, అక్కడున్నటువంటి బ్రిటీష్ అధికారులు ఆయనకి సమాధి కట్టించారు. సమాధి కట్టించేసి శరీరాన్ని అందులో పూడ్చిపెట్టిన తరువాత ఓ నాలుగైదు రోజులు అయిన తరువాత ప్రక్క గ్రామంలో ప్రత్యక్షమయ్యాడు ఆయన. అదే వ్యక్తి, మళ్ళా అదేరూపము, మళ్ళీ మొదలు. స్వామి! ఏమి కావాలయ్యా. ఇదుగో. మట్టి తీసి ఇవ్వడమే, అంతకంటే ఇచ్చేదేమిలేదు అక్కడ

### సి) ఇసుకలో త్రవ్విన గుంటనుండి 720 మందికి అప్పటికప్పుడు ఆహారం

నర్మదానది ఒడ్డున ఒక గురువుగారి ఆశ్రమం ఉండేదట. సడన్‌గా ఆయన ఆశ్రమానికి ఎక్కడనుంచో ఓ ఏడు వందల మంది దాకా భక్తులు వచ్చారట. గురువుగారు గాభరా పడిపోయారు. 7 వందలమంది భక్తులకు సడన్‌గా అప్పటికప్పుడు మేము భోజనం ఎలా పెడతాం అని చెప్పి ఈయన ఎక్కడ ఉన్నాడో అని వెదకడానికి పంపించాడు. ఆయన అక్కడెక్కడో నర్మదానది ఒడ్డున పడుకుని ఉన్నాడు మామూలుగా. కాళ్ళు పారజాపుకుని. ఆ గురువు శిష్యులు వెళ్ళి మహాత్మా ఇదీ మా గురువుగారి పరిస్థితి. మీరు మమ్మల్ని ఒడ్డున పడెయ్యకపోతే మేము చాలా ఇబ్బందిలో పడతాము అన్నారు. నర్మదానది ఒడ్డున ఒక గుంటతీసి మీకు కావలసిన ఆహార సామగ్రి అంతా అందులో దొరకుతాయి. చివరి మనిషి భోజనం చేశాక అక్కడ ఆహారం ఊరటం ఆగిపోతుంది. అంతవరకూ మీ ఇష్టం. భోజనాలు పెట్టుకోండి అంటూ తన దారిన తాను వెళ్లి పోయాడు. వాళ్ళు ఆ గుంటలోంచి కావలసినదంతా తీసుకుని 720 మందికి ఆ రోజు భోజనం పెట్టాము అని వ్రాశారు. కొన్నాళ్ళు అలా గడచింది. మళ్ళా శరీరం వదిలేశాడాయన. మళ్ళా సమాధి కట్టారు. మళ్ళా ఆయనకి సమాధి కట్టిన 5,6 రోజుల తర్వాత ఇంకో ఊరిలో ప్రత్యక్షమయ్యాడాయన. ఆ నర్మదానది ఒడ్డునే. మీకు అర్ధమయ్యి ఉంటుంది. ఈ పాటికి, ఎవరి గురించి నేను చెప్తున్నానో. ధునీవాలా బాబా.



### డి) ఇసుకతో చేసిన హల్వా ప్రసాదం

కొంతమంది వ్యక్తులు పుష్కరాలకు నర్మదానదికి వచ్చారు. వాళ్ళ ఆచారం ప్రకారం పూజ చేసుకున్న తరువాత ప్రసాదంగా హల్వా పెట్టాలి. ఇక్కడ మనం ఏ విధంగా అయితే సత్యనారాయణస్వామి ప్రసాదం తయారు చేసుకుంటామో అక్కడ నర్మదానది ఒడ్డున జరిగేటటువంటి ఆచారం ఏమిటి అంటే హల్వా తయారు చేసుకుంటారు వాళ్ళు అక్కడ. ఎందుకనో ఆ ప్రసాదం తీసుకురావడం లేటయ్యింది. ఇక్కడ పూజ ఆగిపోయింది. ప్రసాదానికి హల్వా కావాలి. వాళ్ళు ఈ ధునీవాలా బాబా దగ్గరకి వెళ్లారు. ఆయన నర్మదానదిలోంచి నీళ్ళు తీసుకురండి అన్నాడు. ఇసుకను పట్టుకుని ఆ నీళ్ళలో పోసి దాన్ని హల్వాగా మార్చాడు. ఈ సూర్యకిరణ విజ్ఞానాన్ని ఉపయోగించుకునే ధునీవాలా బాబాలాంటి వాళ్ళు ఆ అద్భుతాలు చేయగలిగాడు.

## ఒక శాస్త్రముగా అందివ్వబడ్డ యోగవిద్య

సైన్స్ అంటే అర్థం ఏమిటో చెప్పిన ఫలితాలు రావాలి. ఫలితాలు వస్తేనే శాస్త్రము అంటాము. ఫలితాలు రాకపోతే దానిని శాస్త్రము అనము. యోగశాస్త్రే. ఇది యోగము యొక్క శాస్త్రము. ఈ శాస్త్రాన్ని మీరు అర్థం చేసుకోండి అని చెప్తే, మేము పారాయణ మాత్రమే చేస్తాము అనటంవల్ల వచ్చినటువంటి ప్రమాదము ఇది. ఈ యోగవిద్యలో ఏమి చెప్పబడి ఉంది ? ఇప్పుడు నేను చెప్పిన అద్భుతాలన్నీ మనమందరం కూడా చేయాలని ఖచ్చితంగా మనకి కూడా కోరిక ఉంటుంది. కాని ఏ శాస్త్రాన్ని అయినా నేర్చుకోవాలి అంటే శ్రమపడాలి. ఉత్తినే కూర్చుని నేను కళ్ళు మూసుకుని ఇంక నేను ఏమి చెయ్యను అన్నీ వచ్చేయాలి అంటే అంత సులభంగా యోగవిద్య రాదు.

## ప్రపంచంలో సూర్యుడు దగ్గర మాత్రమే యోగవిద్య దొరుకుతుంది

భగవద్గీతలోని నాలుగవ అధ్యాయంలో ఈ జ్ఞానము గురించి చెబుతూ నిజమైనటువంటి యోగవిద్య ప్రపంచంలో ఒక్కడి దగ్గరే దొరుకుతుంది. ఇంక మీరు అనవసరంగా ప్రతీ చోటకీ వెళ్లకండి. భగవద్గీత ఈ విషయాన్ని ప్రమాణంగా చెబుతోంది. ఏమని చెబుతున్నాడు. ఇమం వివస్వతే యోగం ప్రోక్తవాన్ అహ మవ్యయమ్. ఈ యోగాన్ని, ఈ యోగవిద్యను మొట్టమొదట నేను సూర్యుడికి చెప్పాను. ఈ సూర్యుడికి చెప్పినటువంటి ఈ యోగవిద్యను సకాలేనేహ మహతా

యోగోనష్టః పరంతప. కాలక్రమంలో ఈ యోగవిద్య నాశనమై పోయింది. నాశనమైపోయిన ఈ యోగవిద్యను మళ్ళా పైకి తీసుకురావాలి.

## గాయత్రీ జపయజ్ఞం ద్వారా గాయత్రీ ఛందస్సుతో మళ్ళా తిరిగి యోగవిద్య

తిరిగి ఈ యోగ విద్యను మీరు పైకి తీసుకురావాలి అంటే ఎక్కడ నుంచి తీసుకు వస్తారు ? గాయత్రీ ఛందస్సు ద్వారా మాత్రమే మీరు తీసుకురావాలి. గాయత్రీ ఛందస్సు నేను. ఎవరినవుతే సూర్యుడికి యోగవిద్యను నేర్పానో, సకాలేనేహ మహతా యోగోనష్టః పరంతప ఏ యోగము అయితే నాశనం అయిపోయిందో ఆ యోగము మళ్ళా పునరుద్ధరించబడాలి అంటే ఆ యోగాన్ని మళ్ళా మనం అర్థం చేసుకోవాలి అంటే ఎక్కడికి వెళ్ళక్కరలేదు. గాయత్రీ ఛదస్సును జపయజ్ఞం ద్వారా చేయండి అని భగవద్గీత చెప్తోంది. గాయత్రీ మంత్ర జపాన్ని గనక మీరు చేయగలిగితే యజ్ఞానాం జపయజ్ఞోస్మి మీరు ఎక్కడకీ వెళ్ళక్కరలేదు. భగవద్గీతను గనుక కాస్త జాగ్రత్తగా మనం అర్థం చేసుకుని ఉంటే ఈనాడు మన భారతదేశము ఈ పరిస్థితిలో ఉండి ఉండేది కాదేమో! అంచేత ఈ గాయత్రీ ఛందస్సులో ఉన్నటువంటి సూర్యుడి యొక్క జ్ఞానాన్ని జపము అనేటటువంటి యజ్ఞము ద్వారా మనం ఎలా తీసుకు రావాలి అనేదే ఈనాడు మనం చర్చించుకోబోతున్నాం.

## శ్వాస మనస్సుగా, మనస్సు వాక్కుగా మారే విధానం

కాని ఈ చర్చించుకునే ముందు మనకు ఎప్పుడూ ఆధారమైన ఒక సూత్రాన్ని గుర్తుంచుకోండి. అది మర్చిపోయి మనం ఎన్ని గుళ్ళకి వెళ్ళినా, ఎన్ని సాధనలు చేసినా, ఎన్ని ఉపాసనలు చేసినా లక్ష్యానికి దగ్గరగా వెళ్ళలేం మనం. ఆధ్యాత్మిక ప్రయోగంలో ఆధ్యాత్మిక సాధనలో, మనం నేర్చుకోవలసినది ఏమిటి అంటే శ్వాసను ఉపయోగించుకోవటం. శ్వాస మనసుగా ఎలా మారుతుంది, ఈ మనస్సు వాక్కుగా ఎలా మారుతుంది. అది మనం నేర్చుకోవాలి. దీని అంతరార్థాన్ని శ్రీసూక్తములో వైరెక్టుగా చెప్పాడు. మనసః కామ మాకూతిం వాచస్సత్య మశీమహి నేను చెప్పిన మాటలే చెప్తున్నాడు. పారాయణ చేస్తాం తప్ప ఈ అర్థాన్ని మనం అక్కడ పట్టుకోం. మనసః కామ మాకూతిం వాచస్సత్య మశీమహి పశునాగం రూపమన్నస్య మయిశ్రీః శ్రయితాం యశః మనసః కామ మాకూతిం. నేను చెప్పిన వాక్కు సత్యమగు గాక ! మనసులో ఏ కామనను, ఏకోరికను అయితే నేను పూర్తి అవ్వాలనుకుంటున్నానో అది పూర్తి అగుగాక! ఎలా పూర్తి అవుతుంది అది. ఏం చేస్తే



పూర్తి అవుతుంది ? కేవలం శ్లోకాలు చదివితే పూర్తయిపోతుందా. లేకపోతే ఈ శ్లోకము వెనకాతల ఉన్నటువంటి విజ్ఞానాన్ని మనం తెలుసుకోవాలా?

## కర్మకాండ వెనకాతల ఉన్న అంతరార్థాన్ని మర్చిపోకండి

మనమందరం చేసినటువంటి తప్పు ఏంటి అంటే సాధనలు. కర్మకాండ మనం చేస్తున్నాం తప్ప. కర్మకాండల వెనకాతల ఉన్నటువంటి అంతరార్థాన్ని మనం మర్చిపోతున్నాం. గాయత్రీ మంత్రజపం చెయ్యమంటే మిగతా మంత్రాలన్నీ మనం ఎలాగయితే జపం చేస్తున్నామో అదే విధంగా ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ అంటూ చేసుకుంటూ వెళ్ళిపోతాం. హరిద్వార్‌లో నేను ఎవరి దగ్గర అయితే ఈ విద్యను నేర్చుకున్నానో ఆయన్ని ప్రేమతో గురుదేవులు. వేదమూర్తి. తపోనిష్ఠ, గాయత్రీ మంత్ర ద్రష్ట అని పిలుచుకుంటూ ఉంటాము. ఆయన దగ్గరకు చాలమంది వచ్చి గురుదేవులు. మేము 24 లక్షల గగాయత్రీ మంత్రజపం చేసాం అని చెప్తూ ఉంటారు. ఆ 24 లక్షలు పూర్తి చేసాం అని చెప్పడంలో కారణం ఏమిటి అంటే మంత్రశాస్త్రం ఏమి చెప్తుంది అంటే అక్షర లక్షలు చేస్తే మంత్రం సిద్ధిస్తుంది అని. గాయత్రీ మంత్రంలో 24 అక్షరాలు ఉన్నాయి గనుక 24 లక్షల గాయత్రీ మంత్ర జపం చేస్తే సిద్ధిస్తుంది అన్నారు కదా గురువుగారు, మీరు చెప్పినట్టు 24 లక్షల మంత్రజపం మేం చేసేసాం పూర్తి అయిపోయింది అంటే అయితే నన్ను ఏం చేయమంటారు అన్నారు.. సిద్ధి వస్తే నువ్వు నాదగ్గరకి రావు. సిద్ధి రాలేదు. ఏం చేయమంటావు? మళ్ళా చేయి. నేను చేయగలిగిందేమి లేదు అనేవారు.

## ఆధ్యాత్మిక జగత్తులో ద మోస్ట్ అన్ కామన్ థింగ్ ఈజ్ కామన్ సెన్స్ - మేడమ్ బ్లావెట్స్కీ

ఎక్కడ మనం తప్పుచేస్తున్నామో ఎక్కడ మన ఆలోచనా విధానంలో తప్పు జరిగిందో కొంచెం అర్థం చేసుకుందాం. సూర్య కిరణాలను ఉపయోగించుకుని అద్భుతమైనటువంటి మార్పులను తన జీవితంలోను ప్రపంచ చరిత్రలోను చెయ్యటానికి కృషి చేసిన ఒక రష్యన్ వనిత, థియోసాఫికల్ సొసైటీని స్థాపించిన మేడమ్ బ్లావెట్స్కీ ఒకమాట ఎప్పుడూ అంటూ ఉండేది, ఆధ్యాత్మిక జగత్తులో ద మోస్ట్ అన్ కామనథింగ్ ఈజ్ కామన్‌సెన్స్ అని. కామన్‌సెన్స్‌ని ఆధ్యాత్మిక జగత్తులో ఉంచుకోం మనం. మిగతా అన్నిచోట్ల కామన్‌సెన్స్ ఉంటుంది తప్ప ఆధ్యాత్మిక జగత్తుకి వచ్చేసరికి మనకు కామన్‌సెన్స్ ఉండదు.

## నల్లపిల్లి - సత్యనారాయణ వ్రతము

నల్లపిల్లి, సత్యనారాయణ వ్రతం కథ మనం చాలా సార్లు వినుంటాం. క్రొత్తగా ఒక కుటుంబం ఏదో ఊరు నుంచి ట్రాన్సఫరు అయి హైదరాబాదుకి వచ్చారు. వాళ్ళు సత్యనారాయణ వ్రతం చేసుకుందాం అనుకున్నారు. ఒక పూర్ణిమ రోజున సత్యనారాయణ వ్రతం చేసుకోవాలి అనుకుని హైదరాబాదులో ఎవరు బాగా చేస్తారు అని వెతుక్కుంటూ ఎవరో ఫలానా ఆయన వ్రతం బాగా చేస్తారు అని చెబితే, ఆయన్నే మీరు పిలవండి అంటే ఆయన్నే పిలుచుకున్నారు. ఫలానా పూర్ణిమనాడు మీరు రండిసార్. సత్యనారాయణ వ్రతం చేయించాలి అన్నారు. సరే వస్తాను అన్నాడాయన. వచ్చాడు ఆయన. వస్తే మీరు ఏమి అనుకోకండి పోస్ట్‌పోన్ చేసుకుంటున్నాం. ఈ పూర్ణిమనాడు మేము చేసుకోము. నెక్స్ట్ పూర్ణిమనాడు చేసుకుంటాము అన్నారు. ఎందుకు అని అడిగాడు ? ఏం లేదండి మాకు నల్లపిల్లి దొరకలేదు. అందుకే సత్యనారాయణ వ్రతం చేసుకోవడం లేదు అన్నాడు. ఆయనకు అర్థం కాలేదు. నల్లపిల్లికి ఈ సత్యనారాయణ వ్రతానికి సంబంధం ఏమిటో . సరే రెండవ పూర్ణిమ వచ్చింది. మళ్ళీ వచ్చాడీయన సత్యనారాయణ వ్రతం చేయించడానికి. మీరేమి అనుకోకండి మీ హైదరాబాదులో నల్లపిల్లులు దొరకవా అన్నారు. ఏం అన్నాడు. అదంతేనండి నేను తరువాత చెప్తాను నేను అన్నారు. నల్లపిల్లిని ఎప్పుడూ చూడలేదండి. ఏదో చిన్న పిల్లలకి కాబోలు అనుకున్నాడాయన సరే మూడవ పూర్ణిమ వచ్చింది. మళ్ళీ అదే ప్రోబ్లం. ఇప్పుడు ఆయన ఉండబట్టలేక ఏమండీ సత్యనారాయణ వ్రతానికి, నల్లపిల్లికి సంబంధం ఏమిటి చెప్పండి. నేను చాలా శాస్త్రాలు చదివాను. పురాణాలు చదివాను. చాలా మందికి నేను చేయించాను. ఎక్కడా నల్లపిల్లికి, సత్యనారాయణ వ్రతానికి సంబంధం నాకు దొరక లేదు. ఏదో క్రొత్త విషయంలా ఉంది నేర్చుకుంటాను అన్నాట్ట. ఆ సంబంధం మాకు తెలియదు. మా కుటుంబంలో సత్యనారాయణ వ్రతం చేసుకుంటే నల్లపిల్లిని బయట గోడకో, స్తంభానికో కట్టేస్తాం. అలా కడితేనే మా ఇంట్లో సత్యనారాయణ వ్రతం జరుగుతోంది అని అందరికి తెలుస్తుంది అన్నాడు. ఆయనకి కుతూహలం పెరిగిందంట. కుతూహలం పెరిగి వీళ్ళు ఏ ఊరి నుంచి అయితే ట్రాన్స్‌ఫర్ అయి వచ్చారో ఆ పల్లెటూరికి వెళ్ళి ఎంక్వైరీ చేయడం మొదలు పెట్టారు. మీరు స్వాతిలో, వాటిల్లో చూసి ఉంటారు 5 తరాల ఫొటోలు, 7 తరాల ఫొటోలు పడుతూ ఉంటాయి. ఈయన అదృష్టం బావుండి 7 తరాల ఫొటో దొరికింది. అంటే ఆ కుటుంబం యొక్క తాత ముత్తాతల, ముత్తాతల వంశాల లోని ఒక ముసలావిడ ఒకరు జీవించి ఉంటే ఆవిడదగ్గరకు



వెళ్ళి అడిగాడట ఏమండీ మీ కుటుంబంలో సత్యనారాయణ వ్రతం చేసుకునేటప్పుడు నల్లపిల్లిని కట్టేసేటటువంటి అలవాటు ఉందట కదా ఎందుకు అని. ఏమీ లేదు మేమొక నల్లపిల్లిని పెంచుకుంటూ ఉండేవాళ్ళం. వ్రతం చేస్తున్నప్పుడు నైవేద్యాలు అవీ పాడుచేస్తుంది కదా అందుకని దాన్ని కట్టేసే వాళ్ళం. మేము ఆ నల్లపిల్లిని బయట కట్టేస్తే ఊళ్ళో వాళ్ళందరికీ మా ఇంట్లో సత్యనారాయణ వ్రతం జరుగుతోంది అని తెలిసేది. అందరూ [illegible] వచ్చి ప్రసాదం తీసుకెళ్ళే వారు. [illegible] నల్లపిల్లి యోగం పోయింది. ఆ విధంగా ఈనాడు మన ఆధ్యాత్మిక [illegible] కూడా సరైన, సిసలైన సాధనా రహస్యాలు ప్రక్కన [illegible] సాధనా కర్మకాండకు ప్రాధాన్యత పెరిగి పోయి. అందే కర్మకాండకు ప్రాముఖ్యత [illegible]. [illegible] అది [illegible] చేసుకోండి. కర్మకాండలో అది ఎక్కువ అయిపోయింది. ఆ కర్మకాండ అది ఎక్కువ అయిపోయి అసలు మనం సాధనలు ఎందుకు చేస్తున్నాం అనేది మర్చిపోతున్నాం.

### గాయత్రీ ఛందస్సుతో సూర్యకిరణాల ద్వారా అద్భుతాలు సాధించవచ్చు

అసలు మన సాధన యొక్క ఉద్దేశ్యము ఏమిటో నేను చాలా సార్లు చూసాను గాయత్రి మంత్రోపాసన చేస్తే ఉన్నప్పుడు గాయత్రి యొక్క దేవత సవిత అని మనం చెప్పుకుంటున్నాం తప్ప ఆ సూర్యకిరణాలను ఉపయోగించుకోవాలి అనేటటువంటి భావనే రాదు. గాయత్రీమంత్రంతో సూర్యకిరణాలతో సంబంధం పెట్టుకోవచ్చు. ఈ సూర్యకిరణాల ద్వారా అద్భుతాలను సాధించవచ్చు. ఈ అద్భుతాలు సాధించటానికి గాయత్రీమంత్రము. గాయత్రి ఛందస్సు ఉపయోగ పడుతుంది తప్ప ఇంకొక ఛందస్సు ఉపయోగ [illegible].

### సూర్యకిరణ విజ్ఞానం నేర్చుకోడానికి ఆడ ఏంటి, మగ ఏంటి?

గాయత్రి ఛందస్సు ఈ సౌర కుటుంబానికి [illegible] గనుక ఈ సౌర కుటుంబంలోని ఒక భాగమే అయి సూర్యుని [illegible] [illegible] వృద్ధి గ్రహంలో ఉన్న మనము గాయత్రి ఛందస్సుతో సూర్యకిరణ విద్యను అర్థం చేసుకునేటటువంటి విషయాన్ని మర్చిపోయి ఆడవాళ్ళు చేయొచ్చా, మగవాళ్ళు చేయొచ్చా? సూర్యకిరణ విజ్ఞానం తెలుసుకోడానికి ఆడ ఏంటి, మగ ఏంటి? అసలు మనము ఎందుకు చేస్తున్నాము అన్న విషయాన్ని ఏ క్షణంలో అయితే మరచి పోతామో అప్పుడే ఈ అనుమానాలన్నీ వస్తాయి.

## మీరు లబ్ధి పొందితే ఉచ్చారణ రైట్, పొందలేకపోతే తప్పు

చాలా మంది నాదగ్గరకు వచ్చి ఉచ్చారణ ఎలా ఉండాలి మాష్టారు అని అడుగుతారు. మరి ఉచ్చారణ ఎలాగ ఉండాలో నాకు తెలియదు. ఫలితం వస్తే ఉచ్చారణ రైట్, ఫలితం రాకపోతే ఉచ్చారణ రాంగ్. అంత వరకూ గుర్తుంచుకోండి చాలు. ఇది రైటా, అది తప్పా? గాయత్రీ మంత్రాన్ని చేసి సూర్యకిరణాలను ఉపయోగించుకుని మీరు లబ్ధి పొందితే అది రైట్. గాయత్రి మంత్రంతో ఆ సూర్య కిరణాల ద్వారా మీరు లబ్ధి పొందలేకపోతే అది తప్పు. ఈ సూర్యకిరణాలను ఉపయోగించుకుని ఈ ప్రపంచంలో నేను జీవించమన్నాను అని శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్తాడు. చాతుర్ వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశః మరి ఈనాడు మనం చాతుర్ వర్ణానికి ఇచ్చిన అర్థం ఏమిటి? భగవద్గీతలో శ్రీకృష్ణుడు ఏ ఉద్దేశ్యంతో ఆ మాట అనుంటాడు? ఆ ఉద్దేశ్యం మీకు అర్థమయ్యే ఉంటుంది. సూర్యకిరణాలు.

## ఆహార ధాన్యాలు అంటే ఏకీకృతమైన సూర్యకిరణాలే

వేదమాత, దేవమాత, విశ్వమాత అనేటటువంటి మాటలలో ఉన్నటువంటి అంతరార్థం ఏమిటి అంటే సూర్యుడు భౌతికంగా ఒక గోళం. ఈ భౌతికంగా ఉన్నటువంటి ఆ సూర్యుని యొక్క గోళంనుంచి వస్తున్నటువంటి శక్తి ధారలను సూర్యకిరణాలను మన చెట్లు ఉపయోగించుకుంటాయి. ఉపయోగించుకుని అవి పక్వానికి వస్తాయి. పక్వానికి వచ్చినటువంటి ఆ శక్తి ధారలతో ఉన్నటువంటి ధాన్యాన్ని మనం ఆహారంగా తీసుకుంటాం. అంటే కాన్సన్ట్రేటెడ్ సూర్య కిరణాలు. ధాన్యాలంటే ఇంకేం లేదు, కాన్సన్ట్రేటెడ్ సూర్యకిరణాలే. ఆ కాన్సన్ట్రేటెడ్ సూర్యకిరణాలను మనం ఆహారంగా తీసుకుని మన శరీరాన్ని నిర్మాణం చేసుకుంటున్నాం.

## సూర్యకిరణాల గురించి న్యూటన్ కంటే స్పష్టంగా చెప్పిన 90 వేల సంవత్సరాల నాటి కృష్ణ యజుర్వేదం

ఆ సూర్యకిరణాలు భూమి మీదకి అవతరిస్తూన్నప్పుడు ఏడు రంగులుగా మారతాయి. ఏడు రంగులుగా సూర్యకిరణాలు మారతాయని ఎవరు చెప్పారు అని ఈనాడు మనం స్కూల్‌కి వెళ్తున్నటువంటి పిల్లల్ని అడిగితే ఏమని జవాబు వస్తుంది అంటే 1670 ఆ ప్రాంతంలో న్యూటన్ అనేటటువంటి ఒక సైంటిస్ట్



ప్రిజమ్‌లో, పట్టిక నుంచి ఒక సూర్యకిరణం వెళితే అది ఏడు రంగులుగా విభజింపబడుతుంది అని మొట్టమొదట న్యూటన్ చెప్పాడు అని అంటారు. మన హిందువుల యొక్క కాల పరిమితుల ప్రకారం కాలగర్భంలో, అనంత కాలగర్భంలో వేదాల యొక్క కాల పరిమితి మనం లెక్కించలేము అసలు. సృష్టి ఆది నుంచి వేదాలు ఉన్నాయి అని మనం చెప్పుకుంటాం. అపౌరుషేయాలు. కానీ విదేశీ శాస్త్రజ్ఞులే గణన చేసినటువంటి వేదకాలము ముఖ్యంగా కృష్ణ యజుర్వేదం యొక్క వేదకాలం ఎంత అంటే సుమారు 90 వేల సవంత్సరాల క్రిందట. బి.సి. ఆ కృష్ణ యజుర్వేదంలో సూర్యకిరణాల గురించి చెప్తూ సూర్యుడి యొక్క కిరణం వర్షం కురుస్తున్నప్పుడు నీటి బిందువు గుండా బహిర్గతము అయితే ప్రత్యంచ లేనటువంటి 7 రంగుల ధనుస్సు ఏర్పడుతుంది. కృష్ణ యజుర్వేదంలోని ఒక మంత్రము యొక్క అర్థం ఇది. నీటి బిందువులోంచి సూర్యకిరణం బహిర్గతము అవుతే 7 రంగుల ఇంద్రధనుస్సు ఏర్పడుతుంది. ఈ 7 రంగులు కూడా 7 మహా పాపాలను 7 మహా వ్యాధులను నివారిస్తాయి కనుక వీటికి. ఆ రంగులకు పేర్లు ఇవ్వ బడ్డాయి అని 90 వేల సంవత్సరాల క్రిందట కృష్ణ యజుర్వేదంలో ఉన్నటువంటి ఒక మంత్రం చెప్తోంది. మనం ఏమని చెప్పు కుంటున్నాం? స్పెక్ట్రమ్. 7 రంగులు మాత్రమే పట్టికలోంచి వస్తాయి అని చెప్పినటువంటి వ్యక్తిని మనం గుర్తుంచుకుంటున్నాం తప్ప. వచ్చినటువంటి ఆ రంగులు గుణకర్మ విభాగశః 7 రకాలైనటువంటి మహా పాపాలను, 7 రకాలైనటువంటి వ్యాధులను నాశనం చేస్తాయి. దాన్ని బట్టి వీటికి పేరు పెట్టాము అన్న కృష్ణ యజుర్వేదం సంగతి మర్చి పోతున్నాం.

## అథర్వ వేదంలో హృద్రోగ నివారక సూక్తంలో గుండె జబ్బులు పోగొట్టే విధానం

అథర్వ వేదంలో హృదయ రోగ నివారక సూక్తము అని ఒక సూక్తం ఉంది. ఇది ఎందుకు చెప్తున్నాను అంటే వేదాలన్నీకూడా ఆ సూర్యకిరణ విజ్ఞానమే. సూర్యకిరణాల గురించి చెప్పబడి ఉంది. మనం దాన్ని గమనించుకోం. మనం చదవచ్చా, చదవకూడదా అనే మీమాంసలోనే పడతాం తప్ప. ఆ సూర్య కిరణాలను. ఎలా ఉపయోగించుకోవాలో చెప్పినటువంటి ఆ అద్భుతమైనటువంటి విజ్ఞానాన్ని మూల పడేసి. అసలు దాన్ని బయటకు తెయ్యటానికే ప్రయత్నం చేయటంలేదు. ఇప్పుడు నేను చెప్పుకొచ్చేవన్నీ గాయత్రీ మంత్రంలో ఉన్నటువంటి వేదమాత అనే లక్షణాలు. అథర్వ వేదంలో "బ్లడ్ ప్రెషర్," హార్ట్ ట్రబుల్ తగ్గించుకోడానికి, సూర్య కిరణాలను ఎలా ఉపయోగించుకోవాలో 6వ కాండలో చెప్పబడియుంది. దానిపేరే

హృద్రోగ నివారక సూక్తము. అక్కడే మన వేద ఋషుల యొక్క ప్రతిభ ఎంత గొప్పదో మనకి అర్థం అవుతుంది. ఏమని వ్రాశారంటే అక్కడ, సూర్యుడు లోంచి వస్తున్నటువంటి లోహిత కిరణాలను, ఎరుపు కిరణాలను ఉపయోగించుకోండి. ఈ ఎరుపు రంగు కిరణాలను ఉపయోగించుకునే టప్పుడు ప్రక్కన ఈ కిరణముల ద్వారా మీ రోగములోని అంశములు బహిర్గతమైనప్పుడు ఆ అంశములు మళ్ళా ప్రకృతిలో వ్యాపించకుండా, మళ్ళా మీకు తిరిగి ఆ హృదయ రోగము రాకుండా ఉండటానికి, శుకము అంటే రామ చిలుక పెట్టుకోండి. పచ్చ రంగు వర్ణము. ఎర్ర ముక్కు ఉంటుంది కదా దాన్ని ప్రక్కన పెట్టుకొండి. ఎందుకు అంటే లలితా సహస్ర నామంలోకూడా రామచిలుక ఉంటుంది. ఆ విషయాన్ని మనం అసలు పట్టించుకోము. అది అర్థం చేసుకుంటేకదా! ఋషులకు ఏమి తెలుసు అని మన ఉద్దేశ్యము. ఎందుకు రామచిలకను ప్రక్కన పెట్టుకోమన్నారు అన్నదానికి వివరణ ఇస్తారు అక్కడ. ఏవిధంగా అవుతే మనిషి యొక్క మలము ధాన్యానికి బలము చేకూరుస్తుందో ప్రకృతిలో ఒకది విషము ఇంకొకడికి ఆహారము. మనకు హృద్రోగము కలుగజేస్తున్నటువంటి ఆ విషకణాలు సూర్యుడి నుంచి వస్తున్నటువంటి ఆ ఎర్ర రంగు కిరణాలలో అబ్జర్బ్ అయిపోతాయి. మనకు కనిపించక పోయినా అదృశ్యంగా అవి బయటకు వస్తాయి. ప్రక్కనే శుకము ఉంటే ప్రక్కనే గనుక రామ చిలుక ఉంటే వాటిని అది ఆహారంగా తీసుకుని దానికి బలాన్ని చేకూర్చు కుంటుంది. ఒక చక్రీయ క్రమం ఏర్పడుతుంది. మీకు హృదయ రోగం ఉండదు. ఆ జంతువూ బాగుపడుతుంది. దానికి ఆహారం వస్తుంది. ఎంత అద్భుతమైనటువంటి ప్రాకృతిక సంతులనం ఉన్నదో? నాలుగే నాలుగు లైన్లు వ్రాశారు వాళ్ళు అథర్వవేదంలో. ఆ అథర్వ వేదాన్ని మనం తియ్యం. మనం చదవకూడదు, చూడకూడదు.

## గాయత్రీ మంత్ర ఉపాసన లేని వారికి వేదజ్ఞానం అర్థంకాదు

వేదమాత, వేదాలలో చెప్పినటువంటి జ్ఞానము యొక్క విషయాన్ని అర్థంచేసుకోటానికి గాయత్రీ ఛందస్సు పనిచేస్తుంది. గాయత్రీ మంత్ర ఉపాసనలేని వారికి వేదాలు అర్థంకావు, దేవతా సాక్షాత్కారము జరుగదు, విశ్వములోని రహస్యాలు అర్థముకావు అని ఎందుకు చెప్పబడింది అంటే ఇంగ్లీషులో ప్రవేశము లేనివారికి ఇంగ్లీషు పుస్తకం అర్థం కాదు. తెలుగు వర్ణమాల ఎలా చదువుకోవాలో తెలియని వారికి తెలుగు భాష అర్థంకాదు. అదే విధంగా వేదాలలో ఏ విషయం గూర్చి చెప్పబడి ఉందో ఆ విషయం మన మస్తిష్కంలో ధారణ చేయలేకపోతే వేదాలు అర్థంకావు. ఆ ధారణా శక్తిని గాయత్రీ మంత్రం ఇస్తుంది.



## గాయత్రీమంత్రంతో వేదాలను, దేవతలను, సంపూర్ణ సృష్టిని అర్థం చేసుకునే విధానం

వేదాలలో ఏమి చెప్పబడి ఉంది? సూర్యకిరణ విజ్ఞానమే చెప్పబడి ఉంది. ఓంకారంలో కూడా ఆ సూర్యకిరణ విజ్ఞానం ఎలాగ డెవలప్ అయిందో, మనం ఈనాడు ఉపయోగిస్తున్నటువంటి గాయత్రీమంత్రంగా ఆ ఓంకారం ఎలా రూపాంతరం చెందిందో, ఆ చెందిన రూపాంతరము వలన మనము ఒక్క వేదాలను మాత్రమే కాకుండా దేవతలను, దేవతలను మాత్రమే కాకుండా ఈ సంపూర్ణ సృష్టిని మనం ఎలా అర్థం చేసుకోవాలో కూడా ఆగాయత్రీ మంత్రంలోనే చెప్పబడింది. **వేద భాషలో ఉన్నటువంటి అద్భుతమైనటువంటి విశేషం ఏమిటి అంటే ప్రశ్నకు జవాబు ప్రశ్నలోనే ఉంటుంది.** వేదాలలో ఈ సూత్రంకూడా కాస్త జాగ్రత్తగా అర్థంచేసుకోండి. వేదాలను మనం చదవాలి అని అంటే నిజంగా ఏ గురువు అక్కరలేదు. ఎందుకంటే అదంతా దర్శనం చేసినటువంటి, చూసినటువంటి విషయాలు. చూసిన వానికి ఇంక గురువు ఎందుకు! కాని ఆ దర్శనం చేసుకునే విధానం ఎలాగ? వేదాలలో చెప్పబడినటువంటి ఆ అర్థాలు దర్శనం చేసుకొనేటటువంటి విధానం ఎలాగో అర్థం చేసుకుందాం.

## ఆధునిక విజ్ఞానానికి, వేదవిజ్ఞానానికి ఉన్న అంతరం

ఆధునిక విజ్ఞానానికి వేదాలలో చెప్పబడినటువంటి విజ్ఞానానికి ఉన్నటువంటి గ్రేడేషన్, అంతరం అర్థం చేసుకుందాం. ఆధునిక విజ్ఞానము ఒక స్టెప్ తరువాత ఒక స్టెప్, ఒక స్టెప్ తరువాత ఒక స్టెప్ వేదవిజ్ఞానం వైపు ఎలా వెళ్తోంది అనేది మనం అర్థం చేసుకుంటే, ప్రశ్నలోనే జవాబు అని నేను అన్నదానికి మీకు కొంత అవగాహన అవుతుంది. సైన్స్ లెక్చరర్‌గా నేను మా స్టూడెంట్స్ కి ఎప్పుడూ చెప్తూనే ఉంటాను, దయచేసి మనము సత్యము తెలిసిన వాళ్ళము అని చెప్పకండి అని. సైంటిస్ట్‌కి సత్యము తెలీదు. సత్యాన్వేషకుడు మాత్రమే. సత్యం వేపుకు వెళ్తున్నవారని ఒప్పుకుందాం. కాని వేదాలలోని విషయాలు శాశ్వతమైన, సనాతనమైన, నిత్య నూతనమైన సత్యాలు.

నేను కెమిస్ట్రీ లెక్చరర్‌ని కనుక ఆ ఉదాహరణలే ఇవ్వగలను..మీకు కావలసివస్తే మీ, మీ సబ్జెక్ట్స్‌లో రకరకాల ఉదాహరణలు మీరు సేకరించుకోండి. కెమిస్ట్రీ లెక్చరర్‌గా నేను చెప్పే పాఠాలలో నేను ఏం చెప్తాను అంటే 1803 లో డాల్టన్ అనే సైంటిస్ట్ వచ్చాడు. అతను పరమాణువుని విభజించలేము అని చెప్పాడు. మళ్ళా

రెండొ క్లాస్‌లో నేనే ఏం చెప్తాను అంటే అది తప్పు, పరమాణువు విభజింప బడుతుంది అని చెప్తాను. మళ్ళా కొన్నాళ్ళు పోయాక ఏం చెప్తాను అంటే అది కూడా తప్పే. ఎలక్ట్రాన్ అనేది ఉందా, లేదా అనేదే మాకు అనుమానం. ఎలక్ట్రాన్ తరంగమా, ఎలక్ట్రాన్ కణమా, అనేది ఈనాటి సైంటిస్ట్‌లకు తెలియదు. మాకు తెలియదు అని ఒప్పుకుంటున్నాం మేము. ఒకసారి అది కణములాగా ప్రవర్తిస్తుంది. ఒకసారి అది తరంగం లాగ ప్రవర్తిస్తుంది. ఇంతకీ అది కణమా? తరంగమా? ఏమో! నాకు తెలియదు. కాని ఒకటి మాత్రం తెలుసు. ఇవాళ నేను చెప్పింది రేపు ఎవడో తప్పు అంటాడు. అది మాత్రం నాకు తెలుసు. నాకు పి.హెచ్.డి డిగ్రీ వచ్చింది అంటేనే అర్థం ఏమిటి అంటే ఇది వరకు ఎవరో చేసింది తప్పు అన్నాను గనకే నాకు పి.హెచ్.డి ఇచ్చారు. ఇది వరకు చెప్పింది రైటు అంటే నాకు డిగ్రీ రాదు. అంటే దయవుంచి జాగ్రత్తగా అర్థం చేసుకోండి. వేదమాత గాయత్రికి, ఈ ఆధునిక విజ్ఞానానికి మధ్య ఎంత అఫ్పీస్ ఉందో, ఎంత లోయలు ఉన్నాయో! ఒక అగాధమే.

## ఒక తప్పునుండి ఇంకొక తప్పుకి ప్రయాణం చేస్తున్న ఆధునిక విజ్ఞానం

ఆధునిక విజ్ఞానంలో, ఆధునిక విజ్ఞానం చదువుకున్నటువంటి వ్యక్తులలో ఒక అహంకారం ఉంది. గాయత్రీమంత్రం జోలికి రానంత వరకూ నాకూ ఆ అహంకారం ఉండేది, నేను సైన్స్ లెక్చరర్‌ని, సైంటిస్ట్‌ని అని. గాయత్రీమంత్రం జోలికి వచ్చాక అవన్నీ పోయాయి. నాకు ఇప్పటికీ ఏమీ తెలియదనే అనిపిస్తోంది. ఒక అబద్ధం నుంచి ఒక అబద్ధం. ఇది తప్పు అంటే ఇది తప్పు .ఇది తప్పు అంటే ఇది తప్పు. ఇది తప్పు అంటే ఇది తప్పు. ఒక తప్పు నుంచి ఇంకొక తప్పుకి వెళ్ళేటటువంటి విజ్ఞానమును మీరు ఎంత వరకు నమ్ముతారు? కామన్‌సెన్స్ ఉన్న వాళ్ళు ఎవరైనా నమ్ముతారా? ఇవాళ చెప్పింది ఖచ్చితంగా రేపు తప్పు అంటున్నారు. మీరు చూసుకోండి. సైన్స్‌లో మీరు ఏ పుస్తకమయినా తీసుకోండి. ఫిజిక్స్ తీసుకోండి, అస్ట్రానమీ తీసుకోండి, జియాలజీ తీసుకోండి, జువాలజీ తీసుకోండి. మీ ఇష్టం, మీరు ఏదైనా తీసుకోండి. మీరు పుస్తకాలు తీస్తూ ఉండండి. ఈ సిద్ధాంతం తప్పు, దాని తరువాత ఈ సిద్ధాంతం వచ్చింది. ఈ సిద్ధాంతం తప్పు, దాని తరువాత ఈ సిద్ధాంతం వచ్చింది అనే చెప్తాం సైన్స్‌లో. ఫ్రం ఒన్ రాంగ్ స్టెప్ టు అనదర్ రాంగ్ స్టెప్. నేతి నేతి వచమే నిగమాతీతి చెప్పారు వాళ్ళు చాలా స్పష్టంగా. లేదయ్యా నువ్వు విజ్ఞానం జోలికి వెళ్తే నేతి నేతి వచమే నిగమాతీతి ఇదియే ఇదే మిగుల్తుంది మీకు. ఇది కాదు ఇది కాదు అనే మిగుల్తుంది తప్ప అసలైన ఒప్పు మిగలదు.



## అతిసనాతన నిత్యనూతన శక్తిస్రోతస్సు సూర్యుడు

మరి అసలైన మాట దొరకాలి అంటే మీరు ఏం చేయాలి ? చాలా పాతదైనటువంటి సత్యము, పురాతన కాలంలోనూ అది సత్యమై యుండాలి. ఈనాడు అది సత్యమై యుండాలి. ఈనాడు దాని అప్లికేషన్ కరెక్ట్‌గా ఉండాలి, రేపు ఫ్యూచర్ లో జరగబోయేటటువంటి కాలంలో కూడ అది మారకూడదు. శాశ్వత మైనటువంటి నిత్య నూతనమైనటువంటి అతి పురాతనమైనటువంటి విషయాలు ఏ కేంద్రం నుంచి అవుతే వస్తున్నాయో ఆ కేంద్రాన్ని గనక మనం పట్టుకోగలుగుతే అప్పుడు మనకు కావలసిన సత్యాలు దొరుకుతాయి. అతి సనాతన, నిత్య, చిర, చాలా నూతనంగా ఉండేటటువంటి శక్తి స్రోతస్సు ఏదైనా ఉన్నదా అంటే మళ్ళా మనం ఎక్కడికి వెళ్తాం. ఆ సూర్యుడి దగ్గరకే వెళ్తాం. 1980లో ఆ సూర్యుడే ఉదయించాడు. 1970 లో ఆ సూర్యుడే ఉదయించాడు. ఈ కలియుగాంతం ప్రారంభంలో ఆ సూర్యుడే ఉదయించాడు. కలియుగాంతం మధ్యన ఉన్నటువంటి లయకాలాన్ని తీసేసి ద్వాపరయుగానికి పోతే ఆ సూర్యుడే ఉదయించాడు. ప్రతీ రోజూ ఆ సూర్యుడే ఉదయిస్తాడు. ప్రతీ రోజు ఆ సూర్యుడు క్రొత్తగానే కనిపిస్తాడు మనకి. రేపు రాబోయే తరంలో మన మునిమనవడికి కూడా ఆ సూర్యుడు క్రొత్తగానే కన్పిస్తాడు. కాని అక్కడ మారడు. శాశ్వతమైనటువంటి, సనాతనమైనటువంటి, అత్యద్భుతమైనటువంటి ఆ శక్తి కేంద్రము, ఎప్పుడూ మారనటువంటి ఆ శక్తి కేంద్రము యొక్క రహస్యాలు మనం పట్టుకోవాలి అంటే, ఆ విషయాలు మనం అర్థం చేసుకోవాలి అంటే. మనం ఏం చేయాలి? ఏ విధంగా మనం చేస్తే ఆ సూర్యుడి యొక్క శక్తిని, ఆ సూర్యుడి యొక్క సామర్థ్యాన్ని మనం పట్టుకోగలం అంటే మళ్ళా మన ఋషులు మానవజీవితం గురించి ఎంత లోతుగా అవగాహన పెంచుకున్నారో చూస్తే ఒకసారి నాకు ఆనందం వేస్తుంది, ఒకసారి నాకు భయం వేస్తుంది. ఆనందం ఎక్కడ వేస్తుంది అంటే మన భారతీయులైనటువంటి ఋషులు ఇంత గొప్ప విద్యను తెలుసుకున్నారా అని. భయం ఎక్కడ వేస్తుంది అంటే అది నాకు సమానంగా అర్థమయ్యిందా అని. చెప్పటమైతే నేను మీకు చెప్తున్నాను కొన్ని, నాకు నిజంగా అది ఎంత అర్థమయ్యింది? అంత అద్భుతమైనటువంటి విద్య నాకు అర్థమైనదా? మరి అలాంటప్పుడు మీరు ఎందుకు చెప్తున్నారు అంటే ఒక అద్భుతమైన విషయం తెలిస్తే ఆ అద్భుతమైన విషయాన్ని నలుగురికి చెప్పాలని అనిపిస్తుంది. అదే కారణం తప్ప ఆ రహస్యాలన్నీ నాకు అర్థమయ్యాయి అనే భ్రమలో నేను లేను. మిమ్మల్నీ ఆ భ్రమలో పెట్టదల్చుకోలేదు.

### ఏ) సూర్యశక్తిని ఉపయోగించుకోవటంలో ప్రత్యక్ష ప్రమాణం

ఋషులు ఈ సూర్యుడి శక్తిని ఉపయోగించుకోవడానికి మూడు రకాలైనటువంటి లక్షణాలను గురించి చెప్పారు. జ్ఞానాన్ని పొందటానికి ఒకటి ప్రత్యక్ష ప్రమాణం. మన ఇంద్రియాలద్వారా మనం పొందినటువంటి అనుభూతి ఏవిధంగా ఉంటుందో దాని గురించి ప్రత్యక్ష ప్రమాణం. ఈ ప్రత్యక్ష ప్రమాణం గురించి మనం ఇంకో విధంగా చెప్పుకోవాలి అంటే జాగ్రదావస్థలా మనం మెలకువగా వున్నప్పుడు మనం పొందేటటువంటి అనుభూతులన్నీ గూడ ప్రత్యక్ష ప్రమాణాలు. మనకి తెలుస్తూనే ఉన్నాయి. మీరు ఎక్కడ కూర్చున్నారో, నేను ఎక్కడ కూర్చున్నానో, ఇది ఏ రంగులో ఉందో ఇవి తెలుస్తూనే ఉన్నాయి. ఇది కాషాయ రంగులో ఉంది. ఇక్కడ మనం శంకర మఠంలో కూర్చుని ఉన్నాం. దీనిని మళ్ళా ఎవరూ మనకు చెప్పక్కర్లే. దీనికి సాక్ష్యాలు ఏమి అక్కర్లేదు. దీని కూడా సాక్ష్యాలు కావాలి అంటే మాత్రం చాలా ప్రమాదం. అంచేత ఈ ఐదు ఇంద్రియాలద్వారా వచ్చినటువంటి, లభించినటువంటి జ్ఞానము ఒకటి.

### బి) అనుమాన ప్రమాణం

రెండోది ఏమిటి అంటే అనుమాన ప్రమాణం. అనుమాన ప్రమాణంలో కూడా ఈ 5 ఇంద్రియాల్ని ఉపయోగిస్తాం. కాని ఎలా ఉపయోగిస్తారు? ఇది వరకు మనకు ఉన్నటువంటి అనుభూతుల్ని గుర్తు చేసుకుని అలాంటి అనుభూతి పొందడానికి కావలసిన పరిస్థితులు ఎక్కడైనా ఉంటే, ఉదాహరణకి మన శాస్త్రాలు ఇచ్చిన ఉదాహరణ. ఎక్కడో కొండమీద పొగ వస్తూ ఉంటే నిప్పు ఉంది అంటాం. నిప్పును చూడలేదు మనం, మనం చూసింది ఏమిటి కేవలం పొగని. కాని అనుమాన ప్రమాణం. మనకి చాలా అనుభవం ఉంది. మన మస్తిష్కంలో, మెదడులో నిక్షిప్తమైయున్న ఊహను జోడించుకుని అక్కడ నిప్పు ఉండవచ్చు అని చెప్పుకుంటూ ఉంటాం మనం. జ్ఞానం, ఇక్కడ కూడా ఈ అయిదు ఇంద్రియాలు, మనకు కారణం అవుతూ ఉంటాయి. కాని ఈ అయిదు ఇంద్రియాలతో పాటు ఇక్కడ మనం మన ఊహల్ని కూడా మనం జోడిస్తూ ఉన్నాం.

### సి) ఇంద్రియాతీత జ్ఞానము

ఈ రెండు రకాలైనటువంటి జ్ఞానాలు కాకుండా ఇంద్రియాతీతమైనటువంటి జ్ఞానము ఒకటి ఉన్నది. ఈ ఇంద్రియాతీతమైనటువంటి జ్ఞానములో ఈ ఇంద్రియాలను మనం ఉపయోగించుకోకుండా యత్ర వాచో నివర్తంతే అప్రాప్య



మనసాసహ ఎక్కడవుతే వాక్కు పడిపోతుందో ఎక్కడవుతే మనం మనస్సును ఉపయోగించుకోమో అటువంటి స్థితి మనం చేరుకోవటానికి, అంటే ఎటువంటి స్థితి? స్వప్న స్థితి అనుమాన ప్రమాణానికి మనం ఉదాహరణ అనుకుంటే, గాఢ నిద్రలో ఏవిధమైనటువంటి అనుభూతి ఉండదు. ఏం అనుభూతి ఉంటుంది అంటే 'నేతి' అనే అనుభూతి మాత్రమే ఉంటుంది. ఇట్ ఈజ్ ఎ నెగిటివ్ ఎక్స్‌పీరియన్స్. ఆ గాఢ నిద్రను మనము ఉపయోగించుకోగలమా? గాఢ నిద్రను ఉపయోగించుకోగలమా అని కాకుండా మన ఋషులు దానికి చాలా అద్భుతమైనటువంటి పదం వాడారు. కారణ జగత్తు అని. అసలు ఈ ప్రపంచానికి అంతటకు కారణం అనిద్రాస్థితే అన్నారు వాళ్ళు. వాళ్ల రీసెర్చ్ అది. వాళ్ళ యొక్క అనుభూతి యొక్క తీవ్రత, లోతు మీరు కాస్త అర్థం చేసుకోండి. ఏ నిద్రాస్థితిని అయితే మనం ఎందుకూ పనికిరాదు అని అనుకుంటున్నామో, ఏ నిద్రాస్థితిలో మనకి ఏ విధమైనటువంటి అనుభూతులు లేవనుకుంటున్నామో ఏ నిద్రాస్థితిని మనం ఉపయోగించుకోలేం అనుకుంటున్నామో, ఆ నిద్రాస్థితే అసలు దీనంతటికీ కారణం అన్నారు. ఇంకొక మాట కూడ ఇచ్చారు దానికి. మనకి నచ్చదనుకోండి ఆ మాట, దాన్ని అజ్ఞానము అన్నారు. మీకసలు జ్ఞానమే లేదయ్యా బాబు, సంపూర్ణ సృష్టికి అజ్ఞానమే కారణం అనుకుంటే అలవాటులో పొరబాటుగా ఒక చిన్న తప్పు చేశాం మనం. అసలు ఈ సృష్టే లేదంటున్నాం మనం. సృష్టి లేదు అనేటటువంటి మాటే లేదు. సృష్టి కూడా భగవంతుని యొక్క ఇవల్యూషనరీ సైకిల్‌లో భాగము అని చెప్పారు. కాని ఇప్పుడు మనం ఏవిధంగా ఈ సృష్టి గురించి ఆలోచిస్తున్నామో ఆ విధంగా ఆలోచించకండి. అందువల్ల మీరు కనక సృష్టి రహస్యాలు అర్థం చేసుకోవాలి అనుకుంటే, సూర్యకిరణ విజ్ఞానం అర్థం చేసుకోవాలి అనుకుంటే దయచేసి ఒక శబ్దాన్ని చాలా జాగ్రత్తగా పట్టుకోండి. ఓం అనేటటువంటి శబ్దాన్ని పట్టుకోండి. కాదు, "ఓం" అనే శబ్దాన్ని పట్టుకోకండి. శబ్దాన్ని పట్టుకుంటే మళ్ళా మనం అక్కడే ఆగిపోతాం. ఆ శబ్దం దగ్గరే ఆగిపోతాం. పాతంజలి యోగ శాస్త్రంలో తస్య వాచకః ప్రణవః అన్నాడు. ప్రణవము ద్వారా అది నిర్దేశిపబడుతుంది అన్నారు. నిర్దేశింపబడటాన్ని పట్టుకోవడానికి కావలసినటువంటి సూర్యకిరణ విజ్ఞానాన్ని, ఓంకారం యొక్క వివేచన అయినటువంటి గాయత్రీమంత్రం మనకు అందజేస్తుంది.

# నేటి సామాజిక సమస్యలకు గాయత్రీ మంత్రము అందించే నివారణోపాయాలు

(29-12-95న హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఇచ్చిన ఉపన్యాసము)

## నాగరికతతో పాటు లభించిన సుఖ సాధనా సంపత్తి

మానవజీవితం ముందుకు వెళ్తున్నకొద్దీ సభ్యత పెరుగుతున్న కొద్దీ, సివిలైజేషన పెరుగుతున్న కొద్దీ సుఖము పొందగలిగేటటువంటి సాధనా సంపత్తి కూడా ఎక్కువ అవుతూ ఉంటుంది. ఒక ఇరవై ఏళ్ళ క్రిందట ఉన్న పరిస్థితులకు, ఇప్పుడున్న పరిస్థితులకు చూసుకుంటే మనం ఎంత అభివృద్ధి సాధించామో కనిపిస్తూనే ఉంటుంది. ఓ ఇరవై ఏళ్ళ క్రిందట టి.వి. అనేది ఒక దూరమైనటువంటి మాటే తప్ప మనకు పరిచయం లేదు. కాని ఇప్పుడు ఓటింగ్ జరుగుతున్నప్పుడైనా, ఏమైనా కార్యక్రమాలు జరుగుతున్నప్పుడైనా, ధృతరాష్ట్రుడికి సంజయుడు ఎలా చెప్పాడో తక్షణమే మనం కూడా అన్నీ చూసేయగలుగుతున్నాం. అప్పటి కప్పుడే ఆ రిజల్ట్ తెల్సిపోతోంది. రిజల్ట్ కాదసలు ఎంత బాగా ఆడాడో అక్కడ కూర్చున్న వాళ్ళ కంటే కూడా మనం చాలా స్పష్టంగా చూడగలుగుతున్నాం. ఏదైనా ఒక కబురు అందజేయాలి అంటే ఎ.ఎస్.టి.డి. లు ఎస్.టి.డి లు ఎంత ఫ్రీక్వెంట్‌గా వచ్చేసాయి అంటే అసలు ఉత్తరాలు వ్రాయడం మరచిపోతున్నారు మనుషులు. కాగితం, పెన్ను ఉపయోగించుకోవడమే పోయింది. మొన్న ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సబ్ ఎడిటర్ ఒకాయన కనిపించి, న్యూస్ పేపర్ ఆఫీసులో అసలు పేపర్లే ఉండవండి అన్నాడు. అంతా కంప్యూటర్సే. కంప్యూటర్ మీద న్యూస్ అందంగా టైప్ అయిపోయాక పేపర్ ప్రింట్ అవుతున్నప్పుడు కాగితం ఉపయోగిస్తాం తప్ప. లేకపోతే అసలు మేము కాగితమే ఉపయోగించమండి. పేరుకే న్యూస్ పేపర్ అది. న్యూస్ ఉంటుంది గాని పేపర్ ఉండదు మా ఆఫీసులో అన్నాడు. ఇది అభివృద్ధికి లక్షణం అని కదా మనం చూసుకుంటున్నాం. ఎవరితో కావాలంటే వారితో మాట్లాడగలం, చెప్పగలం ఏదైనా చూడగలం.

## అభివృద్ధితో పాటు వచ్చిన దుష్ఫలితాలు

కాని అభివృద్ధితోపాటు పెరిగేటటువంటి విచిత్రమైనటువంటి సైడ్ ఎఫెక్ట్సును



మనం చూడటం లేదు. ఒక ఫ్యాక్టరీ పెడతాం. మందుల ఫ్యాక్టరీయో, ఏదో ఫ్యాక్టరీ. ఆ ఫ్యాక్టరీలోంచి మందులు ఉత్పత్తి అవుతాయి. కాని చిమ్నీలోంచి పొగలు వస్తుంటాయి. వాతావరణం కలుషితమవుతూ ఉంటుంది. అంటే ఫ్యాక్టరీని పెట్టొద్దని కాదు నేను చెప్తున్నది. అభివృద్ధిని మనం సాధిస్తున్నప్పుడు ఆ అభివృద్ధి సాధిస్తున్నప్పుడు ప్రక్కన వచ్చేటటువంటి దుష్ఫలితాలు మనకు ఏ విధంగా రాబోయే కాలంలో ప్రమాదం కలుగజేస్తాయో ఆలోచించుకోక పోతే ప్రకృతి ఒప్పుకోదు కదా! ప్రకృతి తన పని తాను చేస్తూనే ఉంటుంది. అంచేత ఆధునిక సమాజంలో మనం ఎదుర్కోవలసిన సమస్య ముఖ్యంగా ఇది. కమ్యూనికేషన్స్ డెవలప్ అయ్యాయి. దూరదృష్టి డెవలప్ అయ్యింది. లేకపోతే దూరదర్శన్ ఉందిగా. దూరదృష్టి అనద్దు మనం. దూరదర్శన్ డెవలప్ అయింది. శ్రవణం డెవలప్ అయింది. రెండు ఇంద్రియాలు మనం అనుకున్న దానికంటే చాలా అద్భుతంగా, చాలా ఎక్కువగా ఉపయోగించుకుంటున్నాము. మరి ఈ కాలంలో మనం ఆలోచించాల్సిన అవసరం ఏమిట అంటే వీటవల్ల వచ్చేటటువంటి సైడ్ ఎఫెక్ట్స్. ఇందాక మనం చెప్పుకున్నట్లే ఫ్యాక్టరీ పెట్టుకుంటే వచ్చేటటువంటి ఫలితాలతోబాటు, దాంతో వచ్చేటటువంటి ప్రొడక్ట్సుతో పాటు సల్ఫర్ డై ఆక్సైడ్ అనో, సల్ఫర్ ట్రై ఆక్సైడ్ అనో వాతావరణం పొల్యూటెంట్స్ అంటూ ఉంటాం. కాలుష్యకారుణులు, ఏవిధంగా డెవలప్ అవుతున్నాయి అనేదాన్ని కనక మనం చూస్తే రోగాలవైపు ఇప్పుడైనా మనం దృష్టి సారించాల్సిన అవశ్యకత అర్థమవుతుంది.

## సమాజ అభివృద్ధిని బట్టి రోగాల ఆవిర్భావం

మనం ఏదైనా అభివృద్ధి సాధించినప్పుడు ఆ అభివృద్ధి యొక్క దుష్ఫలితాలు ఎలా కనిపిస్తాయి అంటే మన శరీరంలో రోగాలుగా కనిపిస్తాయి. ఒక 30 సంవత్సరాల క్రిందటో, ఒక 40 సంవత్సరాల క్రిందటో సినిమాలలోని ఒక క్యారెక్టర్‌ని ప్రక్కకి తప్పించేయాలి అంటే టి.బి. వచ్చేసేది వాళ్ళకి. అంటే టి.బి. ఇన క్యూరబుల్. ఈనాడు ఒక క్యారక్టర్ని ప్రక్కకు తప్పించాలి అంటే కేన్సర్ వచ్చేస్తుంది. మీరు అక్కడ పట్టుకోండి. అది గనక మనం పట్టుకోగలిగితే మన సమస్య సాల్వ్ అయిపోతుంది. ఎప్పుడూ కూడా, ఒక అర్థంకి గాని, ఒక రోగం కాని ఆనాడు ఉన్నటువంటి సమాజం యొక్క సివిలైజేషన్ మీద ఆధారపడి ఉంటుంది అనేది ఈనాడు యాంత్రపాలజిస్ట్స్, ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్టులు కనిపెట్టినటువంటి ఒక విచిత్రమైన సైడ్ ప్రొడక్ట్. సమాజం ఏ విధమైనటువంటి అభివృద్ధి చెందుతుందో ఆ అభివృద్ధికి తగినట్టు రోగాలు వస్తూ ఉంటాయి. అంటే ఆ అభివృద్ధికి రోగానికి

అవినాభావ సంబంధం ఉంటుంది. డబ్బు బాగా డెవలప్ అవుతుంది, గ్యాస్ట్రిక్ ట్రబుల్ వస్తుంది. తినలేడు. అన్నీ ఉంటాయి పాపం ఎదురుగుండా. కానీ తినలేడు. అంటే ఎందుకు తినలేక పోతున్నాడు అంటే అభివృద్ధి చెందడం వల్ల తినలేకపోవడం కాదు. అభివృద్ధి చెందుతున్నప్పుడు వచ్చేటటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయే, రోగ కారణులు, కాలుష్యాలు ఉంటాయే వాటిని మనం నివారించుకోలేక పోతున్నాం. ఇది ఈనాడు సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అసలు.

## వాతావరణ కాలుష్యపు ప్రమాదాన్ని గుర్తించండి

వాతావరణంలో విపరీతమైనటువంటి కాలుష్యం పెరిగిపోతోంది. ఎందుకు పెరిగిపోతోంది? సమాజం అలా డెవలప్ అయ్యింది. మీరు దాన్ని ఏం చేయలేరు. ఇప్పుడున్న వనరులతో, కాలుష్యాన్ని నివారించదానికి మీ కృషితో మీరు ప్రయత్నాలు చేయలేరు. నేను కెమిస్ట్రీ లెక్చరర్ని. ఎందుకు కెమిస్ట్రీ లెక్చరర్ అని చెబుతున్నాను అంటే నేను చెప్పేదానికి వెనకాతల అథారిటీ ఉందని. ఉత్తినే చెప్పటంలేదు నేను ఆ మాట. ఆ మాట అనటానికి నాకు హక్కు ఉంది. ఒక స్కూటర్ కిక్ ఇక్కడ కొడితే ఆ ఒక కిక్‌లో వచ్చేటటువంటి పొగలో 400ల రోగాలు తయారు చేసేడటువంటి కాంస్టిట్యూయంట్స్ ఉంటాయి. ఏ రోగాలు కార్సినోజన్స్. కేన్సర్ తయారు చేసేదటువంటి రోగాల్ను, ఒక కిక్‌కి. అంచేత ఇప్పుడు మీరు ప్రపంచం అంతటా కూడా బ్యాక్ టు ఎర్త్, బ్యాక్ టు నేచర్, బాబోయ్ మాకు ఈ యంత్రాలు వద్దు, ఈ పొగలు వద్దు అంటూ మళ్ళా ప్రకృతి దగ్గరకు వెళ్ళిపోతున్నాం. నేను మా స్నేహితులకి చెప్తూ ఉంటాను. ఈ కాలంలో ఎవరి మీదైనా మీకు కోపం ఉంటే మీరేం చేయక్కర్లేదు. మీ ఇంటి ముందు కిక్ కొట్టకుండా, వాళ్ళ ఇంటి ముందుకెళ్ళి కిక్ కొట్టండి చాలు. మీరు స్లో పాయిజనింగ్ ఇచ్చేసినట్టే. కాని ఆ స్లో పాయిజనింగ్‌లో వచ్చేదటువంటి ఆ రోగాన్ని మీరు గుర్తించండి. దానికి జవాబు ఇవాళ మనకు దొరుకుతుంది. ఈ సమావేశానికి గాని, ఇంత అర్జంట్‌గా ఇంత మందిని పిలిచి, ఇంటింటికి వెళ్ళి చెప్పటానికి కారణం ఏమిటి అంటే వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. మనం ఏమీ చెయ్యలేకపోతున్నాము అన్నది సర్వ విదితమైన సత్యమేగదా!

## జపాన్, ఢిల్లీ ప్రాంతాల్లో చేయిదాటిన కాలుష్యం

జపాన్‌లో ఈ వాతావరణ కాలుష్యం ఎంతవరకు పెరిగిపోయింది అంటే ఇక్కడ మనకు ఎలాగయితే ఎస్.టి.డి. బూత్స్ ఉంటాయో అక్కడ ప్రతి 40



కిలోమీటర్లు, 50 కిలోమీటర్లు దూరాల్లో ఆక్సిజన్ బూత్స్ ఉన్నాయి. కార్ డ్రైవ్ చేస్తూ ఉంటాడు. అక్కడ ఉన్నటువంటి ఫ్యాక్టరీ గాలికి అతని తల తిరగటం మొదలు పెడ్తుందట. ఆపేస్తాడు కారు. ఆ బూత్ దగ్గరకి వెళ్ళి గాలి పీల్చుకుంటాడు. ఆ ఆక్సిజన్ పీల్చుకున్నాక, మళ్ళా తల ఇలా విదిలించుకుని వస్తాడు. బయటకొచ్చి కార్ డ్రైవ్ చేస్తాడు. ఢిల్లీలో కూడా మనుషులు ఈ అవస్థలు పడుతున్నారు. మా ఫ్రెండ్స్ పిల్లలు మొన్ననే వికాస్ యోజనా సమితి తరఫున మ్యూజికల్ కాంపిటేషన్‌లో పాలుపంచుకోవటానికి ఢిల్లీ వెళ్ళారు. ఘజియాబాద్‌లో ఢిల్లీ దగ్గర. ఢిల్లీ అంతటా కళ్ళు మంటలు. కళ్ళు ఎర్రగా ఉంటాయి. ముక్కమ్మట నీరు కారిపోవటాలు, అందరకూ ఏళ్ళకే కాదు. అందరకీ కూడా, వీటన్నిటి వెనకాతల ఉన్నటువంటి కారణం ఏమిటి అంటే కాలుష్యం.

## కాలుష్యాన్ని, కేన్సర్‌ని నివారించే ఫార్ములా గాయత్రీ

ఈ కాలుష్యం కలుగజేసేటటువంటి, ఈ కాలుష్యం వలన రాబోయేటటువంటి రోగాన్ని కూడా మీరు మనసులో పెట్టుకోండి. ఈ కాలంలో అసాధ్యము, మేము ఏమీ చేయలేము అనేటటువంటి రోగము, చాలా వికరాలంగా ఉన్నటువంటి రోగము ఏమిటంటే కేన్సరు. ఇప్పుడు టి.బి. అంటే ఏమీ లేదు. మీకు ఒక 90 ఇంజక్షన్లతో తగ్గిపోతుంది. ఏ రోగం డేంజరస్‌గా ఉందో మనం అసలు దాన్ని సినిమాలలో చూస్తే తెలిసిపోతుంది. అంచేత ఈ కేన్సర్ అనేది ఎలాగ వస్తుందో గనక మనం తెలుసుకుంటే దీనికి ఇదివరకు ఉన్నటువంటి పరిస్థితుల్లో ఎక్కడయినా మందు ఉంది అనేది మనకు తెలిసింది అనుకోండి. అంటే అర్థం ఏమిటి అన్నమాట ఆ నాటి సమాజము, ఈనాటి సభ్యతకు, ఈనాడు ఉన్నటువంటి సివిలైజేషన్‌కి చాలా దగ్గరలో ఉందనే కదా! రెండింటికి మధ్య రిలేషన్‌షిప్ వస్తుంది. మనకున్న సభ్యతను బట్టి, సివిలైజేషన్ బట్టి రోగాలు వస్తాయి. దీనికి మన ఋషులు అందజేసినటువంటి. ఈనాటి పరిస్థితులకి అందజేసినటువంటి ఫార్ములా గాయత్రీ. కేన్సర్‌ని క్యూర్ చేయటానికి డైరెక్టు మెడిసిన్‌గా ఉపయోగపడి, అనేక చోట్ల దాని ఎఫెక్ట్ ఇచ్చింది గాయత్రీ మంత్రం. దానికి నిరూపణలు ఉన్నాయి. వాటి గురించి మనం తరువాత మాట్లాడదాం. ముందు ఈనాడు మనం కలుసుకోవటంలో విశేషం ఏమిటంటే వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి మనవంతు పాత్ర మనం కృషి చేయకపోతే నాకెందుకు అని మనం కూర్చుంటే తరువాత మనం కూడా మిగలం.

## సమస్య నివారణకు ఆకులకు కాదు, వేళ్ళకు పోయాలి నీళ్ళు

మన వంతు పాత్రగా మనం వాతావరణ కాలుష్యాన్ని నివారణ చెయ్యడానికి ముందు ఒక చిన్న సంఘటన చెప్తాను మీకు. ఒక పల్లెటూర్లో ఒక తాతగారు, ఒక మనవడు ఉండేవారు. తాతగార్కి తోట పెంచటం చాలా సరదా. తాత తోటకి నీళ్ళు పోస్తూ ఉంటే ఈ చిన్న కుర్రాడు కూడా తాతగారి వెనకాతలే వెళ్తూ నీళ్ళు పోస్తూ ఉండేవాడు. చిన్న పిల్లలు ఎప్పుడూ అంతేకదా! ఒకరోజు ఏదో అర్జంట్ పనిమీద తాతగారు ఊరు వెళ్ళాల్సి వచ్చింది. బాబూ నీవు చెట్లకు నీళ్ళు పోయి అన్నాడు. ప్రొద్దున్న, సాయంత్రం నువ్వు తోటకు కాస్త నీళ్ళు పెట్టు, నేను సాయంత్రానికి వచ్చేస్తాను అన్నాడు. మనవడు పెట్టాడు. కాని కారణాంతరాలవల్ల రెండు, మూడు రోజుల వరకు తాతగారు రాలేక పోయారు. రెండు, మూడు రోజులే కాదు ఇంకాస్త టైం కావలసి వచ్చింది. 15, ఇరవై రోజులు గడచిపోయాయి. ఊరు వెళ్ళినటువంటి తాతగారు రాలేకపోయారు. మనవడున్నాడు కదా, తోటక పీదే నీళ్ళు పోస్తున్నాడు. తాతగారు వచ్చారు. చూస్తే ఆ చెట్లన్నీ వాడిపోయి, ఎండిపోయి ఉన్నాయి. ఏరా నువ్వు తోటకి నీళ్ళు పెట్టటం లేదా అంటే, చేతులు చూపించాడట మనవడు. కందిపోయి, బొబ్బలెక్కి ఉన్నాయి. పూర్వకాలంలో ఈ పంపులు అవీ లేవు కదా, నీళ్ళు తోడుకుని పోయాల్సి వచ్చేది. బొబ్బలెక్కి ఉన్నాయట. అదేంటిరా మరి ఇంతలా కష్టబడుతున్నావు తోట అలా ఎండిపోయింది అన్నాడు. ఏవీ లేదు తాతగారు ఏ ఏ చెట్టు ఎండిపోయినట్టు కనిపించేదో బ్బాల్చీతో నీళ్ళు తోడి ఆ చెట్టు దగ్గరకి వెళ్ళి ఆ ఆకుకి నీళ్ళు పోసేవాడిని నేను. ఆ ఆకుని ముంచి కూడా ఉంచాను నేను. అలాగ రోజు ఎండిపోవటమేను, ఎండిపోయిన ప్రతీ ఆకుకీ నేను నీళ్ళు పోస్తునే వచ్చాను. అయినా ఇలాగ ఎందుకు అయిపోయిందో నాకు తెలియలేదు తాతగారు అన్నాడు. ఆకుకి కాదురా నీళ్ళు పోయాల్సింది, వేళ్ళకు పోస్తారు. వేళ్ళకు నీళ్ళు పోస్తే, ఆకులు, చెట్లు అన్నీ బానే ఉంటాయి అన్నాడు తాతగారు. అంచేత మీరు ఆకుల్ని కాదు పట్టుకోవాల్సింది. వేళ్ళని పట్టుకోవాలి. నాయనా అని చెప్పాట్ట. మనం కూడా చేస్తున్నటువంట్ తప్పుపని అది. రోగనివారణకి డాక్టర్ దగ్గరికి వెళ్తే ఆ రోగానికి మందు వేస్తున్నారు. ఏమౌతుంది? మీకు కాస్త టాబ్లెట్స్ వెనకాతల ఉన్నటువంటి విషయాలు చూస్తే. సైడ్ ఎఫెక్ట్స్ అని వ్రాస్తాడు, అయిదు పేజీలు వ్రాస్తాడు. తలనొప్పి మాత్ర అది. దాని వెనకాతల ఏమి వ్రాస్తాడు అంటే దీనివల్ల ఇంకో ఇరవై రోగాలు వస్తాయి మీకు జాగ్రత్త అని. పాపం వాడే చెప్తున్నాడు. మీరు చూడండి



ఏదైనా లిటరేచర్, ఆ మెడికల్ లిటరేచర్ తెరచి. ఎందుచేత ఆ రోగం ఎందుకొచ్చిందో గమనించటం లేదు. ఆ రోగానికి మందు వేస్తున్నాం తప్ప, రోగ కారణానికి మందు వేయటం లేదు. ఆ రోగానికి ఎలా మందు వేయలో కూడా గాయత్రి చెప్తుంది మీకు. అది ఎలా చెప్తుంది అన్నది మొదట నేనేం చెప్పాను?. వాతావరణ కాలుష్యం తీసి వెయ్యటానికి మీరు ఏవిధమైనటువంటి పనులు చేయాలో గాయత్రీ మంత్రం చెబుతుంది. రెండవది ఏం చెబుతోంది గాయత్రి రోగాలకి వెనకాతల ఉన్నటువంటి కారణము, మూల కారణము. దాన్ని మీరు తీసెయ్యకుండా మందులు మీద మందు వేసుకుంటూ ఉంటే ఒక మందు తరువాత ఒక మందు వస్తుంది. ఒక మందు తర్వాత ఒక మందు వస్తుంది. నాకు బాగా కావలసిన ఒక వ్యక్తికి కిడ్నీ ట్రబుల్ వచ్చింది. నార్మాక్సిన్ వేశారు. 400 ఎమ్.జి. 8 నెలలు వాడమన్నారు. వాడాడు. కిడ్నీ ట్రబుల్ తగ్గింది. చూపు పోయింది. చూపు పోయాక డాక్టర్ దగ్గరకు వెళ్తే నార్మాక్సిన్ సైడ్ ఎఫెక్ట్స్ అంతే. మేమేం చేస్తాము అన్నాడు. జాగ్రత్తగా అది అర్థం చేసుకుని మనము ఎంత భయంకరమైనటువంటి పరిస్థితుల్లో ఉన్నామో ఆలోచించమని చెప్తున్నాను. అందుకే అది. మనం ఏదో ఆషామాషీగా జీవించేస్తున్నాం తప్ప, సుఖంగాను, ధైర్యంగాను జీవించగలిగేటటువంటి పరిస్థితి లేదు. అప్పుడు మళ్ళీ ఆ మందుకు విరుగుడు ఏమిటి అని చెప్పి నానా అవస్థలు పడ్డాకా మళ్ళీ చూపు వచ్చింది అది వేరే విషయం.

## సమస్య నివారణోపాయం తెలిపే గాయత్రీ మంత్రం

ఈ ఏంటి బయోటిక్స్ అవీ వాడటం వల్ల మీరు ఒక రోగానికి మందు వేస్తే ఆ రోగం తగ్గుతోంది, కాని మిగతా రోగములు వస్తున్నాయి. మరి ఇలాగ అవస్థ పడుతూ ఉండటమేనా దీనికి విధి విధానాలు ఏమైనా ఉన్నాయా? ఖచ్చితంగా ఉన్నాయి. సైంటిఫిక్‌గా ప్రూవ్ చేసినటువంటి విధానాలు ఉన్నాయి. ఆ విధానమే గాయత్రి. అంచేత వాతావరణ కాలుష్యానికి, రోగ నివారణకి గాయత్రీ మంత్రం చాలా బాగా పనిచేస్తుంది. ఇదంతా మాకెందుకు మాష్టారు ఈ గాయత్రీలు అవి. ఈ రోగ నివారణ వద్దు. మేమేదో ఇన్స్టిట్యూషన్‌కి వెళ్ళిపోతాం. అక్కడ వాతావరణం బాగానే ఉంటుంది అక్కడ ఉంటాం. అప్పుడు మాకు గాయత్రీ అక్కర్లేదు కదా అంటే గాయత్రి అక్కడ కూడా ఎందుకు అవసరం వస్తుంది అంటే ఉన్న హెల్త్‌ని కాపాడుకొని దాన్ని ఇంప్రూవ్ చేసుకోవాలి అంటే కూడా గాయత్రి పనికొస్తుంది. ఎలా పనికొస్తుంది, ఏమని పనికొస్తుంది. ఈ సంవత్సరమే, (1995) డిసెంబర్ 7వ తారీఖున హిందూ పేపర్లో పడింది.

## బోస్టన్ మెడికల్ కాన్ఫరెన్స్ నిరూపణలు

ఎయిడ్స్ చాలా గొప్ప ప్రమాదకరమైనటువంటి రోగము అని ప్రపంచం అంతా ఆర్చేస్తోంది. దానికి మందు ఓంకారము అని రాబర్ట్‌సన్ అనేటటువంటి సైంటిస్టు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ డైరక్టర్, బోస్టన్‌లో చెప్పాడు. నా దగ్గర ఆ పేపర్ కటింగ్ ఉంది. చూపిస్తాన్నేను. "ఓం" అనేటటువంటి కేవలం ఆ శబ్దము ఎయిడ్స్ ను నివారించగలుగుతోంది అని నేను కనిపెట్టాను అని బోస్టన్‌లో మెడికల్ కాన్ఫరెన్స్‌లో, సైన్స్ మెడికల్ కాన్ఫరెన్స్‌లో అతను ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. డిశెంబర్ 7వ తారీఖున 1995 హిందూలో పడింది. కేవలము ఎయిడ్స్ మాత్రమే కాదు, ఇంకా 3,4 విచిత్రమైనటువంటివి కూడా ఆయన చెప్పాడు. ఏం చెప్పాడు అయన, ఈ దంపతులకి ఇంక పిల్లలు పుట్టరు అని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్‌లోని డాక్టర్లు నిర్ధారణ చేశారట. అటువంటి దంపతులు ఓంకారం చేశాడు. చేసిన ఆరు నెలలలోపల 40 శాతం మందికి సక్సెస్‌ఫుల్ అయ్యారు. 40 శాతం మందికి, 40 పర్సెంటు, ఎవరు కన్‌ఫర్మ్ చేశారు ఇంఫెర్టిలిటీ, డాక్టర్స్ . వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వాళ్ళే. వీళ్ళకు పిల్లలు పుట్టటానికి అవకాశంలేదు, ఇంఫెర్టిలిటీ అని ఎవరి కవులే చెప్పారో వాళ్ళలో 40 పర్సెంటు మందికి పిల్లలు పుట్టారు. ఆ పేపర్ కటింగ్ నేను చూపిస్తాను. ఎందుకంటే ఇవి రాబర్ట్‌సన్ చెప్పాడు గనుక మనం ఒప్పుకుంటాం. తెల్ల గడ్డం వేసుకుని పాపం కాషాయ బట్టలు వేసుకుని ఎవడైనా అలా వెళ్తూ ఓంకారం చాలా మంచిది అంటే మనం వినం. రాబర్ట్‌సన్‌గారు చెప్పారు గనక మనం వింటాం. కాని ఇంకా ఏం చెప్పాడు అతను మా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కాదది. సమ్ ఆర్గనైజేషన్. అందులో వాళ్ళు ఈ మెడికల్ సర్వీస్ చేస్తూ ఉంటారు. మందులు పంచిపెడుతూ ఉంటారు. రోగ నివారణకి హాస్పిటల్స్ రన్ చేస్తూ ఉంటారు. ఎక్కడెక్కడ అయితే ఈ ప్రేయర్స్ వాళ్ళు స్టార్ట్ చేయించారో అక్కడక్కడ ఈ మందుల బిల్స్ 36శాతం తగ్గింది అని. అంటే కేవలము కొన్ని శబ్దాలు కనక మీరు ఉచ్చారణ చేయటం నేర్చుకోగలిగితే ఈ 3 లక్షణాలు జరుగుతాయి. అందువల్ల భారతీయ అధ్యాత్మికతలో చెప్పబడినటువంటి ప్రేయర్స్, ప్రేయర్స్ కావు. ఔషధం లాగే పని చేస్తాయి అని మేము నమ్మాల్సి వస్తోంది అని బోస్టన్‌లో ఆ ప్రొఫెసరు మొన్న డిక్లేర్ చేశాడు.



## పొరపాట్లు వల్లే క్రొత్త విషయాలు కనిపెట్టబడడం సైన్సులోని తమాషా

### (ఎ) శాకరిన్

నిన్న ఈనాడు పేపర్లో నిన్ననే (28-12-95) ఈనాడులో వాతావరణ కాలుష్య నివారణ కోసము ఒక చిన్న పొరపాటు ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించారు అని న్యూస్ వచ్చింది. రీసెర్చిలో చిన్న పొరబాటు జరిగిందట, వాడు వేసిన హెడ్డింగ్ అది. అసలు సైన్స్‌లో తమాషా ఏంటంటే అనుకున్న దానికంటే పొరపాట్లువల్ల ఎక్కువ విషయాలు కనిపెడతారు సైంటిస్టులు. మీకు సైంటిస్టుల గురించి చాలా విషయాలు తెలియవు. మీరు సైంటిస్టులు చాలా గొప్పవాళ్ళు అని అనుకుంటారు. సైన్స్ లెక్చరర్‌గా నేను చెప్తున్నది ఏమిటి అంటే ఏ సైంటిస్ట్ కూడా ఇది కనిపెడతాను అని చెప్పి కనిపెట్టలేదు. చెప్పి కనిపెట్టలేదు, యాక్సిడెంటల్‌గా కనిపెట్టాడు. అన్నీను. ఒక సైంటిస్ట్ అమెరికాలో తను రీసెర్చి చేస్తూ లెబరేటరీలో చేతులు కడుక్కుని ఇంటికెళ్ళి భోజనం చేస్తున్నాట్ట. విపరీతంగా తియ్యగా ఉందట. ఏంతిన్నా తియ్యగా ఉంటే భార్య మీద ఎగిరాడుట. ఏంటి ఇవాళ పంచదార అంతా వేసేశావా అని. అసలే పంచదార దొరకటంలేదు. రేషను అక్కడుందో లేదో నాకు తెలియదు అదైమున్నచు. అవిదేమో నేనేమి వెయ్యలేదు. నాకు కారంగానే ఉంది. మీరు చెయ్యి బాగా కడుక్కోలేదేమో? చేతికి ఏదైనా అంటుకుని ఉంటుంది అని చెప్తే మళ్ళా సోప్ వేసుకుని చెయ్యి కడుక్కొచ్చి కూర్చున్నాట్ట. మళ్లీ వేరుగా వడ్డించింది. అదీ తియ్యగా ఉందట. కేవలము ఆ సంఘటన వల్ల డయాబిటీస్ వచ్చినటువంటి పేషంట్స్‌కి, పంచదార వెయ్యం మనం, ఆ కాంపౌండ్ వేస్తాం. అతనికి తెలియదు ఆ కాంపౌండ్ ఉందని చేతిలో. అంటుకుందని కూడా అతనికి తెలియదు. అతను కోల్తారు మీద ఏదో ప్రయోగాలు చేస్తున్నాడు. ప్రయోగాలు చేస్తూ ఉంటే ఆ రోజు అది తీపిగా తగిలింది గనుక ఆ తీపి ఎక్కడ నుంచి వచ్చింది అంటే నేనప్పుడు ఆ ప్రయోగం చేస్తూ చెయ్యి కడుక్కున్నాను. చెయ్యికడుక్కున్నాను గనక అక్కడ నుంచి వచ్చుంటుంది అని అది పట్టుకుని ఏదో చేయబోతూ ఇది కనిపెట్టాడు, శాకరిన్.

### (బి) రామన్ ఎఫెక్ట్

మనం ఉదాహరణలు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతీ సైంటిస్ట్ అంతే. మన భారతీయుల్లో రామన్ ఎఫెక్ట్ పేరు మీరు వినుంటారు. రామన్ ఎఫెక్టు కనిపెడుతున్నాను అని అతనికి కూడా తెలియదు. యాక్సిడెంటల్‌గా తను తన

స్నేహితుడికి చెప్పివెళ్తే ఏదో గీత కనిపించింది అతనికి. ఈ గీత ఎక్కడ నుంచి వచ్చింది అంటే నేనేం చేయలేదండి, నేనేం ముట్టుకోలేదండి అని అన్నాడు. ఇంకొకడు అవుతే నువ్వు ఏదో ముట్టుకున్నావురా, పాడు చేశావు ఎక్స్‌పెరిమెంట్ అని చెప్పి దాన్ని ప్రక్కన పడేసి ఉండేవాడు. ఆయన దాన్ని ప్రక్కన పడేయలేదు. నువ్వు నిజంగా ముట్టుకోలేదా అన్నాడు. అవును ముట్టుకోలేదు అన్నాడు. అయితే ఆ గీత ఎక్కడ నుంచి వచ్చింది అని కనిపెట్టడానికి ట్రై చేస్తే రామన్ స్పెక్ట్రమ్ డెవలప్ అయ్యింది. కావాలి అనుకుని వాళ్ళేం చేయలేదు. యాక్సిడెంటల్‌గా జరుగుతాయి. అన్ని రీసెర్చ్‌లు కూడా అంతే. A to Z మీరు ఏ రీసెర్చ్ అయినా చూడండి.

## యాక్సిడెంటల్‌గా కనిపెట్టబడిన కాలుష్యాన్ని నివారించే బ్యాటరీ

నిన్న ఈనాడు పేపర్లో పడిన రీసెర్చ్ తమాషా ఏమిటంటే ఇదివరకు రీసెర్చ్ ఒక సైంటిస్టే చేసేవాడు. ఇప్పుడు ఒక సైంటిస్టే రీసెర్చ్ చేసే కాలం పోయింది. రీసెర్చ్ ఇనిట్యూట్స్ వచ్చాయి. జపాన్‌లో పెట్రోలు వాడడంవల్ల ఈ పొగ అదీ వస్తోంది, అందుచేత ఈ పొగ అదీ రాకుండా ఎలక్ట్రికల్ బ్యాటరీ ఏదైనా తయారు చేస్తే బాగుంటుంది అని అప్పటికే 5.6 ఏళ్ళ బట్టి దీని మీద విశేషమైనటువంటి కృషి జరుగుతోంది. ఒక బ్యాచ్ కూడా కృషిచేస్తోంది. ఆ కృషి చేస్తున్నప్పుడు, ఆ రీసెర్చ్ డైరెక్టరు టైపిడ్ నోటీసెస్ పంపిస్తాడు, ఈ గ్రూప్ ఈ రీసెర్చ్ చెయ్యాలి, ఈ గ్రూప్ ఈ రీసెర్చ్ చెయ్యాలి అని నోటీసెస్ పంపిస్తాడు. ఈ విధంగా పంపిస్తే ఒకసారి కార్బన్‌ప్లేట్ మీద, బ్యాటరీ సెల్ మీద ఎన్.బి. నియోబిడినన్ అనేటటువంటి ఒక మెటల్ ఉంటుంది. దాన్ని పూత పూయండి. పూత పూసి ఎక్స్‌పెరిమెంట్ చెయ్యండి అని సర్క్యులర్ పంపించారు. వీళ్ళు ఎన్.బి.అని చదవలేదు. జపనీస్ వాళ్ళకి కొంచెం ఇంగ్లీషు అంత బాగా రాదు. పాపం వాళ్ళు దాన్ని ఎన్.డి. అని చదివారు. నిరోబియం అని కూడా ఇంకొక మెటల్ ఉంది. ఆ విధంగా వీళ్ళు ఎన్.బి. అని చదవకుండా ఎన్.డి. అని చదివి డైరక్టరు గారు చెప్పారు కదా అని చెప్పి ఆ పూత పూసారు. డైరక్టరు గారు అనుకున్నది ఏంటి అంటే ఎన్.బి. తో పూత పూస్తే ఆ మెటల్‌తో ఏదో 55 పర్సంటు బెటర్ రిజల్ట్స్ వస్తాయి అని. ఈ ఎన్.డి. తో పూత పూస్తే 156 శాతం బెటర్ రిజల్ట్స్ వచ్చాయి వాళ్ళకి. యాక్సిడెంట్, ఎన్.బి. అని టైప్‌లో ఉన్నది. ఎన్.డి. అని చదివారు. సింపుల్ యాక్సిడెంట్. కాని మరి ఆ సైంటిస్ట్ గొప్పతనం ఏమిటి అంటే ఆ వచ్చిన ఫలితాన్ని పట్టుకోగలిగాడు. అందుచేత మీదేం ఉందని మీరు సైంటిస్ట్‌లను కించపర్చకండి. వాళ్ల ఈ తేడాను పట్టుకోగలిగారు కదా!



## అనేక రూపాలుగా ఉపయోగపడే ఒకే శక్తి

ఈ వాతావరణ కాలుష్యం నివారించడానికి మనం అర్జంటుగా ఏదైనా విధానం ఒకటి పట్టుకోగలమా, రెడీమేడ్ స్ట్రక్చర్ ఏదైనా ఉందా అని అడిగితే మనకి కనిపించేడటువంటి రెడీమేడ్ స్ట్రక్చర్, **అసలు భారతీయ సంప్రదాయానికే ఆధారభూతమైనటువంటి రెండే రెండు దొరుకుతాయి మనకి. ఒకటి గాయత్రీమంత్రము,** రెండవది యజ్ఞవిధానము. మనం చదువుకునేటటువంటి సైన్సులో మొత్తము ఈ ఎనర్జీ ఉంది. శక్తి, ఒకటే ఉంది. ఎలక్ట్రో మేగ్నటిక్ రేడియేషన్. ఆ శక్తి ఇన్ని రూపాలు దాలుస్తుంది అని సైంటిస్టులు చెప్తున్నారు. లైట్ అయినా, హీట్ అయినా, సౌండ్ అయినా మాగ్నటిజం అయినా, మీ ఇష్టం మీరేదైనా పేరు పెట్టుకోండి. అంతటా ఒకే శక్తి ఉంది. ఆ ఒకటే శక్తిని అనేక రూపాలుగా మనం మార్చుకుంటున్నాము. ఉదాహరణకి ఇప్పుడు ఇక్కడ ఎలక్ట్రిక్ పవర్ ఉంది. ఇక్కడ టేప్ చేస్తోంది. అక్కడ చల్లటి నీళ్లు ఇస్తోంది. ఇక్కడ గాలి ఇస్తోంది. శక్తి ఒకటే అయినప్పటికీ కూడా మీరు రకరకాలుగా ఉపయోగించుకోగలుగుతున్నారు.ఇన్ని రకరకాలుగా ఉపయోగించుకోగలుగుతున్నప్పటికీ ఆ శక్తి ఒకటే.

## ఎనర్జీ క్రైసిస్‌తో సూర్యుని వైపు తిరిగిన ప్రపంచపు దృష్టి

ఇప్పుడు సైంటిస్ట్‌ల దృష్టి అంతా ఎక్కడుందో మీకు తెలుసా? ఎక్కడ? ఎనర్జీ క్రైసిస్ వచ్చేసింది. మీకు ఇప్పటి నుంచే పవర్ కట్ అంటున్నారు. టేప్ రికార్డర్ పెట్టుకోండి మీరు, ఫ్రిజ్ పెట్టుకోండి, టి.వి. పెట్టుకోండి, ఏవైనా పెట్టుకోండి. ఏమీ లాభం లేదు. పవర్ కట్. అటు ఫ్రిజ్ పనిచేయదు, ఇటు టేప్ రికార్డర్ పనిచేయదు, ఏవి మీకు పని చేయవు. మేము పొరుగు రాష్ట్రాలనుంచి తీసుకు రావటానికి ట్రై చేస్తున్నాం. వాళ్ళకి మాత్రం ఎక్కడ నుంచి వస్తుంది? వాళ్ళు పొరుగు రాష్ట్రాలకి వెళ్ళాలి. వాళ్ళకు ఎక్కడ నుంచి వస్తుంది? వాళ్ళ పొరుగు రాష్ట్రాలకి వెళ్ళాలి. చివరకి ఎక్కడకి, అంతేలేరది. ఈ ఎనర్జీ క్రైసిస్ ఇప్పుడు కాకపోతే రేపైనా తీర్చలేము. మీరు పెట్రోలు బంకు దగ్గరికి వెళ్తే ఎంత పెద్ద హోల్డింగ్ పెడతాడో. అంత పెద్ద హోల్డింగు మీద ఒక చిన్న బొట్టు వేస్తాడు, పెట్రోలు బొట్టు. ఆ బొట్టును ఇవాళ రక్షించుకుంటే ఫర్వాలేదు. లేకపోతే రేపటి నుంచి కాలినడకన మీరు వెళ్ళాల్సిందే తప్ప మీకు లాభంలేదు అని వ్రాస్తున్నారు. అంటే ఏం చెప్తున్నారు. ప్రపంచమంతా ఏక కంఠంతో చెప్పేది ఏమిటి అంటే మనం చాలా ముందుకొచ్చేశాం సివిలైజేషన్‌లో. చాలా చాలా అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లో ఉన్నాం. మనం ఇంత అడ్వాన్స్‌డ్ స్టేజిలో ఉన్నా మీరు

ఆధారపడవలసినది ఏమిటి అంటే. మళ్ళా మీ రెండు కాళ్ళమీదే. అంతే. అంతే గదా మరి, పెట్రోలు అదీ లేకపోతే మీరు చేసేది ఏముంది? మీరు మారుతీ కారో లేకపోతే ఇంకో సూపర్, సూపర్ ఎలక్ట్రిక్ పవర్ బ్యాటరీ ఇందాక నేను చెప్పాను కదా, జపాన్‌లో కనిపెట్టారు, ఉంటుంది. కాని ఏం లాభం ఆ పవర్ లేకపోతే? ఆ ఎలక్ట్రికల్ పవర్ లేకపోతే? అంచేత ఇప్పుడు మొత్తం ప్రపంచం దృష్టి ఎక్కడ ఉంది అంటే ఒక శక్తి అనంతకాలం నుంచి తరగిపోకుండా ఉంది. అనంతకాలం వరకూ ఆ శక్తి తరగిపోదు. మన కంటి ముందు కనిపిస్తోంది కదా సూర్యుడి యొక్క శక్తి. గ్యారంటీ అది. అనంతకాలం నుంచి ఆయన అక్కడే ఉన్నాడు. కనీసం వాళ్ళ కాలిక్యులేషన్ ప్రకారం కొన్ని మిలియన్ సంవత్సరాలు అంటే కొన్ని కోట్ల సంవత్సరాల వరకు ఆ సూర్యుడి యొక్క శక్తి తరగదు. అది అలా నిరంతరం వర్షిస్తూనే ఉంటుంది.

## సౌరశక్తిని ఉపయోగించుకోవడానికి రీసెర్చి

మీరు అడిగినా అడక్కపోయినా పృథ్వి మీదకు ఆ శక్తి అలా వస్తూనే ఉంటుంది. మనం ఏం చేయలేక పోతున్నాము అంటే ఆ సూర్యుడి యొక్క శక్తిని ఉపయోగించుకోలేక పోతున్నాం. సోలార్ ఎనర్జీని సౌరశక్తిని మనం ఏ విధంగానైనా ఉపయోగించుకోగలమా అన్నది ఇప్పుడున్న ప్రశ్న. ఆశ్చర్యం ఏమిట అంటే సైన్స్‌లో కనిపెట్టడానికి మనం చేసేదాన్ని ఏమంటాం రీసెర్చి, అంటే అర్థం ఏమిటి? ఎగైన్ సెర్చింగ్. ఆ పేరులోనే ఉంది. అందుకని మీరు చెప్తారని ఆగాను నేను. రీసెర్చి చేస్తాం మనం. రీసెర్చి చేయడం అంటే అర్థం ఏమిటి? అక్కడే ఉంది. మళ్ళా మీరు వెదుకు తున్నారు. మళ్ళా రీసెర్చి చేయాలిప్పుడు. దేని మీద, సోలార్ ఎనర్జి మీద. అంటే అర్థం ఏమిటి? సోలార్ ఎనర్జీ ఎలాగ ఉపయోగించుకోవాలో ఉంది అక్కడ. మీరు ఏం చేయబోతున్నారు? రీసెర్చి చేయబోతున్నారు. మళ్ళా వెతక బోతున్నారు. మళ్ళా వెదకబోవటం, ఆ మాట ఎందుకు వాడతారు సైంటిష్టులు కూడా? మీకు సోలార్ ఎనర్జీ ఉపయోగించుకునే విధానం లేదుగా ఇక్కడ, ఉందా? తెలిస్తే హాయిగా ఉపయోగించుకుందుం కదా.

## రీసెర్చి - తిరిగి వెదకడం

ఆ రీసెర్చి అనే పదం ఎందుకు వాడాల్సి వస్తుందో కనక మనం అర్థం చేసుకోగలిగితే అనేక మన సమస్యలకి మన దగ్గిరే మన ఇంటి వెనకాతలే పరిష్కారం దొరుకుతుంది. ఎక్కడికీ వెళ్ళక్కర్లేదు మనం. ఆ ఇంటి వెనకాతలే



దొరికేటటువంటి పరిష్కారము మన వెనకాతల ఉంటే పట్టుకోం. పెరటి చెట్టు వైద్యానికి పనికిరాదు. ఎక్కడికో వెళ్ళాలి. మామూలుగా ప్రొద్దున్నే నడచి, మొన్న ఆయనెవరో భాగవతం గురించి చెప్పినాయన సుందర చైతన్యానందస్వామి. ఆయన టి.వి. చూశాట్ట. మా గుంటూరులో ఆయన భాగవతం గురించి చెప్తూ ఎప్పుడో ఒకసారి నేను టి.వి. చూస్తూ ఉంటే ఎక్సర్‌సైజెస్ వస్తున్నాయి. యోగిక్ ఎక్సర్‌సైజెస్, చేతులు ఇలా అంటం, చేతులు ఇలా అంటం, చేతులు ఇలా అంటం, ఇలా అంటే చాలా రోగాలు తగ్గిపోతాయి అని. పూర్వకాలంలో ధాన్యం దంచేవాళ్ళం మనం. అప్పుడు చేసేది అదే కదా! ఆ దంచటం నుంచి రీసెర్చి అన్నమాట. రోకలి లేకుండా దంచేటప్పుడు ఎలా చేస్తామో అలా చేస్తాము. అదీ ఎక్సర్‌సైజ్. అంటే ఆయన యశోదకృష్ణుల గురించి చెప్తూ యశోద పాలు చిలుకుతోంది అని చెప్తూ ఆవిడ ఈ ఎక్సర్‌సైజ్ చేసింది అప్పుడు అని రీసెర్చి అన్నమాట. అంచేత ఈ రీసెర్చిలో సూర్యకిరణాలను మనం ఉపయోగించుకోవటానికి ఎక్కడైనా మనకి తెలియని విషయాలు చెప్పబడి ఉంటే సైంటిస్టులు కనిపెట్టడానికి ముందే మనమే కనిపెట్టెయ్యొచ్చేమో అన్నది నా కోరిక. లేకపోతే మా గురువుగారి కోరిక.

## ప్రపంచంలో భారతదేశ గౌరవానికి గల కారణం యోగవిద్యే

ఈనాడున్న పరిస్థితుల్లో కూడ భారతదేశానికి ప్రపంచమంతటా ఇంత గౌరవం ఉండటానికి కారణం ఏంటి అంటే యోగము అనేటటువంటి ఒక పదం మనం చాలా బాగా ఉపయోగించగలం. ఈ యోగము అనే పదం వెనకాతల అమెరికాలో ఎంత పిచ్చి ఉందంటే ఒక పుస్తకం 15 మిలియన్ల కాపీలు అమ్ముడయిందట. అది నిజంగా జరిగిందో లేదో నాకు తెలీదు. యోగ అనే పదానికి అమెరికాలో ఉన్నటువంట మేడ్. ఆ పిచ్చి ఎంతుందంటే యోగ అనే పేరుంటే చాలు వాళ్ళకి, ఒక వ్యక్తి భారతదేశం నుంచి వెళ్ళి ది యోగా ఆఫ్ ది రైట్ హేండ్ పాల్ అని ఒక పుస్తకం వ్రాశాట్ట. అంటే కుడి చేయి పైకెత్తేటటువంటి యోగము అని ఒక బుక్కు వ్రాశాట్ట. ఆ బుక్కుపైన ఆ యోగి బొమ్మ ఉంది. ఎప్పుడూ కుడిచేయి పైకి ఎత్తితే చాలా ఆరోగ్యం అని ఆ యోగి చెప్తారట. ఇప్పటికి 15 మిలియన్ల కాపీలు అమ్ముడయ్యాయి. మెల్లిగా అదే యోగి క్రొత్త యోగం కనిపెట్టాడట. మీరు చెప్పగలరా అతను ఏం కనిపెట్టాడో? ది యోగ ఆఫ్ ది లెఫ్ట్ హేండ్ ఆఫ్ లిఫ్టమెంట్. అదొక 15 మిలియన్ల కాపీలు అమ్ముడయిందట. అది నిజంగా జరిగిందో లేదో నాకు తెలీదు కాని, యోగ అనే పదం వెనకాతల అంత గొప్పతనం ఉంది.

## అబద్ధాన్ని సైతం నిజం చేస్తున్న భగవద్గీత

మన భారతదేశంలో ఇంకొక పేరు వెనకాతల అంత గొప్పతనం ఉంది. అంత కంటే ఎక్కువ గొప్పతనం ఉంది. ఒక గదిలో ఒక జడ్జి ఉంటాడు. రెండువైపులా ప్లీడర్లు ఉంటారు. సాక్షుల్ని ప్రవేశ పెడుతూ ఉంటారు. ఆ సాక్షులు ఏం చేస్తారు? ఒక పుస్తకం ఉంటుంది. ఆ పుస్తకం లోపల ఏమి ఉంటుందో మనకు తెలియదు. తెల్ల అట్టవేసి ఉంటుంది. ఆ పుస్తకం మీద చేయి పెడతాడు. దీని సాక్షిగా నేను చెప్పింది నిజమే అంటాడు. అటు జడ్జికి తెలుసు, ఇటు లాయరుకు తెలుసు. చెప్పేవాడికి తెలుసు నేను చెప్పేది నిజం కాదు అని. కదా! అందరికీ తెలుసు అది. కాని వారు ఆ తెల్ల అట్ట వేసిన దాని మీద ఏమని చేయ పెడుతున్నాడు, నేను చెప్పినది నిజమే అంటున్నాడు. మనం ఏమంటున్నాం ఒప్పేసుకుంటున్నాం. తెలుసా ఆ పుస్తకం ఏమిటా ? భగవద్గీత. చాలా మంది నన్ను అడుగుతారు యోగా గురించి, ఈ రైటు హేండు, లెఫ్ట హేండు అంటే నేను ఎలా నమ్మేది రామకృష్ణ మేము అలాగ నమ్మం అంత పిచ్చివాళ్ళు ఎవరూ ఉండరు అని. కోర్టులో మీ కళ్ళ ముందు జరుగుతోందయ్యా. నేను ఆ పుస్తకం మీద చేయిపెట్టి నిజమే చెబుతున్నాను అంటే అది అబద్ధం అని తెలిసినా కూడా మీరు ఎందుకు నిజమే అని ఒప్పుకున్నారు? కళ్ళముందు జరుగుతోంది కదా! ఏమిటా గొప్పతనం, ఆ పుస్తకంలో ఉన్నటువంటి గొప్పతనం? యోగా అనే పేరులో ఎలా గొప్పతనం ఉందో, ఏం చెప్పినా అది యోగా అనేసరికి ఎలాగయితే అది విపరీతమైన ప్రచారంలోకి వస్తోందో, మీరు అబద్ధం చెప్పినా సరే నిజమే అని ఒప్పుకుంటున్నారు. ఎక్కడ ఉంది. ఆ పేరులో ఉంది, గీత అనేటటువంటి పేరులో ఉంది.

## భగవద్గీతలో సూర్యకిరణ విజ్ఞానం

భగవద్గీత మనం చాలా సార్లు చదువుతాం. కాని అది సూర్య విజ్ఞానం గురించి చెబుతుందేమో అనేటటువంటి ఆలోచన మనకు రాదు. నేను రెండు, మూడు శ్లోకాలు చెబుతాను చూడండి. అది ఇదే చెబుతుందేమో అని నా అనుమానం. ఈ సూర్యకిరణాల గురించి గీతలో ఏమైనా చెప్పబడి ఉన్నాయా అని ఒకసారి ఉత్తినే ఆ యాంగిల్లో పేజీలు త్రిప్పుతూ ఉంటే మీకు కొన్ని మాటలు కనిపిస్తాయి అక్కడ. ఆ మాటల్ని మనం ఒక దానితో ఒకటి కలుపుకుంటే ఏమౌతుందో చూద్దాం. పదవ అధ్యాయంలో ఛందస్సులో గాయత్రీ ఛందస్సు నేను అంటాడు. ఫస్ట హింట్ అక్కడ చెప్తాడు. ఏంటక్కడ చెబుతాడు 10వ అధ్యాయంలో భగవద్గీతలో, ప్రకృతిలో



ఉండేటటువంటి మీరు ఒకటి గుర్తుంచుకోండి. గాయత్రీ అనేది ప్రకృతి గురించి చెప్తాం. ఎప్పుడు యోగము కాని, సైన్సు కాని పుస్తకాల్లో ఉండదు. ప్రకృతిలో ఉంటుంది. పుస్తకాలలో దాన్ని ఎలా ఉపయోగించుకుంటామో చెప్తాం. కాంతి అనే పుస్తకం చదువుతూ ఉంటాడు. లైట్ పోతుంది. పుస్తకం ఏం చదువుతున్నాడు "లైట్". లైట్ పోయింది. కనిపిస్తుందా వాడికి? మనం చేసే తప్పు ఏమిటంటే ప్రకృతిలో చూడం. గాయత్రిని మీరు ఇళ్ళల్లో చూడకండి. గాయత్రిని పుస్తకాల్లో చూడకండి. గాయత్రిని కాగితాల్లో చూడకండి. ప్రకృతిలో చూడండి. అది చేస్తే మీకే తెలుస్తుంది. అందుకని అది. మనం ఎక్కడ తప్పు చేస్తాం అంటే ఆధ్యాత్మిక జగత్తులో అంటే ఇది గుర్తుంచుకోండి. లైటుపుస్తకంలో లైటు లేదు. లైటు గురించి పుస్తకంలో ఉంది. ఫిజిక్స్ పుస్తకంలో లైటు గురించి చదువుతున్నాడు వాడు. కరెంటు పోయింది. వాడికి కనిపించదు. పుస్తకమే కనిపించదు వాడికి. కాని లైటు గురించి అవగాహన వస్తే ఆ పుస్తకాన్ని ఉపయోగించుకునే కాంతి తెచ్చుకోవచ్చు మనం. అంచేత ఎలాంటి నియమాలు ఉపయోగించుకుంటే మన జీవితాలు బాగు పడతాయో అన్నది యోగం నేర్పుతుంది తప్ప ఆ పుస్తకాల్ని మాత్రం పట్టుకుని మేం పారాయణం చేసేసాం.మేం భగవద్గీత పారాయణం చేసేస్తున్నాం. గాయత్రీ మంత్రాన్ని జపం చేసేస్తున్నాం అంటే ఫలితాలు రాకపోవడానికి కారణం అది. మీరు బయట చూడకండి. బాహ్య జగత్తులో దాని ఈ రిజల్ట్స్ ఎలా వస్తాయి, ఆ సూర్యశక్తిని ఎలా ఉపయోగించుకోవాలి అనేది భగవద్గీతలో ఎక్కడయినా ఉందా అని ఆలోచిస్తే మనకు దొరికే చిన్న చిన్న ముక్కల్లో ఎంత రహస్యం ఉందో చూడండి. గాయత్రీ ఛందస్సును నేనే అన్నాడు. ఈ గాయత్రీ ఛందస్సును నేనే అన్న తరువాత ఏమన్నాడు "యజ్ఞాలలో జప యజ్ఞం" నేనే అన్నాడు. యజ్ఞము అంటే మామూలుగా మనం ఏమనుకుంటాం.త ఏవో కాస్త సమిధలు తీసుకువచ్చి, వెలిగించి కాస్త అగ్ని రాజింపజేసి స్వాహ అని మనం ఆహుతులు వేస్తే యజ్ఞ ం అంటున్నాం.కాని శ్రీకృష్ణుడు లాంటి వ్యక్తి, మామూలు వ్యక్తి కాదు ఆ మాట అన్నది. ఏమంటాడు? యజ్ఞాలలో జపం చేయటం నేను అన్నాడు. అంటే జపం చేయటం కూడా ఒక యజ్ఞమే అనే కదా అతని ఉద్దేశ్యం. ఒక లైన్ మనకు దొరికింది. గాయత్రీ మంత్రము నేనే అన్నాడు. జప యజ్ఞము నేనే అన్నాడు. ఈ గాయత్రీమంత్రము. ఈ జప యజ్ఞము నేనే అన్న తరువాత ఇంకొక మాట అన్నాడు. "ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహ మవ్యయం. ఈ యోగము, ఇందాక నేను చెప్పాను కదా యోగము అనేటటువంటి ఈ పదము భారతీయుల్ల యొక్క హక్కు. ఆ ఒక్క

పదాన్ని మనం పేటెంట్ చేసేసుకుని ఉంటే అసలు మన దారిద్ర్యం తీరిపోయి ఉండేది. యోగము అనే పదము ఇండియాలోనే తప్ప ఇంక ఎవడూ ఉపయోగించుకోవడానికి వీలు లేదు అనే ఒక పేటెంట్ రైట్ మనకి ఉంటే ఆ యోగము అనే పదం మీద, ఆ యోగా అనే పదం మీద, అమెరికా నుంచి కొన్ని కోట్ల డాలర్లు మనకు ఊరుస్తూ ఉండేవి. యోగము అనే పదం మాదే అని మనం రైట్ పెట్టుకోలేదు. "ఇమం వివస్వతే యోగం ప్రోక్తవాన్ అహమవ్యయం," ఈ యోగాన్ని, అవ్యయమైనటువంటి ఈ యోగాన్ని అంటే నాశనము లేనటువంటి ఈ యోగాన్ని మొట్టమొదట సూర్యుడికి చెప్పాను అంటాడు. "సోలార్ ఎనర్జీ" ఫండమెంటల్ బేసిస్ ఆఫ్ ద ఆల్ ఎనర్జీ' భగవద్గీతలో డైరెక్ట్‌గా చెబుతాడు. మూడు పదాలు చూడండి. ఆ మూడు పదాలు ఎలా లింక్ అప్ అవుతాయో చూడండి. మన సమస్యలకు పరిష్కార మార్గం ఎలా దొరుకుతుందో అర్థం అవుతుంది.

## కంప్యూటర్ యుగపు విచిత్ర వ్యాధి ఎయిక్స్ (AICS)

నేను మొత్తం మూడు పాయింట్స్ చెబుతాను. మొట్టమొదట నేను చెప్పింది ఏమిటి అంటే వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగి పోయింది. కాలుష్యాలు ఎలాంటివి పెరుగుతాయో దానిని బట్టి రోగాలు వస్తూ ఉంటాయి. అంటే మన సివిలైజేషన్ మారుతూ ఉంటే రోగాలు మారుతూ ఉంటాయి. 'డెవిడ్ హ్యూం' అనేటటువంటి శాస్త్రజ్ఞుడు, 'డేవిడ్ హ్యూం' ఎవరంటారేమో నోబుల్ ప్రైజ్ గెలుచుకుని ఈనాడు జీవించి ఉన్నటువంటి ఫిజిసిస్ట్. ఇంకా బ్రతికే ఉన్నాడు అతను. అతని మాటల్లో చెప్పాలి అంటే రాబోయేటటువంటి కాలంలో కేన్సర్ మహా వ్యాధి కాదు, ఎయిక్స్ అనేటటువంటి విచిత్రమైనటువంటి రోగం వస్తుంది అని ప్రెడిక్ట్ చేస్తున్నారు వాడు. ఎయిడ్స్ కాదు ఎయిక్స్ అది చెప్పాను నేను వీళ్ళకు ఇందాక. ఎయిడ్స్ అని చెప్పలేదు నేను. ఏం చెప్పాను అంటే సమాజాలు మారుతూ ఉంటే, సమాజం యొక్క స్థితిగతులు మారుతూ ఉంటే వచ్చేటటువంటి రోగాల క్వాలిటీ కూడా మారుతూ ఉంటుంది. ఇది వరకు టి.బి. చాలా భయంకరమైన రోగం అన్నారు. ఇప్పుడు ఎయిడ్స్ అన్నది క్రొత్తగా వచ్చింది. సైంటిస్టుల ప్రకారము ఇదే విధంగా మన కల్చరు కొనసాగుతూ ఉంటే కొత్త రోగం ఒకటి ఎయిక్స్ అని వస్తుంది అని వాళ్ళు ప్రెడిక్ట్ చేస్తున్నారు. ఆ ఎయిక్స్ రోగలక్షణాలు తెలుసుకుని మళ్ళా భగవద్గీతలోకి వద్దాం. ఈ రోగానికి కారణం వాళ్ల ఏమి చెబుతారు అంటే కంప్యూటర్ టెర్మినాలజీ ఇప్పుడు డెవలప్ అవుతోందిగదా! కంప్యూటర్, కంప్యూటర్, కంప్యూటర్. మన పిల్లవాడికి కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో సీటు వస్తే, మా



పిల్లవాడు కంప్యూటర్ ఇంజనీర్ అని గొప్పగా చెప్పుకునే రోజులివి. కాని ఈ కంప్యూటర్ టెక్నాలజీ డెవలప్ అవటం వలన వచ్చే రోగం గురించి సైంటిస్టులు ఏం చెబుతున్నారు అంటే మనిషి నడుస్తూ నడుస్తూ నడుస్తూ వాడెవరో మర్చిపోతాడు. నడకలో వాడినివాడు మర్చిపోతాడు. ఇది నేను కాదు చెప్పేది, 20 మంది సైంటిస్టులు కలిపి చెబుతున్నారు. ద ఫ్యూచర్ అనే ఒక పుస్తకం వ్రాసారు. 5 వేల డాలర్లు ఆ పుస్తకం ఖరీదు. 'ది ఫ్యూచర్' భవిష్యత్తు ఎలా ఉంటుంది అని 20 మంది ప్రజంట్ చేశారు. సైంటిస్టులు అంటే 'సోషియాలజిస్ట్స్', 'ఆంత్రపాలజిస్ట్స్'. ఫిజిసిస్ట్స్ అందరూ సైంటిస్టులే. అందరూ కలిసి వ్రాసిన పుస్తకంలో ఏం వ్రాశారు వాళ్ళు. ఎక్స్ట్రాపొలేట్ చేశారు, రోగాలు ఎలాగుంటాయి, జీవించటం ఎలా ఉంటుంది, ఆరోగ్య పరిస్థితులు ఎలా ఉంటాయి, మనుష్యుల జీవిత విధానం ఎలా ఉంటుంది, అన్నీ నెగిటివ్స్ ఏం రాలేదు వాళ్ళు. కొన్ని పాజిటివ్స్ గూడా వ్రాసారు. అవీ చెప్తాను నేను మీకు. ఎయిక్స్ అనేటటువంటి రోగంలో ఏమవుతుందని చెప్పాడు నడుస్తూ నడుస్తూ నడుస్తూ మనిషి మర్చిపోతాడు. వాడెవడో మర్చిపోతాడు. ఎక్కడున్నాడో మర్చిపోతాడు. ఇంక వాడి పరిస్థితి ఊహించుకోండి. వాడేం చెప్పలేడు. కాని మన తెలుగువాళ్ళు చాలా గొప్పవాళ్ళు. దానికి మందు కనిపెట్టారు. తలమీద దెబ్బ తగులుతే చాలు అన్నారు. కాని అంత సింపుల్‌గా ప్రకృతిలో సొల్యూషన్స్ రావు. ఎందుకో హీరో మర్చిపోతాడు. ఎప్పుడు టైంకి గుర్తురావాలో అప్పుడు సడన్‌గా ఏమౌతుంది, తల మీద దెబ్బ తగులుతుంది వాడికి. గుర్తొచ్చేస్తుంది. అంత సింపుల్‌గా ఎయిక్స్ రోగం నివారణ అవదు.

## సూర్యుని ద్వారా వస్తున్న సుఖ శాంతుల్ని అందించే యోగవిద్య

అంచేత ఇమం వివస్వతే యోగం. ఈ యోగాన్ని ఈ విధమైన భయంకరమైనటువంటి పరిస్థితులు రాకుండా ఉండటానికి నేను మొట్ట మొదటే ఈ యోగాన్ని సూర్యుడికి చెప్పాను. సకాలేనేహ మహతా యోగోనష్ట పరన్తప. కాని కాల గర్భంలో మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా ఆ యోగం నశించి పోయింది. ఈ యోగము నశించిపోయిన తరువాత మళ్ళా ఆయనే చెప్తాడు. యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారతః మళ్ళా ఎప్పుడెప్పుడు ఇలాంటి పరిస్థితులు ఏర్పడతాయో మళ్ళా మళ్ళా నేను తిరిగి వచ్చి అవతారం దాల్చి ఆ పరిస్థితుల నుంచి రక్షిస్తాను. "ద సైక్లిక్ ప్రాసెస్ గోస్ ఆన్" అందుకోసమే దీన్ని రీసెర్చ్ అంటాం. రీసెర్చ్ అంటే మళ్ళా కనిపెట్టం. క్రొత్తగా కనిపెట్టేదేం లేదు. ప్రతీ సమస్యకి ఎక్కడో అక్కడ వెనకాతల సొల్యూషన్ ఉంటుంది. ఆ సొల్యూషన్ వెనకాతలకి వెళ్లి వెళ్ళి వెళ్ళి

మనం ఎక్కడికి వెళ్ళగలం? మాగ్జిమమ్ మనం ఎక్కడికి వెళ్ళగలం అంటే వేదాల వరకూ వెళ్ళగలం. వేదాలలో కూడా గాయత్రీ మంత్రానికి చాలా ప్రాముఖ్యత ఇస్తూ ఏమని చెప్పబడి ఉంది అని చెప్తూ మళ్ళా భగవద్గీతలోకి వస్తే చాతుర్ వర్ణ్యం మయా సృష్ట్యాగుణ కర్మ విభాగశః ఇక్కడ నుంచి గాయత్రీ మంత్రం మనం మన నిజజీవితంలో ఉపయోగించు కుంటాం. భగవద్గీతలో ఎలా చెప్పాడో చూడండి. నాలుగు రకాలైనటువంటి వర్ణాలను నేను గుర్తించాను అన్నాడు. ఇప్పుడు మనం వర్ణాలు అంటే ఏమనుకుంటున్నాం, బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు ఇంకా అవేవో పెట్టుకుని, ముఠావాదం వచ్చేసి నానా గందరగోళం పడిపోతున్నాం. కాని అక్కడ ఏ సందర్భంలో ఎక్కడ్నుంచి శ్రీకృష్ణుడు ఆ మాట వాడాడో మనం పట్టించుకోము. వాటిని సందర్భ రహితంగా లాక్కొచ్చి గందరగోళం పడుతున్నాం తప్ప. శ్రీకృష్ణుడు చెప్పింది ఏమిటి? ఈ యోగాన్ని నేను మొట్టమొదట సూర్యుడికి చెప్పాను. అంచేత ఈ యోగము వల్ల ఆనందంగాను, సుఖంగాను జీవించగలిగేటటువంటి యోగము ఎటువంటి ఎనర్జీ క్రైసిస్ లేకుండా సూర్యుడి నుంచి వస్తోంది.

## సూర్యకిరణాలపై న్యూటన్, కృష్ణ యజుర్వేదం

సూర్యుడి నుంచి ఏమి వస్తాయి? కిరణాలు వస్తాయి. సూర్యుడు యొక్క కిరణాలు వస్తాయి. ఈ సూర్యుడు యొక్క కిరణాలలో 7 రంగులు ఉంటాయి. ఫిజిక్స్ పుస్తకాల్లో ఏమని వ్రాస్తారు? న్యూటన్ చెప్పాడు అని వ్రాస్తారు. న్యూటన్ చెప్పాడు మేమూ అదే చెప్తాం. ప్రిన్సిపియా అనేటటువంటి పుస్తకం 1650 -70 మధ్యన న్యూటన్ స్వయంగా వ్రాసాడు. అది నేను బెనారస్ హిందూ యూనివర్సిటీలో ఫిజికల్ కెమిస్ట్రీలో రీసెర్చ్ చేస్తున్నప్పుడు చూసాను. లైబ్రరీలో ఉందది. కాపీ తీసి చూస్తే న్యూటన్ చెప్పింది ఏమిటి అంటే సూర్యుడి యొక్క కిరణాలలో 5 రంగులే ఉంటాయి అని చెప్పాడు ముందు. తరువాత ఫుట్ నోట్ అని ఒకటి వేసుంది. తరువాత ఎక్స్‌పరిమెంటులో 7 రంగులు ఉంటాయి అని నేను తెలుసుకున్నాను. స్పెక్ట్రమ్ అని చెప్పి. సరే VIBGYOR - మనందరికీ తెలుసున్నదే. అంచేత స్కూల్లోను, కాలెజెస్‌లోను మనం ఏమి చెబుతాము అంటే సూర్యుడి యొక్క కిరణము 7 రంగులుగా విభజింప బడుతుంది అని కనిపెట్టినటువంటి శాస్త్రజ్ఞుడు న్యూటన్ అని చెబుతాము. కృష్ణ యజుర్వేదంలో ఒక మంత్రం ఉంది. వేదాలు ఎవరూ చదవకూడదు, చాలా ప్రమాదం. ఆ ప్రమాదకరమైన పుస్తకం ప్రమాదవశాస్తూ నేను తీసాను. ప్రమాదవశాస్తూ ఆ పేజీ వచ్చింది. ఇందాక నేను చెప్పానే అన్నీ



ప్రమాదవశాస్తూ జరుగుతాయి సైన్సులో అని. అక్కడ ఏమని వ్రాసుంది, బాల గంగాధర్ తిలక్ మీకు పొలిటికల్ లీడర్‌గానే తెలుసు. కాని ఆయన చాలా గొప్ప మేథమెటీషియను, ఎస్ట్రాలజరు కూడా. ఆ యాస్పెక్ట్ మీకు తెలియదేమో! ఆయన వేదాల యొక్క కాలగణన చేసి కనీసము వేదాలు 90 వేల సంవత్సరాలు క్రిందట వ్రాసినటువంటివి అని తెలియజేసాడు. అందులో వ్రాసున్నటువంటి ఒక శ్లోకం నేను మీకు చూపిస్తాను. సూర్యుడి యొక్క కిరణము నీటి బిందువులోంచి వెళితే, ప్రిజమ్ అని కూడా అనలేదు. వాళ్ళకి తెలుసు నీటి బిందువులోంచి వెళితే ఏమౌతుందో. ఆకాశంలో 7 రంగులు అయినటువంటి ధనుస్సు ఏర్పడుతుంది. ఈ ఏడు రంగులూ ఏడు మహారోగాలను నివారించటానికి ఉపయోగ పడతాయి కనుక మేము వాటికి ఆ పేరు పెట్టాము అన్నారు. న్యూటన్ 7 రంగుల గురించే చెప్పాడు తప్ప, ఆ ఏడు రంగులూ 7 మహారోగాలను నివారించటానికి ఎలా ఉపయోగపడతాయో చెప్పలేదు. ఇంకా ఇప్పటికీ సైంటిస్టులకు తెలియలేదు. కాని మన ఋషులు 90 వేల సంవత్సరాల క్రిందటే సూర్యకిరణాలు నీటి బిందువులోంచి వెళ్తే ప్రకృతిలో ఇంద్రధనుస్సు ఏర్పడుతుంది అని స్పష్టంగా వ్రాయగలిగారు. అందుకే రీసెర్చి అంటాను. క్రొత్తదేం మనం కనిపెట్టం. అంచేత ఏ సైంటిస్టో మనకి చెప్పకపోయినా, విదేశీయుడెవడో మనకు చెప్తే మేము ముందుకు వెళతాము అనకుండా మన వేదాలలో వెతుక్కుని మనమే ముందుకు వెళ్ళొచ్చు కదా! ఆ వేదాలలోనే మనకు అనేక కొత్త పాయింట్స్ దొరుకుతాయి కదా! అందుకే ఇవన్నీ నేను చెబుతున్నాను.

## ఏడు రంగులలో నాలుగు గుణకర్మల్ని నిర్ణయిస్తాయి

సూర్య కిరణాలను మనం అర్థం చేసుకోవాలి అంటే ఇమం వివస్వతే యోగం ప్రోక్తవాన్ అహమవ్యయం. కిరణాలు క్రిందికి దిగి వస్తున్నాయి. ఆ కిరణాలు దిగి రావటం వల్ల మానవ జాతిలో నాలుగు రకాలైనటువంటి గుణకర్మలు ఏర్పడతాయి అని చెబుతాడు. వర్ణములు అనగా రంగులు. సూర్యకిరణాలలో ఉన్నటువంటి ఏడు రంగులలో నాలుగు రంగులు గుణకర్మలను నిర్ణయిస్తాయి. ఆ గుణ కర్మలను నిర్ణయించటాన్నిబట్టే ఎవరిలో ఏ రంగు ఉన్నదో మనము తెలుసుకోగలము అన్నాడు. "గుణకర్మ విభాగశః" ఇప్పుడు ఏమంటున్నాం మనం? ఆ రంగులు పోయాయి. అన్నీ పోయాయి ఆ రంగుల వెనకాతల ఉన్నటువంటి షెల్ మిగిలిపోయింది. ఆ ప్రమాదం జరిగింది. అంత కంటే ఇంకేం లేదు. మళ్ళా మనం కాస్త జాగ్రత్తగా భగవద్గీతను అర్థంచేసుకోవాలి.

## సూర్యకిరణాలను ఉపయోగించుకోవటానికి గాయత్రీమంత్రము

భగవద్గీతను అర్థం చేసుకోవాలి అంటే భగవద్గీతలోనే ఇంకొకటి చెప్పాడు. ఛందస్సులో గాయత్రిని నేనే. యజ్ఞములలో జపయజ్ఞమును నేనే. ఈ రెండూ కలిపి ఏమౌతుంది, గాయత్రీ జపయజ్ఞము. అందులోనే ఉంది ఫార్ములా. మనం కలపక పోతే ఎవరేం చేస్తారు? నాకు అది చెప్పలేదు సార్ అంటే, వాడు చెప్పాక ఈక్వేషన్స్ మీరు వేసుకోవాలి గాని వాళ్ళేం చేస్తారు? అంచేత గాయత్రీ మంత్రజపం ద్వారానే మీకు ఇమం వివస్వతే యోగం, సూర్యకిరణాల యొక్క స్వరాల గురించి మీకు అర్థం అవుతుంది అని స్పష్టంగా చెప్పి మొత్తుకుంటాడు. యోగశాస్త్రే ఇది యోగశాస్త్రమయ్యా . మీరు అనవసరంగా పారాయణం చేయకండి. సైన్సు. శాస్త్రము అంటే సైన్సు అని. రసాయనికశాస్త్రము, భౌతికశాస్త్రము ఎలా ఉన్నాయో యోగశాస్త్రంలో కూడా యోగాన్ని కూడా శాస్త్రంగా మేం చెబుతున్నాము. అంచేత ఫండమెంటల్‌గా తిరిగి తిరిగి తిరిగి ఇప్పుడు సైన్సు ఎక్కడికి వచ్చిందో 5 వేల సంవత్సరాల క్రిందట కూడా సూర్యుడు. అదే సూర్యుడు దగ్గరకే నీవు వెళ్ళాలి. సూర్యుడు దగ్గర నుంచే నీవు ఈ శక్తిని సంపాదించాలి అంటే గాయత్రీ మంత్రజప యజ్ఞం మీరు చేస్తే తప్ప రాదు. అందుకని ఈ ప్రయత్నం. గాయత్రీ మంత్రాన్ని మీరు ఇలా అర్థం చేసుకోండి. మేం చెయ్యొచ్చా, చేయకూడదా అని అడిగితే సూర్య కిరణాలను మేము ఉపయోగించు కోవచ్చా, ఉపయోగించుకోకూడదా అని మీరు అడిగినట్టు. నన్ను మీరు గాయత్రీ మంత్రాన్ని చెయ్యొచ్చా చేయకూడదా అని అడిగితే ఇప్పుడు మనం విన్నదాన్ని బట్టి అర్థం ఏమిటి, సూర్యకిరణాలను నేను ఉపయోగించు కోవచ్చా, ఉపయోగించుకోకూడదా అనే కదా! మీకు ఇష్టం ఉన్నా, ఇష్టం లేకపోయినా ఉపయోగించు కుంటున్నారు. మీరేం తప్పించుకోవటం లేదు ఆ సూర్యకిరణాలని. కాని సైన్స్ అంటే ఏమిటి? తెలిసిన దాన్ని సవ్యంగా ఉపయోగించు కోవటం. హాఫ్ యాన్ అజార్డ్‌గా కాకుండా, అర్థ దిర్ఘంగా కాకుండా ఒక క్రమ పద్ధతిలో ఉపయోగించుకోవటం.

## గాయత్రీమంత్రానికి ఇవ్వబడిన మూడు విశేషణాలు

ఈ సూర్యకిరణాలు మనం ఉపయోగించుకోవటానికి గాయత్రీ మంత్రం ఎలా ఉపయోగపడుతుందో చూసుకుని ఆ సూర్య కిరణాలను మనం ఉపయోగించుకోవటం మొదలు పెడితే ప్రపంచానికే మనం మార్గ దర్శకులం అవడమే కాకుండా సోలార్ ఎనర్జీని కనిపెట్టడానికి ఈ రీసెర్చికి, వీటికి మీరు ఇంత



అవస్త పడక్కరలేదు. డైరెక్టుగా మనం తీసేసుకోవచ్చు. ఎలా? గాయత్రీ మంత్రానికి అనేక పేర్లుంటాయి. ఆ పేర్లను బట్టి దాన్ని ఎలా ఉపయోగించుకోవాలో మనం తెలుసుకుంటాం. వేదమాత, దేవమాత, విశ్వమాత మూడు పేర్లు ఉన్నాయి. చాలా పెద్ద పెద్ద పేర్లు. చాలా వైడ్ స్పెక్ట్రమ్ ఉన్నటువంటి పేర్లు. ఈ వైడ్ స్పెక్ట్రమ్ ఉన్నటువంటి పేర్లు మనం అర్థం చేసుకుని ఇంత పెద్ద పెద్ద పేర్లు పెడుతున్నాం, బరువైనటువంటి పేర్లు పెడుతున్నాం వాటికి. కాని ఆ పేర్లు ఇప్పుడు ఎక్కువ శ్రీలు పెట్టేస్తామే 1008 వ్రాసి శ్రీ అంటారు. అంటే 1008 సార్లు శ్రీ వ్రాయడానికి కూడా బద్ధకం. వీడు అనుకోవాలి అన్నమాట. ఎవడి పేరు ముందు 1008 శ్రీ వ్రాసామో వాడు అనుకోవాలి. శ్రీ. శ్రీ. శ్రీ. ఇలా 108, 1008 సార్లు అనుకున్నాక ఆ పేరు చదవాలి. వ్రాసే ఓపిక కూడా లేదు. అలాంటి ఎడ్జెక్టివ్స్ కావివి. ఇందాక చెప్పుకున్నాం కదా, సైన్సులో మనం ఏదైనా ఒక ఎడ్జెక్టివ్, విశేషణం పెడితే అది 100 శాతం పూర్తిగా కరక్టు అవుతేనే ఆ విశేషణాన్ని పెడతాం మనం. గాయత్రీ మంత్రానికి ఏ విశేషణాన్ని పెడుతున్నాం అక్కడ ? వేదమాత, దేవమాత, విశ్వమాత అని 3 పేర్లు పెడుతున్నాం. ఈ మూడు పేర్లు పెట్టడానికి ముందే ఇందాక నేను చెప్పాను, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మెడికల్ ప్రొఫెసర్ ఓం అనేటటువంటి సౌండ్‌ని కనక మనము ఉపయోగించుకుంటే ఎయిడ్స్ రోగ నివారణ అవుతుంది. పిల్లలు లేని వారికి పిల్లలు పుడుతున్నారు, మెడికల్ బిల్స్ 36 శాతం తగ్గుతున్నాయి అని. ఈ ఓం నుంచి ఇదంతా పుట్టుకొస్తుంది. గాయత్రీమంత్రం కూడా ఓంకారం యొక్క వివేచనే. ఈ ఓంకారం యొక్క వివేచన్ని మీరు ఓం అంటే ఉపయోగించుకోలేరు కనక ఎన్ని రకాలుగా దాన్ని ఉపయోగించుకోగలరో, ఏఏ క్షేత్రాలలో దాన్ని ఉపయోగించుకోగలరో అని చెప్పటానికి ఈ మూడు క్లాసిఫికేషన్స్ పెట్టారు. దేవమాత, వేదమాత, విశ్వమాత. మూడు రకాలుగా గాయత్రీ మంత్రాన్ని మీరు ఉపయోగించుకోగలరు. ఎందుకు గాయత్రీ మంత్రాన్ని చేయమని ఇంతగా నొక్కి నొక్కి ఋషులు మీ దగ్గర వరకూ వచ్చి చెప్పమని చెప్తున్నారూ అంటే ఇది గుర్తుంచుకోండి మళ్ళా. ఇందాక నేను చెప్పాను కదా, చిన్న కుర్రవాడి కథ. వేళ్ళకు నీళ్ళు పోయకుండా ఎండిపోయిన ఆకులకు నీళ్ళు పోస్తే లాభం లేదు. వేళ్ళకు నీళ్ళు పోయాలి. మనం ఎక్కడ నీళ్ళు పోస్తున్నాం? ప్రపంచంలో శాంతి కావాలి అంటున్నాం. ప్రపంచంలో అందరూ కలసి మెలసి బ్రతకాలి అంటున్నాం. కామ్రేడ్స్ అంటున్నాం, సోదర సోదరీమణులారా అంటున్నాం. ప్రతీ లీడరూ అదే మాట అంటాడు. ఎవరికీ చప్పట్లు పడటం లేదు. కాని ఒక వ్యక్తి ఆ మాట అన్నాడు. 10 నిముషాల పాటు ఆగకుండా చప్పట్లు అమెరికాలో పడ్డాయి. తెలుసుకదా ఆ వ్యక్తి ఎవరో మీకు.

## వివేకానంద దిగ్విజయానికి కారణం వేదజ్ఞానమే

వివేకానంద బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా అంటే 10 నిముషాలు పాటు ఆగకుండా చప్పట్లు పడ్డాయి. ఇక్కడ సోదర సోదరీమణులారా అంటే ఎవరూ చప్పట్లు కొట్టినట్టు ఎవరూ వినలేదు. మీరు ఎప్పుడైనా విన్నారా? ఆ తేడా ఎక్కడ వచ్చింది? ఏం చెప్పారు వివేకానంద? వివేకానంద కంటే ముందు చాలా మంది అన్నారు ఈ మాట, సోదర సోదరీమణులారా అని. మరి వివేకానంద లేచి నుంచుని సోదర సోదరీమణులారా అంటే ఎందుకు చప్పట్లు కొట్టాల్సి వచ్చింది? ఆ చప్పట్లు కొట్టేముందు వివేకానంద యొక్క పరిస్థితిని మీరు ఆలోచించుకుని నేను అడిగిన ప్రశ్న అర్థం చేసుకోండి. అప్పుడే గాయత్రి మంత్రాన్ని వేదమాత, విశ్వమాత అని ఎందుకు అంటామో అర్థం అవుతుంది మీకు. వివేకానంద చికాగో పార్లమెంటుకి వెళ్ళినప్పుడు 1894 అనుకుంటా, వెళ్ళినప్పుడు ఆయనకి డేటు తెలియక ఆరు నెలలు ముందు వెళ్ళాడు ఆయన. కన్‌ఫ్యూజన్, ప్లానడ్ గా వెళ్ళలేదు ఆయన. హి వజ్ నాట్ యాన్ ఎన్‌రోల్డ్ రిజిష్టర్డ్ పెర్సన్. ఆరు నెలలు ముందు వెళ్లి ఎక్కడెక్కడ పడుకున్నాడో, ఏమేమి తిన్నాడో, ఎన్ని కష్టాలు పడ్డాడో ఈ. నాడు మనకు తెలీదు. మనం దాన్ని ఆలోచించం. జనవరి 12న ఆయన గుర్తొస్తాడు మనకు. ఎంచేత ఆ రోజు ఆయన పుట్టాడు. అదైనా అదృష్టమే, అదైనా కనీసం గుర్తుంది మనకి. వివేకానంద చాలా గొప్పవాడు అని చెబుతారు తప్ప ఆయనేం చెప్పాడో ఎవరూ చెప్పరు. ఏమి చేయమన్నాడో ఏమీ చెప్పరు. ఆ రోజు తరువాత వివేకానంద ఏమి చేయమన్నాడు అంటే మళ్ళా ఒక సంవత్సరం తరువాత మనం మాట్లాడుకుంటాం. కాని ఆ పెర్సనాలిటీ ఎలాంటిదో మీరు ఊహించుకోండి. వరల్డ్ పార్లమెంటు, రెలిజియన్ కల్చర్ పార్లమెంటు జరుగుతోంది, ప్రపంచ ధార్మిక మహాసభలు. ఎంతెంత మందో డెలిగేట్స్ వచ్చారు. వారందరూ మాట్లాడుతున్నారు. రకరకాలుగా మాట్లాడుతున్నారు. ఆయన నేను కూడా మాట్లాడుతాను అని వెళితే రిజిష్టర్ కాలేదయ్యా నీకు అవకాశం ఎలాగిస్తాము అన్నారు. తర్వాత ఆయన వర్చస్సు అదీ చూసి సరేలే ఒక 10 నిముషాలు టైం నీకు ఇస్తాము అన్నారు. ఎప్పుడు ఇస్తామన్నారు, టీ బ్రేక్‌లో ఇస్తామన్నారు. నేను ఉత్తినే అంటున్నాను. టీ బ్రేక్‌లో కాదు మామూలుగానే యిచ్చారు. అంటే అడెస్ట్ టైం అన్నమాట. ఇంక ఎప్పుడు ఎవరు వినరో, ఎవరికీ వినాలని ఉంతదో, అలసిపోయి ఉంటారో ఆ టైంలో నీకు ఇస్తాం లేవయ్యా , నీవు మరీ గొడవ చేస్తున్నావు గనక అని అన్నారు. టీ బ్రేక్ టైంలో అంటే అప్పుడు అందరూ లేచి పోయి నుంచుని



ఇంక వెళ్లిపోదాము అనుకునే టైంలో వివేకానంద లేచి నుంచున్నాడు. బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా అన్నాడు. అంతే, ఇంకేం మాట్లాడలేదు. ఆయన ఏమీ చెప్పలేదు మీరు అది గుర్తుంచుకోండి. తరవాత చాలా చెప్పాడు ఆయన. చాలా గొప్ప విషయాలు చెప్పాడు. కాని అప్పుడు ఈ మాట అనే సరికి 10 నిముషాలు పాటు చప్పట్లు. టీ బ్రేక్ అయింతర్వాత పది నిముషాలే కదా ఆయన కిచ్చిన టైం. దాని తర్వాత ఆయన చెప్పడం మొదలు పెడితే ఆ తరువాత నుంచి ఎవరైనా కదిలితే లాస్టన వివేకానంద స్పీచ్ ఉంటుంది అంటే చచ్చినట్టు నోరుమూసుకుని అందరూ స్పీచ విసేవారు. ఎందుకూ అంటే చివర వివేకానంద మాట్లాడతాడు. ఆ వేది ఎక్కడ నుంచి వచ్చింద అంటే ఆ వేదమాత, ఆ వేదాలలో ఉన్నటువంటి జ్ఞానం నుంచి వచ్చింది.

## వేదాలలోని విషయాలపై ప్రయోగాలు చేద్దాం

వేదమాత, వేదాలు అంటే మనం ఏమనుకుంటున్నాం, వేదాలంటే ఈ ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అధర్వణ వేదము అని. కాని ఇందాక నేను చెప్పాను. మీరు వేదాలను వేదాలలో వెతుక్కోకండి. బయట వెతకండి. ప్రకృతిలో వెదకండి. ఎలా చూడాలో అక్కడ చెప్పాడు. ఇమం వివస్వతే యోగం ప్రోక్తవాన అహమవ్యయం అంటే బొమ్మలో ఉన్నటువంటి సూర్యుణ్ణి చూస్తే మీకు ఏం లాభం? ఎక్కడ చూడాలి? బయట ఉన్నటువంటి సూర్యుణ్ణి చూడాలి. కానీ ఆ బయట ఉన్నటువంటి సూర్యుడు ఏం చేస్తాడు? ఇవాళ ప్రొద్దున్నే నేను అధర్వణవేదం చూస్తున్నాను. కాజువల్‌గా పేజీలు చూస్తున్నాను. పేజీలు త్రిప్పుతూ ఉంటే హార్ట్ డీసీజ్‌కి ఒక విచిత్రమైనటువంటి మందు వ్రాసారు వాళ్ళు.హార్ట్ డీసీజ్‌కి ఒక నాలుగు లైన్లు వ్రాశారు అంతే. చాలా కామన్ డిసీస్ ఇది. ఈ రోజుల్లో చాలామంది ఇళ్ళల్లో ఈ ప్రొబ్లమ్స్ ఉంటాయి కనుక ఆ విషయాలే వేదమాత అనే దాంట్లో చెప్తున్నాను. సూర్యుడిలోంచి వస్తున్నటువంటి ఎర్రని కిరణాలను ఉపయోగించుకుంటూ ఈ హార్ట్ డిసీజ్‌కి సంబంధించినటువంటి అసంతులన నివారించడానికి. డిసీజ్ అంటే ఏమిటి? సుఖంగా లేకపోవడం. ఈజ్ అంటే సుఖము, డిసీజ్ అంటే సుఖంగా లేకపోవడం. అంచేత ఈ హార్ట్ డిసీజ్, అక్కడ వాడిన మాట ఎంత అద్భుతంగా వాడాడో చూడండి ఆ ఋషి. ఈ హృదయ బాధ యొక్క అసంతులన నివారించడానికి ఆకుపచ్చరంగు, ఎర్రముక్కుగల రామచిలుకను ఉపయోగించండి అన్నాడు. మనం ఏం అర్థంచేసుకుంటాం అంటే రామచిలుకను తీసుకొచ్చి పిండేయండి ఆ ఎర్రటి నెత్తురును తాగండి. మన

కర్థమయ్యింది అంతే. కాని ఋషులు, నేను చదివింది అధర్వణవేదం. అధర్వణవేదం. అధర్వేదము, అర్థ్వరము ఆ మాట అర్థం ఏమిటి అంటే హింస లేకుండా ఉండటము. హింస లేకుండా ఉండటం అనే దాంట్లో హింస చెయ్యమని వ్రాస్తాడా వాడు? అంచేత అలాంటి పుస్తకాలు చదివేటప్పుడు మనం కాస్త జాగ్రత్తగా ఆలోచించాలి అతనేం చెప్పాడో అనేది. ఏంటి అక్కడ మామూలు కాన్సెప్ట్ ఎంటి అంటే మనం ఏదైతే ఉచ్ఛిష్టము, విసర్జన అని చీదరిస్తామో అదే మనం తినే ఆహారానికి మెన్యువల్‌గా మారుతుంది. అంతేగదా మన పొలాల్లో వాటిల్లో గూడా. మనకి ధాన్యాన్ని ఇచ్చే పైరుకి బలం రావాలి అంటే మనం ఏదైతే వదిలేస్తామో, మలాన్ని విసర్జిస్తామో దాన్నే మెన్యువల్‌గా వాడతాం. హృదయం నుంచి అసంతులన కలుగచేసే ఆ కణాలను ఆ రామచిలుక ప్రక్కనుంటే చాలు. మీరేందాన్ని చంపక్కర్లేదు. అదే లాగేసుకుంటుంది. సూర్యుని యొక్క ఎర్రని కిరణాలు మన మీద పడుతున్నప్పుడు ప్రక్కనే కనక రామ చిలక ఉన్నా, లేకపోతే ఆకుపచ్చరంగు వస్తువు ఏదైనా ఉన్నా, వనస్పతి, ఇక్కడున్నటువంటి డిసీజ్ అక్కడకి ట్రాన్స్‌ఫర్ అయిపోతుంది అన్నాడు. ట్రాన్స్‌ఫర్ అయిపోతుంది అంటే దానికి రోగం రాదు. మళ్ళా మీరు అదేం అనుకోకండి. అది బలుస్తుంది. దానికి శక్తిని ఇచ్చిన వాళ్ళం అవుతాం. ఒక మనిషి యొక్క మాలిన్యము రెండవ ప్రాణికి ఆహారం అవుతుంది. కార్బన్ డై ఆక్సైడ్, ఆక్సిజన్ లాగే. చెట్లు కార్బన్ డై ఆక్సైడ్‌ని పీల్చుకుంటాయి. ఆక్సిజన్‌ని వదుల్తాయి. కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకుని అవి పెద్దవవుతాయి. అవి వదలిన ఆక్సిజన్ తీసుకుని మనం పెద్ద వాళ్లమవుతాం. ఇది వేదమాత యొక్క సైక్లిల్ ప్రాసెస్. అధర్వవేదంలో హార్ట్ డిసీజ్ గురించి నేను ఎందుకు మీకు చెప్తున్నాను అంటే ఈ చిన్న సొల్యూషన్ మీరు చేసి చూడండి మీ ఇళ్ళల్లో. వేదాలు గొప్పవి అవునా, కాదా అనేది టెస్టు చేసుకుంటే సరిపోతుంది కదా! అవునో, కాదో ఎక్స్‌పెరిమెంట్ చెయ్యండి. అంటే సూర్యకిరణాలు పడుతూ ఉంటే ఈ ఎరుపు రంగురావాలి మనకి. ఎర్రటి ఫిల్టర్ పెట్టండి. లేకపోతే గ్రీన్ పక్కపాది మొదలైన వాటిమీద కవర్లు ఉంటాయి కదా. ఆ ఎర్రకాగితాలు పెట్టండి. ప్రక్కనే మనీ ప్లాంట్స్ పెట్టండి. కూర్చోమనండి. ఓ 10 నిమిషాలు కూర్చోమనండి. చూడండి ఆ హార్ట్ పేషెంట్స్ కి ఏమవుతుందో. దీనివల్ల మనం ఏమీ నష్టపోంకదా! ఇంప్రూవ్‌మెంట్ అయితే వేదాలకి "జై" అనవచ్చు. కాని వాటిని చదవాలి మనం. ఆ పుస్తకాలు తియ్యాలి. బయటకి తీసి కాస్త దులపాలి. కెమిస్ట్రీ లెక్చరర్‌గా నేను పడే ఒక బాధ మీకు చెప్తాను. అంచేతే మార్చి, ఫిబ్రవరిలో రమ్మంతే నేను సాధారణంగా ఎవరిళ్ళకీ వెళ్ళను. ముఖ్యంగా వాళ్ళింట్లో కెమిస్ట్రీ స్టూడెంట్స్ ఉన్నారు, పరీక్ష వ్రాయాలి



అంటే అసలు వెళ్ళను. ఎందుకో తెలుసా? మాష్టారు ఇంపార్టెంట్ క్వెచ్చన్స్ కెమిస్ట్రీలో చెప్పండి అంటారు. చెప్పటానికి నాకేం బాధ లేదు చెప్తాను. కాని ఏమవుతుంది. నేను వాళ్ళ ఇంటికి వెళ్తే వాళ్ళ పేరెంట్స్ అడుగుతారు. మాష్టారూ మీరెలాగూ మా ఇంటికి వచ్చారు కదా మా పిల్లవాడు బి.ఎస్సీ చదువు తున్నాడు ఎదో ఎమ్.పి.సి. గ్రూపు ఏదో ఉంది. కెమిస్ట్రీ ఇంపార్టెంట్ క్వెచ్చన్స్ టిక్కు పెట్టండి అంటారు. సరే టిక్కు పెడతాను దానికేముంది. నాకేం పెద్ద కష్టం లేదు అంటాను. అసలు ప్రోబ్లం అక్కడ వస్తుంది నాకు. పుస్తకం ఎక్కడ ఉంది? టెక్స్ట్ బుక్. అప్పుడు వెళ్ళి వెదకడం మొదలు పెడతాడు వాడు. సరేలే తెలుసున్న వాళ్ళు కదా అని కూర్చుంటాను. వెతికాక తీసుకొస్తాడు. అప్పుడు అసలైన ప్రోబ్లం. దాని మీద దుమ్ము ఉంటుంది. దాన్ని కొడితే ఆ దుమ్మంతా పడి తుమ్ములు అవి వస్తాయి. అలాగే మన వేదాలకి పట్టించిన గడిని. ఆ దుమ్ముని కాస్త దులిపి వాటి మీద ప్రయోగాలు చేయండి.

## వేదాలలోని శాస్త్రీయ భాషను గాయత్రీ మంత్రజపం వల్ల నేర్చుకోగలుగుతాం

కాని ఆ వేదాల దుమ్ము దులపటానికి ముందు గాయత్రీ అవసరం. ఇది చాలా జాగ్రత్తగా గుర్తించుకోండి. వేదాలు అర్థం అవ్వాలి అంటే గాయత్రి ఎందుకు అవసరం అవుతుంది అంటే ఎన్ ఓ అని వ్రాశాం బోర్డు మీద. ఇంగ్లీషు మాత్రమే వచ్చిన స్టూడెంటు దాన్ని ఏమని చదువుతాడు. నో అని చదువుతాడు. కాని మా కెమిస్ట్రీ స్టూడెంట్స్ నో చదవరు. దాన్ని నైట్రిక్ ఆక్సైడ్ అని చదువుతారు. నైట్రిక్ ఆక్సైడ్ అని చదివి ఊరుకోరు. దాని వెనకాతల నైట్రోజన్ యొక్క లక్షణాలన్నీ వాళ్ళకు గుర్తొస్తాయి. ఆక్సిజన్ యొక్క లక్షణాలన్ని గుర్తొస్తాయి. ఈ రెండూ కలుస్తే ఏర్పడేటటువంటి పదార్థం ఎలా ఉంటుందో కూడా గుర్తొస్తుంది. సంస్కృతంలో వ్రాయబడి ఉన్నా వేదాలలో సంస్కృతం లేదు. సైన్స్ ఉంది. ఇప్పుడు నేను చెప్పినవన్నీ కూడా అందులోంచే కదా చెప్తున్నాను మీకు. ఇంకో విచిత్రమైనటువంటి సైన్సు భేషజ సూక్తం అని ఉంది అధర్వవేదంలో. సైన్సు అంటే గుర్తొచ్చింది. ఎగ్జాంపుల్స్ చెప్తున్నాను అంతే. అంతకంటే ఏం లేదు. భేషజ సూక్తం అంటే వైద్యము ఎలా చేయాలో చెప్పే సూక్తము. అందులో ఏం చెప్తాడు, వైద్యము తెలిసిన వాడికి సూర్యకిరణాల గురించి జ్ఞానము లేకపోతే దయచేసి నిన్ను వైద్యుడు అని పిలిపించుకోకు నాయనా, నీకేం తెలియదు అని వ్రాస్తాడు. వేదాలలో ఇదంతా ఉన్నాయని మీకు తెలియవు. ఇవన్నీ ఉన్నాయని ఎవరికైనా తెలుసా? నాకూ తెలియదు మొన్న మొన్నటివరకు. నేను కూడా ఇవన్నీ ఉన్నాయను కోలేదు, ఆవేదాలలో, భగవంతుడి గురించి, మోక్షం గురించి, శరీరాన్ని వదిలేసి ముక్తి ఎలా

పొందాలో అవన్నీ ఉన్నాయనుకున్నాను తప్ప రోగనివారణ గురించి, హృదయ రోగాలు ఎలా పోతాయో ఏయే మంత్రం మందుగా పని జేస్తుందో. ఇదంతా వేదాలలో ఉన్నాయి అనుకోలేదు. కాని ఇదంతా మనకు తెలియాలి అంటే వేదాలలో ఉన్నటువంటి సైంటిఫిక్ లాంగ్వేజ్ మనకి తెలియాలి. అది గాయత్రి మంత్రం నేర్పుతుంది. వేదాలు అర్థం చేసుకోవాలి అంటే ఆ లాంగ్వేజ మనకు తెలియాలి. ఎన్ అంటే నైట్రోజన్, ఓ అంటే ఆక్సిజన్, హెచ్ అంటే హైడ్రోజన్ అని చెప్తాం. అంటే మనం పిల్లలకి తప్పుడు ఇంగ్లీషు నేర్పిస్తున్నామా? తప్పు అంటారా మీరు? ఇదేం ఇంగ్లీషయ్యా బాబూ, హెచ్ అంటే హైడ్రోజన్ అంటావేంటి, ఎన్ అంటే నైట్రోజన్ అంటావేంటి పి అంటే ఫాస్ఫరస్ అంటావేంటి, మా ఇంగ్లీష్ లెక్చరర్ మాకు అదేం చెప్పలేదే అని మా మీద పడితే? దీనంతటకీ కారణం ఏమిటి అంటే గాయత్రీని వదిలేస్తున్నాం. అందుకే గాయత్రి చేయాలని చెప్పేది. హరేరామ హరేకృష్ణ మిగతా మంత్రాలన్నీ కూడ మీకు ఆధ్యాత్మిక సాధనలో ప్రాముఖ్యత తీసుకురాగలవు తప్ప వేదాలలో ఉన్నటువంటి సైన్స్‌ని అర్థం చేసుకుని, మళ్ళా మన భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రతిష్ఠాన చేయాలి అంటే, మళ్ళా ఆ సైన్సు మనకి అర్థం అవ్వాలి అంటే ఈ లాంగ్వేజ్ తెలియాలి. సైంటిఫిక్ లాంగ్వేజ్, వేదాలలో ఉన్న సైంటిఫిక్ లాంగ్వేజ్ తెలియాలి. ఈ సైంటిఫిక్ లాంగ్వేజ్ గాయత్రీమంత్రంలో ఎలా ఉంది? ఈ గాయత్రీ మంత్రంలో ఉన్నటువంటి సైంటిఫిక్ లాంగ్వేజ్ మనకి ఎలా వంటపడుతుంది. ఎలా వంట బట్టించుకుంటాం అంటే జపయజ్ఞం చేయండి. గాయత్రీ మంత్రాన్ని నిరంతరం మీరు కనక జపం చేస్తే ఆ సైన్స్ మీకు అర్థం అవుతుంది అన్నారు.

## ప్రతీ శాస్త్రీయ పరిశోధనా జపవిధాన ఫలితమే

వేదాలలో ఉన్న ఆ సైంటిఫిక్ లాంగ్వేజ్ మనకు ఎలా అర్థం అవుతుంది అంటే కేన్సర్ గురించి ఇప్పుడే మనం మాట్లాడుకున్నాం. కేన్సర్‌కి మందు కనిపెట్టాలి. సైంటిస్టులు అందరూ ఏం చేస్తున్నారు? సైంటిస్టులు అందరూ ఒక యూనిట్‌గా ఏర్పాటు అయ్యాక ఇదో కేన్సర్ రీసెర్చి ఇనిస్ట్యూట్ అట, అదో కేన్సర్ రీసెర్చి ఇనిస్ట్యూట్ అట. ఇలా దేముడికి తెలియాలి, ప్రపంచమంతా ఎన్ని కేన్సర్ రీసెర్చి ఇనిస్ట్యూట్స్ ఉన్నాయో? కనీసం ఓ వెయ్యి అయినా ఉంటాయనుకుంటాను కేన్సర్ రీసెర్చి ఇనిస్ట్యూట్స్ ప్రపంచం అంతటా. ఈ ప్రపంచం అంతటా ఉన్న 1000 కేన్సర్ ఇనిస్ట్యూట్స్ లోను కనీనం ఒక 10,000 మంది సైంటిస్టులయినా ఉంటారు కదా! 10,000 మంది సైంటిస్టులు కేన్సర్ రీసెర్చి ఇనిస్టూట్స్‌లో పని చేస్తున్నారు. మీరు



జాగ్రత్తగా అర్థం చేసుకోండి. నేను గాయత్రీ మంత్ర జపయజ్ఞము ఎలా రిజల్టు ఇస్తుందో చెప్పటానికి ఈ ఎగ్జాంపుల్ ఇస్తున్నాను నేను డైరెక్ట్ ఎక్స్‌పెరిమెంట్‌గా. ఈ 10,000 మంది సైంటిస్టులు కూడా కేన్సర్‌కి మందు కనిపెట్టడానికి అక్కడ కూర్చుని ఉన్నారు. ప్రతీ రోజూ ప్రొద్దున్నే 10 గంటలకి వెళ్ళిపోతారు. మళ్ళా సాయంత్రం 5 గంటలకో, 6 గంటలకో వాళ్ళే ఎక్స్‌పెరిమెంట్ పూర్తయ్యాక రిటర్న్ అవుతారు. వీళ్ళలో ఎవరికీ కూడా ఏమేమి కలిపితే కేన్సరుకి మందు వస్తుందో తెలియదు. తెలుసుంటే కలిపేసి ఈ పాటికి మందు వచ్చేది కదా. అవునా? పోని, రేపు తెలుస్తుందా వాళ్ళకి ఏమేమి కలిపితే మందు వస్తుందో? రేపూ తెలియదు. తెలియొచ్చు గూడా. కానీ యాక్చువల్‌గా అసలు కేన్సర్ మందు ఏంటో వాళ్ళకి తెలియదు. ఏం చేస్తారు అక్కడకు వెళ్లి వాళ్ళు? మేం క్యాన్సర్‌కి మందు కనిపెట్టాలి అంటూ మొదలు పెడతారు. అంటే లోపల ఉన్న భావం అదే కదా, పైకి చెప్పినా చెప్పక పోయినా. అంచేత ఈ 10,000 మంది ప్రతి రోజూ అక్కడ చేసేది ఏంటి? మేం కేన్సర్‌కి మందు కనిపెట్టాలి, మేం కేన్సర్‌కి మందు కనిపెట్టాలి? మేం కేన్సర్‌కి మందు కనిపెట్టాలి. ఏం చేస్తున్నారు? జపం చేస్తున్నారు. మేం కేన్సర్‌కి మందు కనిపెట్టాలి? మేం కేన్సర్‌కి మందు కనిపెట్టాలి. చేసేది ఏదీ కూడా కేన్సర్‌కి మందు కాదు. అవునా? బాహ్య జగత్తులో వాళ్ళు ఏది చేస్తున్నా అది వచ్చేంత వరకు అది కేన్సర్‌కి మందు కాదు. అయినా వాళ్ళు ఆ జపం అలా చేస్తూనే ఉన్నారు. కొన్ని కోట్ల రూపాయలు ఇందుకోసం ఖర్చు పెడుతున్నారు. ఆ మందు ఏమిటో తెలియదు. కనిపెట్టేవాళ్ళకి కూడా తెలియదు అని తెలిసినా మనం ఎందుకు ఖర్చు పెడుతున్నాం? నిరంతరం వాళ్ళు ఆ జపం చేస్తున్నారు కనుక ఖచ్చితంగా ప్రయోజనం ఉంటుంది అని మన నమ్మకం. అంచేత ఏ విషయం గురించి అయినా మనం జపం చేస్తూ ఉంటే ఏమవుతుంది. దాని ఫలితాలు ఖచ్చితంగా వస్తాయి అని అర్థమవుతోంది కదా.

## గాయత్రీ మంత్రభావన

గాయత్రీమంత్రంలో ఏం చేస్తున్నామో చూదండి. తత్సవితుర్వరేణ్యం ఆ శ్రేష్ఠుడైనటువంటి సూర్యుడి యొక్క, భర్గో దేవస్య ధీమహి అజ్ఞానాన్ని పోగొట్టేటటువంటి శక్తిని ధారణచేస్తున్నాను. ఎవడు చేస్తున్నాడు. నేను ధారణ చేస్తున్నాను. ఎందుకు ధారణ చేస్తున్నాను, ధియో యోనః ప్రచోదయాత్. మా బుద్ధులు సన్మార్గము వైపు వెళ్ళుగాక!

## అణుశక్తి దుర్వినియోగానికి కారణం ధియో యోనః ప్రచోదయాత్ అనే భావన లేకపోవడమే

మా బుద్ధులు సన్మార్గము వైపు వెళ్ళుగాక అంటే అసలు ప్రాబ్లం అక్కడ వస్తుంది. సన్మార్గం వైపు వెళ్ళుగాక అనే పదం మనం ఎప్పుడూ వాడటంలేదు. ఆటమిక్ ఎనర్జీ డిస్కవరీ చేసాం. 1905లో ఆటమిక్ ఎనర్జీ డిస్కవరీ చేసిన తరువాత, ఆ తర్వాత రోజుల్లో హిట్లర్ ప్రాభవం బాగా ప్రబలి పోయింది. అమెరికాకి. హిట్లర్‌కి మధ్య యుద్ధం జరగలేదు. రేస జరిగింది, పరుగు పందెం జరిగింది. మొట్టమొదట ఆటంబాంబు ఎవరు తయారు చేస్తారు? ఎవరు తయారు చేస్తే వాడు గెలుస్తాడు. హెన్రికాఫెర్మీ, నీల్స్ బోర్ ఇంకో 5,6 గురు సైంటిస్టులు అంటే ఈ ఎలైస్, అంటే హిట్లర్‌కి అగెనెస్ట్‌గా ఉన్నటువంటి వాళ్లందరూ కలసి ఈ ఆటంబాంబు తయారు చేయటానికి కావలసినటువంటి పరిస్థితులు వాళ్ళు తయారు చేసుకుంటున్నారు. టాప్ సీక్రెట్. ఎందుకంటే హిట్లర్ యొక్క గూఢచారులు పెనిట్రేట్ అయి ఉన్నారు. ఎక్కడయినా ఆ రహస్యం లీక్ అయిపోతే ముందు హిట్లర్ బాంబు తయారు చేసేస్తే అసలు ఈనాడు ప్రపంచం ఎలాగ ఉండేదో? హిట్లర్ గొప్పవాడు అనుకుంటూ ఉండేవారు. ఇంకా జీవించి ఉండేవాడేమో కూడా. ఎందుకంటే 42 లో అతనికి 32 ఏళ్ళు ఎంతో. ఇప్పటికీ బ్రతికి ఉండేవాడేమో రఫ్‌గా. లేకపోతే ఓ 5,6 ఏళ్ళు అయిఉండేది చనిపోయి. హిట్లర్ పాలనలో ఉండి ఉండేవాళ్ళం. కాని ఎందుకు చెప్తున్నాను అంటే ఆ సీక్రెట్ ఆటమిక్ పవర్ ప్లాంట్ రీసెర్చి జరుగుతోన్నప్పుడు ఐన్‌స్టీన్ దానికి డైరెక్టరు. దాని చుట్టూ పెద్ద మిలట్రీ ఉండేది. లోపల సెక్యూరిటీ. ప్రతీ రోజూ ప్రొద్దున్నే, ఐన్‌స్టీన్ యొక్క టేబుల్ మీద ఎర్రని అక్షరాలతో ఉండేదట "డోంట్ డు రిసెర్చి ఆన్ ఆటమిక్ ఎనర్జీ. ద టైం హేజ్ నాట్ ఎట్ కమ్". ఆ కాగితాలు ఇప్పటికీ ఆర్సైవ్‌లో, అమెరికా లైబ్రరీలో, కాంగ్రెస్ లైబ్రరీలో ఉన్నాయి. చాప్టర్స్ ఆఫ్ లైఫ్ అనే బుక్ లో మీకు కావాలంటే ఆ రిఫరెన్సు దొరుకుతుంది. రోప్ సాంగ్ రంపా అనే అతను వ్రాసాడు, పుస్తకం పేరు చాప్టర్స్ ఆఫ్ లైఫ్. ఆ కాగితాలు ఇప్పటికీ ఉన్నాయి. ప్రతీ రోజూ ఐన్‌స్టీన్‌కి ఇది పెద్ద టెన్షన్. ఎవడు పెడుతున్నాడు ఈ కాగితాలు. ఈ రీసెర్చి చెయ్యొద్దు, ఈ రీసెర్చిని తట్టుకునే స్థితిలో లేదు అని. కాని అక్కడ హిట్లర్ చాప గొట్టేస్తున్నాడు. ఏమవుతుందో తెలియదు అనుకున్నారు. చేశారు. తరువాత మీకు తెలిసిందే బాంబువాడి. పడ్డాయి బాంబులు. ఆ దెబ్బకి దెబ్బ ఇప్పటికీ జపాన్ కోలుకోలేదు. ఇప్పటికి కూడా అంగ వైకల్యాలు అవీ కూడా కంటిన్యూ అవుతున్నాయి. ఇప్పటికీ మనం ఆగష్టు 5,6 తారీకులు వచ్చేసరికల్లా ఆ



విచిత్ర సంఘటన గుర్తు చేసుకుంటాం. కాని ఆ బాంబు పడిన తర్వాత ఐన్‌స్టీన్ యొక్క రియాక్షన్ మీకు తెలియదు. ఆ రోజునుంచి ఆయన ఒకే మాట అనేవాడట ఐ హేవ్ సిన్న్‌డ్. ఐ హేవ్ సిన్న్‌డ్. నేను పాపం చేశాను. నేను పాపం చేశాను. నేను పాపం చేశాను. అది అతను పడిన వ్యథ. 1953 లో ఏడేళ్ళ తరువాత అతను చనిపోయాడు. ఆ దెబ్బ, ఆ షాక్ ఆయన తట్టుకోలేకపోయాడు. నాకు చెప్పారు మహాత్ములు. ఇది చెయ్యకురా బాబూ, మనకింకా ఆటమిక్ ఎనర్జీ ఉపయోగించుకునే టైమురాలేదు అని. ఎంచేత ధియో యోనః ప్రచోదయాత్ సన్మార్గం వైపుకి దీనిని ఉపయోగించుకోవాలి అనేటటువంటి భావన రాలేదు.

## అణుశక్తి కంటే శక్తివంతమైన సోలార్ ఎనర్జీని గాయత్రీమంత్రం వల్ల ఉపయోగించుకోగలం

అంచేత ఆటమిక్ ఎనర్జీయే ఇంత ప్రమాదకరమైనది అయితే సోలార్ ఎనర్జీ ఎంత ప్రమాదకరమైనది అవుతుందో మీరు ఇంకా ఊహించలేరు. ఆటమిక్ ఎనర్జీ కంటే ఎక్కువ పవర్‌ఫుల్ అది. అందుచేత సోలార్ ఎనర్జీ సీక్రెట్స్ మీ వద్ద వరకూ రావాలి అంటే దియో యోనః ప్రచోదయాత్, మా బుద్ధులు సన్మార్గం వైపు ప్రేరేపించబడుగాక అనే ఈ కండిషన్ ఉండాలి. ఆ సూర్యుడు యొక్క కిరణాలను నేను ధారణ చేస్తున్నాను. నా బుద్ధి సన్మార్గంలోకి వెళ్ళుగాక. ఇది మన సైంటిఫిక్ రీసెర్చ్ యొక్క భావం. మీరు ఇది కనిపెడతాను. ఇది కనిపెడతాను. ఇది కనిపెడతాను అని మీరు అంటూఉంటే అది కనిపెట్టేస్తారు. సైన్సులో జరిగేది అదే గనుక నా యొక్క మేధస్సు, నా యొక్క బుద్ధి ఈ సూర్యకిరణాలను ధారణ చేస్తోంది. ఈ తత్సవితుర్వరేణ్యం. ఆ శ్రేష్ఠమైనటువంటి సూర్యకిరణాలను ధారణ చేస్తోంది. ఈ ధారణ చేస్తున్నటువంటి నా బుద్ధి మళ్ళా భ్రష్టత పడితే చాలా కష్టం కనుక ధియో యోనః ప్రచోదయాత్ మమ్మల్ని అందర్నీ గూడా ఇది సన్మార్గం వైపు తీసుకు వెళ్ళాలి అనేటటువంటి నిరంతర జపం. నిరంతర భావన మన మనస్సుల్లో కనక మనం ప్రొది చేసుకోగలిగితే ఈ సోలార్ ఎనర్జీ యొక్క సీక్రెట్స్ మన వద్ద వరకూ వస్తాయి.

## సూర్యకిరణాలతో అవ్యక్తాన్ని వ్యక్తపరచే యజ్ఞవిధానం

సైంటిస్టులు ఈ సూర్యకిరణాలతో యజ్ఞాన్ని కలిపారు. ఏ సైంటిస్టులు. ఇప్పుడు మనం వాళ్లను ఋషులు అనొద్దు. ఇదంతా మనకు తెలిసాక కూడా వాళ్ళని ఋషులు అని అవమాన పరచొద్దు. మనం సైంటిస్టులనే అందాం వాళ్ళని. లేకపోతే వేదిక్ సైంటిస్టులు అందాం. వేదిక్ సైంటిస్టులు ఏం చెప్పారు? అవ్యక్తంగా

ఉన్నదాన్ని వ్యక్తీకరించడమే సైన్స్ అన్నారు. ఇదంతా ఋగ్వేదంలో సువర్ణసూక్తంలో ఉంది. సుపర్ణ సూక్తములో వాళ్ళిచ్చిన డెఫినిషన్ చూడండి. వాళ్ళిచ్చినటువంటి ఆ మాట ఎంత అందంగా ఎంత గొప్పగా ఎంత శ్రావ్యంగా, ఎంత సింపుల్‌గా ఉంటుందో. ఐన్‌స్టీన్‌ని ఒకడు అడిగాడట, నిజమైన ఒక గొప్ప సైంటిఫిక్ ఫార్ములా నేను కనిపెట్టాను అని నాకు ఎప్పుడు అర్థమవుతుంది అని. చాలా గొప్ప సైంటిఫిక్ థీయరీ, చాలా గొప్ప వైజ్ఞానికమైనటువంటి సిద్ధాంతాన్ని నేను కనిపెట్టాను అని నాకు ఎప్పుడు తెలుస్తుంది సార్ అని అడిగాడట. ఐన్‌స్టీన్ ఒక యూనివర్శిటీలో లెక్చరరు ఇస్తూ ఉండగా ఒక అతను అడిగాడు. దానికి ఐన్‌స్టీన్ ఇచ్చిన జవాబు ఏమిటో తెలుసా, ఇఫ్ ఇట్ ఈజ్ సింపుల్, ఇట్ ఈజ్ ఎ గ్రేట్ డిస్కవరీ అన్నాడట. అందరికీ అర్థమయ్యేటట్టు సాధారణంగా, సులభంగా ఉన్నదయితే చాలా గొప్పది అన్నాడట. అది ఐన్‌స్టీన్ డెఫినిషను. అంత కంటే ముందు వేదిక్ ఋషి ఏమన్నాడో చూడండి. సైన్సులో ఏది అయితే ప్రపంచంలో లేదో ఏది అయితే మానవాళి అందరికి ఆనందాన్ని ఇస్తుందో దాన్ని మళ్ళా మనం వ్యక్తీకరించగలుగుతే అది యజ్ఞము అన్నాడు. సైన్సుకి డెఫినిషను మొత్తము ఒక లైనులో చెప్పాడు. మొత్తం సైన్సు, సైన్సు చేయవలసిన పనులు అని ఒకే ఒక సెంటెన్స్‌లో చెప్పాడు. ఆనందాన్ని ఇవ్వాలి, సమాజానికి ఉపయోగ పడాలి. ఆనందాన్ని ఇస్తూ ఉపయోగపడనిది టి.వి. అంచేత అది కరెక్టు కాదు. డిస్కవరీ కరెక్ట్. ఆనందాన్ని ఇస్తోందా? ఇస్తోంది. ఉపయోగపడటంలేదు. రాంగ్ ట్రాక్ యుటిలైజేషన్ ఆఫ్ సైన్స్. వేదిక్. ఋషులు ఇచ్చినటువంటి ఆ డెఫినిషన్స్ ఎలా ఎన్నాయో చూడండి. వేదిక్ ఋషులు ఇచ్చినటువంటి ఇంకొక ఫార్ములా మనం ఈనాడు ఆటమిక్ ఎనర్జీకి ఇచ్చేటటువంటి ఫార్ములాకి ఎంత దగ్గరగా ఉందో చూడండి. ఆటమిక్ ఎనర్జీ తయారు చేసి. మనం ఏం చేశాం? బాంబు తయారు చేశాం. ఋషులు ఆటమిక్ ఎనర్జీని ఉపయోగించుకుని యజ్ఞాన్ని తయారు చేశారు. సుపర్ణ సూక్తంలో ఉన్నటువంటి ఇంకొక శ్లోకం చెప్తాను నేను మీకు. అటువైపు ఉన్నవాళ్ళు వెలుగుతో ఉన్నారు. ఆకారాలు లేవు. ఇటువైపు ఉన్నవాళ్ళు ఆకారాన్ని కలిగి, పదార్థమయగుణాలు కలిగి ఉన్నారు. నేను చెప్పింది విన్నాక మీలో కాస్త సైన్సు బాక్ గ్రౌండ్ ఉన్నవాళ్ళు ఎవరైనా ఉంటే నేను దేని గురించి చెబుతున్నానో మీరే చెప్పగలుగుతారు. అటువైపు ఉన్న వాళ్ళు వెలుగుతో ఉన్నారు. ఆకారాలు లేవు. ఇటువైపు ఉన్నవాళ్లు పదార్థమయ ఆకారాన్ని కలిగి ఉన్నారు. వీరిరువురూ సమానమే $E=MC^2$. ఇటు వైపు ఉన్నవాళ్ళు లైట్. ఆకారం లేదు, ఎనర్జీయే ఉంది. అటువైపు ఏముంది, పదార్థం ఉంది. ఇవి రెండూ సమానమే $E=MC^2$. ఈక్వేషను



ఇచ్చి వాళ్లు ఏమన్నారు. మాకు ఎనర్జీ అక్కరలేదు. పదార్థం కావాలి కనుక యజ్ఞం చేస్తాం అన్నారు.మనం యజ్ఞం నుంచి పదార్థం తెచ్చుకుంటాం. $C^2$ అంటే "వెలాసిటీ ఆఫ్ లైట్", సూర్యకిరణాలు. సూర్యకిరణాలను కనక మనం ఉపయోగించుకుని వాటిని కలుపుకోగలిగితే పదార్థం ఉత్పత్తి అవుతుంది. మనవాళ్ళు యజ్ఞాలలో పుత్రకామేష్టి యజ్ఞం చేస్తే ఆ యజ్ఞంలోంచి యజ్ఞపురుషుడు వచ్చి ఆ పదార్థాన్ని ఇచ్చాడు. ద్రుపదుడుకి ద్రోణాచార్యులు మీద కోపం వచ్చింది. యజ్ఞం చేశాడు. ఏం వచ్చింది? మీకు తెలుసుకదా ఆ కథ. ద్రౌపది. దృష్టద్యుమ్నుడు యజ్ఞంలోంచి బయటకు వచ్చారు. సంభవమే అది. యజ్ఞంలోంచి, యజ్ఞ కుండంలోంచి బయటకు రావాలి. ఎప్పుడు? $E=MC^2$ అనే ఫార్ములాని మీరు ఒప్పుకుంటే $E=MC^2$ అయితే ఎమ్ ఏమవుతుంది? $E/C^2$ అవ్వాలి కదా. అంటే అర్థం ఏమిటి? ఎనర్జీని వెలాసిటి ఆఫ్ లైట్, కాంతికిరణాలను పెట్టి భాగించండి. ఆ భాగించే విధానమే యజ్ఞవిధానం. ఆ యజ్ఞ విధానాన్ని గురించి తరువాత ఎప్పుడైనా మనం చర్చించు కుందాం.

## గాయత్రీ మంత్రము

గాయత్రీ మంత్రాన్ని మూడు సార్లు అందాం. ఆ తరువాత గాయత్రీ మంత్రానికి సంబంధించిన అనుమానాలు నివృత్తి చేసుకుందాం. గాయత్రీమంత్రం వచ్చిన వాళ్ళు సరే. రానివాళ్ళు ఈ క్రింది విధంగా అలవాటు చేసుకోండి.

**ఓం భూర్ భువః స్వః తత్ సవితుః వరేణ్యం**
**భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్**

**ఓం భూర్ భువః స్వః తత్ సవితుః వరేణ్యం**
**భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్**

**ఓం భూర్ భువః స్వః తత్ సవితుః వరేణ్యం**
**భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్.**

ఈ ఫార్ములా సూర్యకిరణాలను ఉపయోగించుకునే విధానం చెప్తుంది.

## ఈ కాలంలో గాయత్రీ మంత్రాన్ని అందరూ చేసుకోవచ్చు

సూర్యకిరణాలను ఉపయోగించుకునే విధానాన్ని ఒక కండిషన్‌తో గాయత్రీ మంత్రం చెబుతుంది. ఆ కండిషన్ ఏమిటి అంటే ఈ ఎనర్జీ మాత్రము దురుపయోగము

కావించబడదు. అందుచేత ఎప్పుడైతే మనిషి శక్తిని దురుపయోగము చేసుకుంటాడో, గాయత్రీ మంత్రం దూరమైపోతుంది. అంచేత గాయత్రీ మంత్రాన్ని చేసే అర్హత ఏమిటి? ఈ ఒక్క అర్హత ఉంటే చాలు. మీకు గాయత్రీ మంత్రాన్ని చేసే అర్హత వస్తుంది. మరి ఎందుకు వద్దన్నారు ఒకప్పుడు? స్వార్థ పూరితమైనటువంటి వ్యక్తిత్వాలు ఎక్కువై పోయినప్పుడు, దురుపయోగాన్ని చేసేటటువంటి వ్యక్తులు ఎక్కువైనప్పుడు ఖచ్చితంగా దాని మీద ఆంక్ష వస్తుంది. మీరు పెట్టకపోతే ప్రకృతి పెడుతుంది. మిమ్మల్ని చేయనివ్వదది. ఆ ఋషులు ప్రకృతిని అంత బాగా ఉపయోగించుకున్నారు. అటో కంట్రోల్ ఉందన్న మాట. అలాగే ఎప్పుడైతే మన బుద్ధి కరెక్టుగా ఇతరులకు కూడా ఉపయోగ పడతాం అనే స్థాయికి రాదో అంతవరకూ గాయత్రీ మంత్రం మీరు ఉపయోగించుకోవటానికి వీలులేదు. కాని ఋషులు చెప్పేది ఏమిటి అంటే ఇప్పుడు ఆ టైం కరెక్టుగా వచ్చింది. మనుష్యులందరూ ఎంత విసిగి విసిగి వేసారిపోయి ఉన్నారంటే ఇతరులకి మంచి చేసి తీరాలి అనేటటువంటి భావన వచ్చేస్తోంది. అందరికీ గూడా. అంచేత ఇది కరక్టు ఆపర్ట్యూన్ టైం మనకు . ప్రకృతికీ ఆపర్ట్యూన్ టైం గనుక గాయత్రీ మంత్రాన్ని అందరూ చేసుకోవచ్చు.

## ప్రపంచ సుఖశాంతులకైనా గాయత్రీ మంత్రాన్ని ,యజ్ఞ విధానాన్ని ఉపయోగించుకోవాలి

ఇతరులకు మంచి చేసి తీరాలి అనేటటువంటి భావనతో ఈ మంత్రాన్ని మీరు చేసుకుంటూ అవ్యక్త స్థితిలో ఉన్నటువంటి ఆ పదార్థ విజ్ఞానాన్ని వ్యక్త స్థితిలోకి తీసుకు రావటానికి యజ్ఞ విధానాన్ని నేర్చుకోండి. ఈ రెండూ కనక మనం జాగ్రత్తగా ఇంటింటికీ తీసుకు వెళ్ళి అలవాటు చేసుకోగలిగితే మళ్ళా తిరిగి మన భారతీయ సాంప్రదాయాన్ని కాని, మన భారతీయ గౌరవాన్ని కాని కాపాడుకోవచ్చు. కాని ఇది భారతీయ గౌరవాన్ని కాపాడటం కోసం కాదు. అందుకు మనం స్పెషల్‌గా చేయటం లేదు. మనవాళ్ళు గొప్పవాళ్ళే. కాని అంతకంటే గొప్పది ఏమిటి అంటే ఈ టైంలో మన వాళ్ళు వచ్చి ప్రపంచాన్ని ఆదుకోకపోతే మన వేద సంస్కారాలు కాని, వేద భావనలుకాని, దివ్యమైనటువంటి భావనలు కాని ప్రపంచాన్ని ఆదుకోకపోతే ఏ క్షణంలో అయినా ప్రపంచం సర్వనాశనం అయిపోవచ్చు. సైంటిస్టులు చెప్పేది ఏమిటి అంటే రెండే రెండు నిముషాలు టైముంది జీరో టైమ్‌కి అంటున్నారు. ఎప్పుడైనా బాంబు పడిపోవచ్చు. పడిపోతే ఏ రెండు నిమిషాల్లోనైనా పడిపోవచ్చు



అంటున్నారు. అందుచేత కొంచెం పరిస్థితి యొక్క తీవ్రతను అర్థంచేసుకుని మనం చేయవలసింది ఇంతే. కేన్సర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఏం చేస్తున్నారు వాళ్ళు? ఏం వస్తుందో తెలియక పోయినా మాకిది కావాలి అని ఎలా అంటున్నారో, సూర్య కిరణాల యొక్క జ్ఞానం మాకు కావాలి అనండి. అదే జపంయజ్ఞం అంటే. అన్నాక ఆ సూర్యకిరణ విజ్ఞానం ఏది అయితే ఉన్నదో అది వేదాలలో ఉంది గనుక వీలయితే ఆ వేదాలు కాస్త తీసి మీరు చూసి. దాంట్లో ఉన్నటువంటి అర్థాన్ని అన్వయించుకోగలిగితే ఒక గ్రూప్ గా ఫార్మ్ అయి ఓ 10 మంది, 20 మంది ఒక గ్రూప్‌గా ఫార్మ్ అయి ఇదేదో ఎప్పుడో ముక్తి వస్తుంది. స్వర్గంలో ఇంద్రుడూ వాళ్లు ఏదో మనకు సుఖాలు ఇస్తారు అనుకోకుండా ఇది ఒక విశుద్ధమైనటువంటి విజ్ఞానము. సూర్యకిరణాలను ఉపయోగించుకుని మనం సుఖంగా ఉంది. ఇతరులను కూడా సుఖంగా ఉంచవచ్చు అనుకొని ఇంట్రస్టు ఉంటే మనమందరం కలసి దీని గురించి విశేషమైనటువంటి ప్రయత్నం చేద్దాం.

### గాయత్రీ మంత్ర భావన

నా యొక్క మనో వాక్కాయ కర్మలలో ఆ శ్రేష్ఠమైన సవితాశక్తిని, అజ్ఞానాంధకారాన్ని పోగొట్టే దివ్యతేజస్సును ధారణ చేయుచున్నాను. అది మా బుద్ధులను సన్మార్గమువైపు ప్రేరేపించుచున్నది.

# అనుబంధము

## ధ్యానము - ఒక అవగాహన

ధ్యానము అనే పదానికి అర్థం తెలుసుకోవాలీ అంటే మూడు పదాలకి అర్థం తెలుసుకోవాలి. ధ్యానం అనేది ఒక్కటే పదం కాదది. ధారణ, ధ్యాన, సమాధి ఈ మూడు కలుస్తాయి. ఈ మూడింటిలో అది చాలా ఇంపార్టెంట్ కనుక దానికి ఎక్కువ వాల్యూ ఇస్తాం మనం. ధారణ, ధ్యాన, సమాధి అనేది మనము మనసు ద్వారా చూసేటటువంటి ప్రక్రియ. శరీరంతో చేసేది కాదు. యోగమును గురించి చెప్పుకున్నాం కదా. యోగము విదేశాలలో చాలా ప్రాచుర్యం పొందింది అని. దానికి మన ఋషులు 8 అంగాలు చెప్పారు. యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార ఇవి బయట చేయాల్సినవి. అంటే శారీరకంగా చేయాల్సినవి. మిగతా మూడు మాత్రం మనస్సు ద్వారా చేస్తాం. అంతఃకరణ ద్వారా చేస్తాం. ధారణ మొదటి స్థితి. దీనిని సినిమా యంగ్జాంపుల్తో ఎక్కువ ఈజీగా అర్థం చేసుకోవచ్చు మనం.

### (ఎ) ధారణ

మనం సినిమాహాలులోకి వెళ్ళాం. ఒక సినిమా చూడటానికి వెళ్ళాం. సినిమా చూస్తూ ఉన్నప్పుడు టైటిల్స్ పడకముందు ఎడ్వర్టయిజ్‌మెంట్స్ పడుతూ ఉంటాయి కదా! మనకి నచ్చిన ఎడ్వర్టయిజ్‌మెంట్స్ వస్తే కాస్త జాగ్రత్తగా చూస్తాం. ధ్యానపూర్వకంగా చూస్తాం. మనకు నచ్చని ఎడ్వర్టయిజ్‌మెంట్ వస్తే ప్రక్కవాళ్ళతో మాట్లాడుతూ ఉంటాం. ఈ లోపల టైటిల్స్ స్టార్ట్ అవుతాయి. ప్రక్కవాళ్ళతో మాట్లాడటం మానేస్తాం. కాని ప్రక్కన కూర్చున్నారు అని మనకు తెలుస్తూనే ఉంటుంది. ఎప్పుడయితే సినిమా టైటిల్స్ పడటం మొదలు పెడతాయో, మాట్లాడటం మానేస్తాం. ఇంత వరకూ నాకు ఎప్పుడూ సైలెన్స్ ప్లీజ్ అని సినిమా హాల్‌లో అనాల్సిన అవసరం గుర్తించలేదు. మిగతా అన్ని చోట్లా సైలెన్స్ ప్లీజ్ అంటాం గాని సినిమాహాల్‌లో టైటిల్స్ పడగానే ఆటోమేటిక్‌గా సైలెన్స్. అంటే ఏం జరిగింది? ప్రక్కవాడితో ఆటోమేటిక్‌గా మాట్లాడటం మానేస్తాం మనం. కాని ప్రక్కన వాళ్ళు కూర్చున్నారు అని మనకు తెలుస్తూ ఉంటూంది. అవసరం అయితే కాస్త సర్దుకుంటాం, అదీ చేస్తాం. ఇది, ఈ స్థితిని ధారణ అంటాం. అంటే ప్రక్కన ఉన్నారు అని తెలుస్తూ ఉంటుంది. చూడవలసిందీ తెలుస్తూ ఉంటుంది. అంటే ఏమిటి మన మనస్సు అనేక భాగాలుగా వికేంద్రీకరణ చెంది ఉంటుంది.



### (బి) ధ్యానము

మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా సినిమాలో లీనమవడం మొదలు పెడతాం. నేను సినిమా చూస్తున్నాను అని నాకు తెలుస్తూనే ఉంటుంది. కాని సినిమా మాత్రమే చూస్తున్నాను. మెల్లిగా చుట్టు ప్రక్కల ఉన్నవాళ్ళు అందరూ కూడా నా చుట్టూ ఉన్నారు అనేది నాకు తెలుస్తూనే ఉంటుందికాని, అది నాకు గుర్తుండదు. దాన్ని ధ్యానం అంటాం.

### (సి) సమాధి

ఇంకాసేపయ్యాక నన్ను నేను మర్చిపోతాను. సినిమా అయ్యేంత వరకు కూడా ఎవరూ లేరు. సినిమా మాత్రమే ఉంది. అంతే దేని గురించి నేను ధ్యానం చేస్తున్నానో అది మాత్రమే ఉంది. అది సమాధి అంటాం.

## ధ్యానము సహజంగా వస్తుంది

అంచేత ధ్యానము అనే పదానికి అర్థం ఏమిటి అంటే ఏ విషయము గురించి నేను ఆలోచిస్తున్నానో అది తప్ప మిగతావన్నీ మర్చిపోగలగటం. ఆ స్థితి బైప్రాక్టీస్ వస్తుంది. సినిమాహాల్లో నేచురల్‌గా వస్తుంది. కదా! అంచేత నాకు ఆ స్థితి రాదు అని ఎవరూ అనకంతే. ధ్యానం చేయలేకపోతున్నాం అని చాలామంది అంటారు. సినిమాహాల్లో చేయగలిగింది ఇక్కడ ఎందుకు చేయలేరు? కాని ఆ సినిమా హాల్లో ధ్యానం దేనిమీద ఉంది. సినిమా మీద ఉంది. దాన్ని దీని మీదకు తీసుకు రండి. ఎలా తీసుకు రాగలరు? సినిమా మీకు ఎంత మనోరంజకంగా ఉందో ఈ మంత్ర జపం అదీ కూడా మీరు అంత ఇంట్రెస్టుగా చేసుకోగలిగితే ఆ ధ్యానము మీకు లభిస్తుంది. సమాధిలో నేను ధ్యానం చేస్తున్నాను అని గూడా మీకు తెలియకూడదు. ఆ స్థితిలో మీరు ఏ విషయం గూర్చి ఆలోచిస్తున్నారో ఆ విషయం గురించి అంతా తెలుస్తుంది అని ఋషులు అంటారు. సమాధి స్థితిలో. అందుచేత ఆ మూడు ఒకటే. యాక్చువల్‌గా ఒకే మైండ్. ధ్యానంలో మీకు ధ్యానం చేసేవాళ్ళు, ధ్యానం చేయబడే వస్తువు ఉంటాయి. మిగతావేం ఉండవు. సమాధిలో ధ్యానం చేసేవాడు కూడా పడిపోతాడు. పడిపోతాడు అంటే హి ఈజ్ నాట్ ఎవేర్. నేను ధ్యానం చేస్తున్నాను. ఏ వస్తువు మీద ధ్యానం చేస్తున్నానో ఆ వస్తువు మాత్రమే ఉంటుంది. దాన్నే రియలైజేషన్ అంటాము. మీరు దేని గురించి ఆలోచిస్తున్నారో ఆ రిజల్ట్ మీకు వస్తే మీరు ఆ సమాధి స్థితికి వెళ్ళినట్టు. ధ్యానము అంటే ఏమీ చేయని స్థితి అంటారు.

## డెట్ సీరీస్ ఉదంతం

1962లో డెట్ సీరీస్ అనే అతను చికాగో నగరంలో ఒక క్లర్క్. అతను తన ఫొటోగ్రాఫ్ తీసుకోవటానికి వెళుతున్నాడు. స్టూడియో ఓనరు ఫ్రెండే. అతని దగ్గరకు ఫొటోగ్రాఫ్ తీసుకోవడానికి వెళుతున్నాడు. దారిలో అతని ఊరినుంచి వస్తున్నటువంటి ఒక వ్యక్తి నేను మీ ఊరి నుంచే వస్తున్నాను, మీ భార్యకు చాలా సీరియస్‌గా ఉంది అని చెప్పాడు. ఆ రోజు ప్రొద్దున్నే డెట్ సీరీస్ కి అతని భార్య నుంచి ఉత్తరం వచ్చింది. అంతా బాగానే ఉంది, కులాసాగానే ఉన్నాను అని ఆమె వ్రాసింది. ఉత్తరం రావడానికి రెండు మూడు రోజులు పడుతుంది కదా, ఇతను ప్రొద్దున్నే దిగాడు. నీ భార్యకు ఒంట్లో బాగోలేదయ్యా చాలా సీరియస్‌గా ఉంది అన్నారు. బాధపడుతూ ఎందుకో అర్జంటుగా ఫొటో తీయించు కోవాలి కాబట్టి స్టూడియోకి వెళ్ళారట. ఫొటో తీశారు. డెట్ సీరీస్ ఫొటో రాలేదక్కడ. మంచం వచ్చింది. మంచం మీద ఒక యువతి పడుకుని ఉంది. డాక్టరు టెస్ట్ చేస్తున్నాడు. ప్రక్కనే ఇద్దరు వ్యక్తులు కూడా వున్నారు. డెట్ సీరీస్‌కి ఆ ఫొటో చూపించారు. అవును ఇది నా భార్య ఫొటో, ఆయన మాకు తెలుసున్న డాక్టరే అనే సరికల్లా ఆ ఫొటో గ్రాఫర్‌కు ఆశ్చర్యం వేసింది. అతను కూడా ఫ్రెండే కాబట్టి, నేను తీసింది నీ ఫొటో కదయ్యా. ఈ ఫొటో ఎలా వచ్చింది అన్నాడు. దాని గురించి అప్పుడు ఆలోచిస్తున్నాను అన్నాడు డెట్ సీరీస్. ఆలోచిస్తూ ఉంటే ఆ ఫొటో రావడం ఏమిటి అని ఒక సీరీస్ ఆఫ ఎక్స్‌పెరిమెంట్స్ చేశారు. అందులో కాలిఫోర్నియా ఎక్స్ట్రా సెన్సువల్ పెర్సెప్షన్స్ వింగ్ డైరెక్టర్ చేత కూడా సీరీస్ ఆఫ్ ఎక్స్‌పెరిమెంట్స్ చేయించారు. అందులో అతనెప్పుడూ ఇండియాకి రాలేదు. ఇదంతా 1962 జూన్/జూలై లో జరిగింది. నాకు తెలుసున్నంత వరకు 63 రీడర్స్ డైజెస్ట్‌లో అనుకుంటా ఫొటోలు కూడా పడ్డాయి. అతన్ని తీస్తే వచ్చినవి. అతను ఎప్పుడూ ఇండియా రాలేదు కదా, నీవు ఏది ఆలోచిస్తే ఆ ఫొటోలే వస్తున్నాయి కదా నీవు తాజ్‌మహల్ గురించి ఎప్పుడైనా విన్నావా అన్నాడు. తాజ్‌మహల్ గురించి విన్లేదు అన్నాడు. సరే అయితే నీవు దాని గురించి ఆలోచించగలవా అన్నాడు. అతనికి తెలీదు తాజ్‌మహల్ ఎలా వుంటుందో. అతనెప్పుడూ విన్లేదు. సరే ఇది ఇండియా మేప్, ఇది ఇండియాలో తాజ్‌మహల్ ఇక్కడ ఉంది అని చూపించారు. సరే ఇతను మామూలుగా కళ్ళుమూసుకున్నాడు. ఫొటో తీసారు. తాజ్‌మహల్ వచ్చింది.



## మంత్ర ఫలితానికి ఫార్ములా యద్భావం తద్భవతి

పై సంఘటనను ఎందుకు చెప్పుకు వచ్చాను అంటే గాయత్రీ మంత్రమే కాదసలు ఏ మంత్రానికైనా ఫలితాలు మనకి రావటానికి ఋషులిచ్చినటువంటి ఫార్ములా ఏమిటి అంటే యద్భావం తద్భవతి. నీవు ఏది భావన చేస్తావో అదే జరుగుతుంది. డెట్ సీరీస్ లాంటి వాడి మైండ్ ఎంత స్ట్రాంగ్‌గా ఉంది అంటే హిజ్ ఇమేజినేషన్ ఈజ్ ఏబుల్ టు ఇంప్రెస్ ది కెమెరా. మన ఇమేజినేషన్ అంత స్ట్రాంగ్‌గా లేదు. కాని మన ఇమేజినేషన్ కూడా అంత స్ట్రాంగ్‌గా ఉంటే మనకు కూడా ఫలితాలు వస్తాయి. సైకాలజిస్టులు ఏం చెబుతారు అంటే మీరు ఏ భావన చేస్తారో మీలో అలాంటి కెమికల్ మార్పులే వస్తాయి అని చెప్తారు. వాళ్ళు దానికి ప్రూఫ్ ఏమిచ్చారూ అంటే మనకు చిన్నప్పుడు ఎప్పుడో భయం కలిగించే సంఘటన జరిగింది. ఇప్పుడు దాని గురించి మనం తలుచుకుంటాం. ఎప్పుడో జరిగిపోయిందది. మనకు తెలుసు చిన్నప్పుడు ఎప్పుడో జరిగిందని. కాని ఇప్పుడు కనుక మీరు ఆ భయంకరమైనటువంటి సంఘటనలను తలుచుకుంటే మీ హార్ట్ బీట్ రైజ్ అవుతుంది. అందే ఈ గాయత్రీ మంత్రాన్ని గాని, దాన్ని గాని చేసుకుంటూఉంటే ఆ గాయత్రీ మంత్రంతో పాటు ఆ భావన తీసుకురావాలి. ఈ కాలంలో మంత్రాలయొక్క శక్తి అంతగా పని చేయటం లేదూ అంటే మంత్రం చేస్తున్నాం గాని, మంత్రం వెనకాతల ఉన్నటువంటి భావన లేదు. ఫీలింగ్స్ లేవు. అందుకే ఇందాక గాయత్రీ మంత్రం చేస్తున్నప్పుడు నేను ఏమని చెప్పాను. మనం ఏం అనుకోవాలి అనేది కూడా స్పష్టంగా చెప్పాను.

### మన ఆలోచన్లపై సూర్యుని ప్రభావం

గాయత్రీ మంత్రం చేయటం వలన ఏ విధమైన భౌతిక, మానసిక మార్పులు వస్తాయి అంటే ఆ మంత్రం చేస్తూ ఉన్నప్పుడు మన భావన ఏంటి ఆ శ్రేష్ఠమైన, తత్స వితుర్వరేణ్యం. ఆ శ్రేష్ఠమైన, ఆ శ్రేష్ఠమైన అనే పదం వాడటంలో అంతరార్థం ఏమిటి అంటే ఇప్పుడిప్పుడే సైంటిస్టులు సూర్యుడు కేవలం ఒక ఫిజికల్ సోలార్ ఎనర్జీయే కాదు భౌతికమైన శక్తి సమూహమే కాదు ఈవెన్ ఆవర్ థింకింగ్ ఈజ్ కంట్రోల్డ్ బై సన్స్ వేరియేషన్. దానికి ఆల్‌ఫ్రెడ్ ఫ్రీపెల్లర్ పేరు మీరు వినుంటారు. అతను థర్డ్ వేవ్ అని ఒక బుక్ వ్రాసాడు. అతను ఏం చెప్తాడు అంటే కమ్యూనిజం కాని, నాజీయుజం కాని, డెమోక్రసీకాని ఇదంతా గూడా సూర్యుడులో వ[illegible] ఎలక్ట్రో మేగ్నెటిక్ స్టార్మ్స్ వల్ల వస్తూ ఉంటాయి. ఆ స్టార్మ్స్ వచ్చిన[illegible]